

ESTD: 1999

www.voodayam.com

వుదయం



కరీంనగర్ | 01-06-2026 సోమవారం | సంపుటి : 14 | సంచిక :167 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 4.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Karimnagar, Hyderabad, Adilabad, Khammam, Guntur & Warangal | Follow us on



అవి భారతీయులకే గర్వకారణం

- అద్భుతమైన ఘనత సాధించిన గుర్వీందర్ సింగ్, అనిమేష్‌కు అభినందనలు
- రాంచీలో జరిగిన జాతీయ సీనియర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ పోటీల గురించి మన్‌కీ బాత్ 134వ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రస్తావించిన ప్రధాని
- ఎండల తీవ్రత పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మోడీ సూచనలు

రాంచీ, మే 31: భారత అథ్లెట్ గుర్వీందర్ సింగ్‌పై భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసల వర్షం కురిపించారు. రాంచీలో జరిగిన జాతీయ సీనియర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ పోటీల గురించి ఆదివారం మన్‌కీ బాత్ 134వ కార్యక్రమంలో ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. పందమీటర్ల పరుగులో రికార్డులు సృష్టించిన అథ్లెట్లు గుర్వీందర్, అనిమేష్‌తో ఆయన నేరుగా మాట్లాడారు. కేవలం రెండు రోజుల్లోనే 100 మీటర్ల పరుగు పందెంలో జాతీయస్థాయిలో మూడు రికార్డులు సృష్టించామని మోడీ అన్నారు. ఈ అద్భుతమైన ఘనత సాధించిన ఇద్దరు అథ్లెట్లు గుర్వీందర్ సింగ్, అనిమేష్‌కు అభినందనలు తెలిపారు. మోదీ పర్యటన నేపథ్యంలో 'అనై మంగళం' రాగి శాసనాలను నెదర్లాండ్స్ ప్రభుత్వం భారత్‌కు తిరిగి అప్పగించిన సంగతి తెలిసిందే. ఇది భారతీయులు గర్వించదగిన విషయమని మోదీ అన్నారు. ఇక, ఉత్తర్‌ప్ర దేశ్‌లోని ఓ కాలువల చిక్కుకుపోయిన డాల్ఫిన్‌ను కొందరు దాదాపు 13 గంటలపాటు శ్రమించి రక్షించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. ప్రధాని మోదీ ఈ సంఘటనను కూడా మన్‌కీ బాత్‌లో మాట్లాడారు. గంటల పాటు శ్రమించి డాల్ఫిన్‌ను కాపాడినవారిని అభినందించారు. ఈ సహాయక చర్యల్లో కేంద్రం ఇటీవల కొత్తగా ప్రవేశపెట్టిన డాల్ఫిన్ అంబుల్స్ కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు. కేరళలోని ఆలువా ప్రాంతంలో స్విమ్మింగ్ క్లబ్ సేవలను మోదీ ప్రశంసించారు. ఈ క్లబ్ ద్వారా ఇప్పటి వరకు 15వేల మందికి పైగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మోదీ పలు సూచనలు చేశారు. బయటకు వెళ్లాల్సి వస్తే తాగునీరు వెంట ఉంచుకోవాలన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఎండల నుంచి రక్షణ కోసం వాడే పానీయాలు మామిడి పండ్లు, మజ్జిగ, షర్బత్, బేల్‌పనా గురించి ప్రస్తావించారు.

ఉద్యోగుల ఆరోగ్య భద్రతపై సీఎం ఫోకస్

పథకాన్ని ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా అమలు చేయాలి

ట్రస్ట్‌లో ఉద్యోగ సంఘాల నుంచి ఆరుగురు ప్రతినిధులకు,

పెన్షనర్ల నుంచి ఇద్దరు సభ్యులకు అవకాశం కల్పించాలి

దీని ద్వారా ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత

ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ అమలుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్, మే 31 (వుదయం ప్రతినిధి) : తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 'ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్' అమలుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాన్ని ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా అమలు చేయాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. ట్రస్ట్‌లో ఉద్యోగ సంఘాల నుంచి ఆరుగురు ప్రతినిధులకు, పెన్షనర్ల నుంచి ఇద్దరు సభ్యులకు అవకాశం కల్పించాలని నిశ్చయించారు. ప్రభుత్వ ఉద్యోగినే ట్రస్ట్ సీఈవోగా నియమించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం ట్రస్ట్ కమిటీని ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు ఉద్యోగులు, పెన్షనర్లకు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ కింద సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఇప్పటికే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల వివరాల సేకరణ ప్రారంభమైంది. మే 31లోగా డేటా అప్‌లోడ్ చేయాలని గతంలోనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. నేటితో ఆ గడువు ముగియనుంది. డేటా అప్‌లోడ్ తర్వాత హెల్త్ కార్డులు మంజూరు అయ్యే అవకాశం ఉంది. కాగా, ఈ పథకం ద్వారా నగదు రహిత వైద్య సేవలను ప్రభుత్వం అందించనుంది. దీని ద్వారా ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పించనుంది.



ఖర్గేతో సీఎం, కాంగ్రెస్ నేతల భేటీ

రాష్ట్ర రాజకీయాలపై చర్చ.. హైదరాబాద్ మీదుగా గుల్బర్గా వెళ్లిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీహరి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు.. ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై మల్లికార్జున ఖర్గేతో చర్చించారు. పార్టీ బలోపేతానికి నేతలు కృషి చేయాలని ఈ సందర్భంగా ఖర్గే సూచించినట్లు తెలుస్తోంది.

సర్‌పై అప్రమత్తంగా ఉండండి

2028లో బీఆర్ఎస్ దే గెలుపు

అర్హుల ఓట్లను కాపాడండి ఏ వర్గమైనా మనిషికి ఒక ఓటు హక్కు ఉండాలి

ఓటరు లిస్టును కరెక్టుగా జల్లెడ పడితే హైరానా పడాల్సిన అవసరం ఉండదు

డూప్లికేట్ ఓటర్ల లిస్టును మీకు అప్పగిస్తాం : కేటీఆర్ కీలక సూచనలు

జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లు నమోదు చేయించుకోవడం వల్లనే ఓడిపోయాం

కేసీఆర్ సీఎం కావాలనే బలమైన అంకితభావం ఉంటే.. గెలుపును ఆపలేరు



హైదరాబాద్, మే 31 (వుదయం ప్రతినిధి) : ఓటు అనేది ప్రతి ఒక్కరి హక్కు అని కేటీఆర్ తెలిపారు. అంబేద్కర్ మనకు ఓటు హక్కు కల్పించారని పేర్కొన్నారు. సర్ పై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వాళ్లందరూ ఓటు ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాలన్నారు. 2025 ఓటరు లిస్ట్ ప్రకారం మొత్తం 3.39 కోట్ల ఓట్లు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం పోలింగ్ బూతులు 35,985 ఉన్నాయని చెప్పారు. కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్య నందిత చిత్రపటాలకు నివాళులర్పించారు. **మిగతా 2లో**

- ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లిన వారి ఓట్లు మార్పించడం, రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఓట్లు ఉంటే ఒకటే నమోదు చేయించాలి. బూత్ లెవల్ ఆఫీసర్ 2002 ఓటరు లిస్ట్, ప్రస్తుత ఓటరు లిస్టును పోల్చుకుంటారు. 18 ఏళ్లు నిండిన వారి పేర్లను విధిగా నమోదు చేయించాలి. ఎవరైనా చనిపోతే వారి ఓటును తొలగించాల్సి ఉంటుంది. ముసాయిదాలో అబ్జెక్షన్లను నమోదు చేసి, ఫైనల్ ఓటరు లిస్టును ప్రకటిస్తారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు ఒకటే ఓటరు లిస్ట్ ఉంటుంది. డిఫెన్స్ ల్యాండ్‌లో ఉన్న 35 వేల మందికి ఓటు కల్పించే బాధ్యత తీసుకోవాలి. అధికారులు వినకపోతే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వద్దకు వెళ్లి పోరాడుదాం. ఎన్నికలు ఇప్పుడు జరిగినా వాటికి సిద్ధంగా ఉండాలి. గులాబీ కండువా కప్పుకున్న సైనికులు ఎన్నికల నాటికి హైరానా పడకుండా చూసుకోవాలి.

– కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెటిఆర్

మార్కులే పరమావధి కాకూడదు

- విద్య అనేది విద్యార్థి తన కాళ్ల మీదే నిలబడే విధంగా ఉండాలి
- క్రీడలను ప్రోత్సహిద్దాం
- మంచి విద్యార్థులను తయారు చేద్దాం
- ఎంపి ఈటెల రాజేందర్ పిలుపు



మేడ్చల్, మే 31 (వుదయం ప్రతినిధి) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ లో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ -2026 ముగింపు ఉత్సవాల్లో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ తో చేసిన గౌరవ వందనం స్వీకరించారు. వి ద్యార్థులతో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకాలంలో పొద్దున్నుంచి రాత్రి దాకా చదువు తప్ప ఇంకోటి లేదు, అదొక్కటే సరిపోదు, సంపూర్ణత్వం ఇవ్వదని పేర్కొన్నారు. విద్యార్థికి తనకాళ్ళ మీద తను నిలబడేలా విద్య ఉండాలి, తప్ప మార్కులే పరమావధి కాకూడదని తెలిపారు. ప్రభుత్వంతో పాటు అనేక మంది క్రీడాభిమానులు కలిసి ఈ క్యాంప్ నిర్వహించారు. మనం కనకూడని వినకూడని అనేక రుగ్మతలు వెంటాడుతున్నాయి.. వాటి నుంచి దూరం చేయగలిగిన సత్తా క్రీడలకు ఉందని ఈటెల తెలిపారు. క్రీడలను ప్రోత్సహిద్దాం మంచి విద్యార్థులను తయారు చేద్దాం అని ఈటల రాజేందర్ పిలుపు ఇచ్చారు. సెలవుల్లో విద్యార్థులకు సమయం వృథా కాకుండా ఈ క్రీడల క్యాంప్ నిర్వహించడం సంతోషమని, నరేంద్ర మోడీ దేశంలో పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే, నషా ముక్త్ భారత్ కావాలంటే, పిల్లలు పక్కదోవ పట్టకుండా ఉండాలంటే, శరీర దారుఢ్యం పెరగాలంటే క్రీడలను ప్రోత్సహించాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఖేలో ఇండియా పేరుమీద దేశవ్యాప్తంగా క్రీడల మీద దృష్టి పెట్టాలని, ప్రపంచ వేదికల మీద క్రీడల రంగంలో భారత్ గొప్ప పాత్ర పోషిస్తుందన్నారు.

స్వతంత్ర భారత దేశ చరిత్రలోనే గృహ విప్లవం

ఇందిరమ్మ ఇళ్లతో దేశానికి తెలంగాణ మార్గదర్శకం

మరో రెండు నెలల్లో మరో రెండు లక్షలు పూర్తి చేస్తాం

జూన్1న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రెండవ విడతకు శ్రీకారం కొత్తగూడలో సామూహిక గృహప్రవేశాలు

ఈ ఏడాది 3.50 లక్షల ఇళ్ల మంజూరు, 13నెలల్లో లక్ష ఇళ్లు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఒక ప్రణాళికా బద్దంగా మొదటి విడతలో ఎదురైన మంచి చెడులను పరిగణనలో తీసుకొని మరింత పటిష్టంగా రెండో విడత కార్యక్రమాన్ని అమలు చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించాం. దేశంలోని చాలా రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పరిమిత నిధులతోనే గృహ నిర్మాణాలను కొనసాగిస్తున్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం మాత్రం పేదవాడి ఇల్లు, ప్రభుత్వ బాధ్యత అనే లక్ష్యంతో స్వంత నిధులతో ముందుకు సాగుతోంది.

– మంత్రి పొంగులేటి

హైదరాబాద్, మే 31 (వుదయం ప్రతినిధి) : ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదల సొంతింటి కలలను నెరవేర్చడానికి ఉచితంగా ఐదు లక్షల రూపాయిలతో భారీ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇప్పుడు కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాకుండా పేద కుటుంబాల జీవితాలను మార్చేస్తున్న సామాజిక ఉద్యమంగా మారిందని అన్నారు. స్వతంత్ర భారత చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు, సలహాలు సూచనల మేరకు భారీ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టి తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేశామని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 1న ఆసిఫాబాద్ జిల్లా కరమెర మండలం కొఠారి గ్రామంలో సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రెండవ విడతకు శ్రీకారం చుట్టబోతున్నామని ప్రకటించారు. అలాగే కొత్తగూడలో సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాల్గొంటారు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్ల మంజూరుతో రెండు విడతల్లో కలిపి ఒక్కో నియోజకవర్గానికి 5500 నుంచి 6,500 ఇళ్లను మంజూరు చేసినట్లు అవుతుందన్నారు. ఐటిడిఎ ప్రాంతాల్లోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 1500 వరకు మంజూరు చేశామని తెలిపారు. తాము ఆశించిన స్థాయిలో మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం విజయవంతమైందని గత ఏడాది ఫిబ్రవరి మూడవ వారంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారని, ఈ 13 నెలల్లో లక్ష ఇళ్లను పూర్తి చేసుకొని మరో ఒకటి రెండు నెలల్లో మరో రెండు లక్షల ఇళ్లు పూర్తికాబోతున్నాయని తెలిపారు. ఇది ఏరకంగా చూసినా దేశానికే ఆదర్శవంతంగా ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. ఈ ఏడాది 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను క్యూర్ పరిధిలో లక్ష ఇళ్లకు రాష్ట్రం లోని ఇతర ప్రాంతాల్లో 2.50 లక్షలు మొత్తం 3.50 లక్షల ఇళ్ల మంజూరుకు పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక ప్రణాళికా బద్దంగా మొదటి విడతలో ఎదురైన మంచి చెడులను పరిగణనలో తీసుకొని మరింత పటిష్టంగా రెండోవిడత కార్యక్రమాన్ని అమలు చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. దేశంలోని చాలా రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పరిమిత నిధులతోనే గృహ నిర్మాణాలను కొనసాగిస్తున్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం మాత్రం పేదవాడి ఇల్లు – ప్రభుత్వ బాధ్యత అనే లక్ష్యంతో స్వంత నిధులతో ముందుకు సాగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్రం కేవలం రూ.72 వేలే, పట్టణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తున్నా, తెలంగాణ ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి 2013 వరకు అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరై, ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేయడానికి, 2023 లో గృహ లక్ష్మి పథకంలో ఇండ్లు మంజూరై ఇప్పటికీ పూర్తి చేసుకోలేకపోయిన వారికి రెండవ విడతలో ఆ ఇంటి నిర్మాణం పూర్తి అవడానికి అవసరమయ్యే ఆర్థికసాయాన్ని అందిస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన ఇందిరమ్మ పథకంలో 20వేల రూపాయిల వరకు ఆర్థికసాయం పొందినవారికి కూడా ఈ విడతలో ఇండ్ల మంజూరు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు

ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, మే 31 (ఎఎంస్) : తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ పరిపాలన శాఖలో భారీ స్థాయిలో మున్సిపల్ కమిషనర్ల బదిలీలు , నియామకాలు జరిగాయి. పరిపాలనా అవసరాల నిమిత్తం తక్షణమే అమలులోకి వచ్చేలా మొత్తం 91 మంది అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన శాఖ కార్యదర్శి డాక్టర్ టి.కె. శ్రీదేవి జి.ఓ.ఆర్.టి నెం. 574 ద్వారా అధికారిక ఆదేశాలు వెలువరించారు. ఈ బదిలీల ఉత్తర్వులను తదుపరి చర్యల నిమిత్తం మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్, డైరెక్టర్ కార్యాలయ సంయుక్త డైరెక్టర్ టి.ఎస్.వి.ఎన్ త్రిలేశ్వర్ రావు తెలిపారు.

బదిలీలు , కొత్త నియామకాల వివరాలు

ఎస్. రాజయ్య (గ్రేడ్-II): వడ్డేపల్లి మున్సిపల్ కమిషనర్ నుండి మక్తల్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ, ఎ. నరేష్ కుమార్ (గ్రేడ్-III): వెయిటింగ్‌లో ఉన్న ఈయనను ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు, చిమ్ముల రాజశేఖర్ (గ్రేడ్-II): కల్లూరు మున్సిపల్ కమిషనర్ నుండి జన్నారం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ, మొహమ్మద్ మునవర్ అలీ (గ్రేడ్-III): వెయిటింగ్‌లో ఉన్న ఈయనను వనపర్తి మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు, ఎన్. శ్రీజ రెడ్డి (గ్రేడ్-II): వెయిటింగ్‌లో ఉన్న ఈమెను మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. కె. మల్లేష్ (గ్రేడ్-II): వెయిటింగ్‌లో ఉన్న ఈయనను పరిగి మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. జి. లోకేష్ (గ్రేడ్-II): వెయిటింగ్‌లో ఉన్న ఈయనను వేములవాడ మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. బి. శ్రీనివాస్ (గ్రేడ్-II): హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ నుండి యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ. ఎం. గిరీష్ (గ్రేడ్-II): జడ్చర్ల మున్సిపల్ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇ. జోనా (స్పెషల్ గ్రేడ్): హన్మకొండ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ నుండి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌గా బదిలీ.



రైతు డిక్లరేషన్' తో వ్యవసాయానికి ఉరితాడు

24 గంటల కరెంట్ ఇస్తేనే ఓట్లు అడుగుతానని సీఎం ప్రమాణం చేయాలి : హరీశ్ రావు

పగలు మాత్రమే ఉండే సోలార్ పవర్ తో 24 గంటల కరెంట్ ఎలా ఇస్తారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి

2

రైతు డిక్లరేషన్ ఏర్పాటు వెనుక కుట్ర ఉంది



రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వం

ఈ కుట్రను అడ్డుకునేందుకు సుప్రీం కోర్టుకు రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల

2

పదేళ్లలో ఒక్క గురుకుల పాఠశాలకైనా శంకుస్థాపన చేశారా?

కేటీఆర్ నిరూపించాలి

నేనెక్కడికైనా రావడానికి సిద్ధం

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్



కోతలను రద్దు చేయాలి

ఖండించిన టిఎస్ యుటిఎఫ్

సిఎం, డిప్యూటీ సిఎం జోక్యం చేసుకోవాలి

హైదరాబాద్, మే 31 (ఎఎంస్) : ఉద్యోగుల ఆరోగ్య పథకం విధివిధానాలు ఖరారు కాలేదు. హాస్పిటల్స్ తో ఒప్పందం కుదిరింది లేదు. ప్యాకేజి రేట్లు నిర్ణయించలేదు. డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వనేలేదు. ఈహెచ్ఎస్ చందా 1.5% మినహాయింపు పై జిఒ ఇవ్వలేదు. కానీ ఆర్థిక శాఖ అత్యుత్సాహంతో ఈహెచ్ఎస్ చందా పేరిట ఉద్యోగుల మే నెల వేతనాల్లో 1.5% కోత విధించటాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) తీవ్రంగా ఖండిస్తున్నది. విధివిధానాల గురించి అడిగితే ఆరోగ్య శాఖ ఇస్తుందని సమాధానం చెప్పిన ఆర్థిక శాఖ అధికారులు ఆ విధివిధానాలు లేకుండానే వేతనాల్లో కోత ఎలా పెడతారని ప్రశ్నించారు. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలు ఐఎఫ్ఎంఐఎస్ సైట్ లో ఈరోజు వరకు నమోదు చేయాలని గడువు విధించి, నిన్నటిదాకా వెబ్ సైట్ లో మార్పులు చేస్తూనే ఉన్నారు. వివరాలు పూర్తిగా తీసుకోనే లేదు. పాత నిబంధనల ప్రకారం భార్యాభర్తలు ఉద్యోగులైతే ఒక్కరే చందా చెల్లించాలి. ఇప్పుడు ఇద్దరి నుంచి మినహాయించారు. ఆధారిత కుటుంబ సభ్యులపై స్పష్టత రానే లేదు. నిజానికి ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కానీ కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం ఖరీదైన సమయంలో ఉద్యోగులు కూడా కొంత భరించాలని ప్రభుత్వం కోరినప్పుడు సంఘాలు అంగీకరించాయి. అయినా వేతనంలో 1.5% కోత నిర్ణయం పట్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. వారిలో ఉన్న సందేహాలను తొలగించి ఆరోగ్య పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాల్సిన సమయంలో....అందుకు తగిన చర్యలు తీసుకోకుండా ఇంత హడావుడిగా వేతనాల్లో కోత విధించడం ఉద్యోగుల్లో పలు అనుమానాలకు తావిస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి వెంటనే జోక్యం చేసుకొని వేతనాల్లో కోతలు నిలివేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ డిమాండ్ చేశారు. ఆర్థిక శాఖ తీసుకున్న ఏకపక్ష నియంతృత్వ నిర్ణయాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలవుతుందని వారు హెచ్చరించారు.

డ్రామాలు ఇక చెల్లవు

జగన్‌పై నారా లోకేశ్ ఫైర్



అమరావతి, మే 31 (వుదయం ప్రతినిధి) : దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని నంద్యాల జిల్లాలో ఓ వ్యక్తి ధ్వంసం చేశాడు. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యుశాఖల మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా లోకేశ్ పోస్టుపెట్టారు. జగన్ రాజకీయ ప్రయోజనాల కోసం వరుస నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఇటువంటి రాజకీయ డ్రామాలను తిరస్కరించినప్పటికీ వాటిని కొనసాగిస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనలను ప్రస్తావించారు.'బాబాయి గుండెపోటు, కోడి కత్తి, గులకరాయి నాటకాల రాయుడు జగన్' అంటూ విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు వైసీపీ కార్యకర్తలను ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన జమ్ములయ్య అనే వ్యక్తి వైసీపీ నేతల అనుచరుడేనని పోలీసులు గుర్తించారని అన్నారు. ఈ ఘటన వెనుక వైసీపీ కుట్ర ఉందని ఆరోపించారు. ఎన్నిసార్లు బహిర్గత మైనా వైసీపీ నాయకత్వం తమ రాజకీయ విధానాన్ని మార్చుకోవడం లేదని విమర్శించారు. అంతేకాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో వైసీపీ అనుసరిస్తున్న విధానాలను 'క్రిమినల్ పాలిటిక్స్'గా అభివర్ణిస్తూ, ప్రజలు వాస్తవాలను గమనించాలని లోకేశ్ పిలుపునిచ్చారు.

ఈటల రాజేందర్ పై

దుష్ప్రచారం సరికాదు


నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్



హైదరాబాద్, మే 31 (వుదయం ప్రతినిధి) : మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పై ఇటీవల కొందరు వ్యక్తులు చేస్తున్న దుష్ప్రచారం, అభ్యంతరకర బ్యానర్లు ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్ అన్నారు. తెలంగాణ రాజకీయాల్లో ఈటల రాజేందర్ సౌమ్య స్వభావం కలిగిన నాయకుడు,దశాబ్దాలుగా ప్రజా జీవితంలో ఉన్న ఆయనపై దుష్ప్రచారం చేయడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. అలాగే ఈటల రాజేందర్ గారు కేంద్ర మంత్రి బండి సంజయ్ గారికి నాకు మధ్య గొడవలు పెడుతున్నారనేది నూటికి నూరు శాతం అబద్దం . బండి సంజయ్ కి నాకు సోదర భావం తప్ప ఇంకేం లేదు. రాజకీయాల్లో ఆరోగ్యకరమైన చర్చలు, ప్రజా సమస్యలపై పోటీ ఉండాలి గానీ వ్యక్తిత్వ హననం, దుష్ప్రచారం చేయడం సరికాదు . ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారు వెంటనే వాటిని నిలిపివేయాలని ఆయన డిమాండు చేశారు.

మంజీరా నదిలో


మునిగి బావ, బావమరిది మృతి



రుద్రూర్, మే 31 (వుదయం ప్రతినిధి) : నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలో విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు మంజీర నదిలో మునిగి బావ, బావమరిది ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన గంగొండ (43), ఆయన బావ, రెంజల్ మండలం బోర్గం గ్రామానికి చెందిన గంగారం (50), గంగొండ చిన్న కుమారుడు సంతోష్ కలిసి ఆదివారం ఉదయం గొర్రెలను తీసుకొని మంజీరా నదికి వెళ్లారు. అక్కడ వాటిని శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు గంగారం నీట మునిగిపోయారు. గమనించిన గంగొండ.. బావను కాపాడేందుకు యత్నించి ఆయన కూడా ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

35 మంది మంత్రులతోసువేందు క్యాబినెట్
జూన్ 1న ప్రమాణ స్వీకారం

కల్‌కత్తా, మే 31 : కీలకమైన మంత్రివర్గ విస్తరణను పశ్చిమబెంగాల్ ప్రభుత్వం చేపట్టనుంది. కొత్తగా 35 మందిని మంత్రివర్గంలో తీసుకోనున్నట్టు ముఖ్యమంత్రి సువేందు అధికారి ఆదివారంనాడు ప్రకటించారు. సోమవారం ఉదయం 11 గంటలకు నబన్నాలో జరిగే కార్యక్రమంలో కొత్త మంత్రులతో గవర్నర్ ఆర్ఎన్ రవి ప్రమాణస్వీకారం చేయిస్తారని తెలిపారు. ఈ క్యాబినెట్ విస్తరణలో పలువురు బీజేపీ సీనియర్ నేతలకు కీలక పదవులు అప్పగించనున్నట్టు తెలుస్తోంది.



మెగా డీఎస్సీపై దుష్ప్రచారం

మంత్రి సవిత ధ్వజం

అమరావతి, మే 31 (వుదయం ప్రతినిధి) : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు చంద్రబాబు వస్తే జాబు... జగనొస్తే చావేనని విమర్శించారు. ఆదివారం వెలగపూడిలోని సచివాలయంలో మీడియాతో మంత్రి సవిత మాట్లాడారు. మెగా డీఎస్సీలో అక్రమాలకు తావే లేదని స్పష్టం చేశారు. వైసీపీ నేతల బిడ్డలు సైతం డీఎస్సీలో క్వాలిపై అయ్యి టీచర్లగా పనిచేస్తున్నారని ప్రస్తావించారు.

బిజెపి నేతల మధ్య విభేదాలు ఉన్నాయనే సంకేతాలను పంపేందుకు కుట్ర

తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు

హైదరాబాద్, మే 31 (వుదయం ప్రతినిధి) : బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ని విమర్శిస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్ల వ్యవహారంపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎదుగుదలను చూసి తట్టుకోలేక కొందరు కావాలనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ నాయకుల మధ్య విభేదాలు ఉన్నాయనే సంకేతాలను ప్రజల్లోకి పంపేందుకు కొందరు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని అన్నారు. అయితే ఇలాంటి ప్రయత్నాలను పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. ఈ అంశంపై చట్టపరంగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.

సర్‌పై అప్రమత్తంగా ఉండండి

అర్హుల ఓట్లను కాపాడండి ఏ వర్గమైనా మనిషికి ఒక ఓటు హక్కు ఉండాలి

ఓటరు లిస్ట్‌ను కరెక్టుగా జల్లెడ పడితే హైరానా పడాల్సిన అవసరం ఉండదు

డూప్లికేట్ ఓటర్ల లిస్ట్‌ను మీకు అప్పగిస్తాం : కేటీఆర్ కీలక సూచనలు

జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లు నమోదు చేయించుకోవడం వల్లనే ఓడిపోయాం

కేసీఆర్ సీఎం కావాలనే బలమైన అంకితభావం ఉంటే.. గెలుపును ఆపలేరు

మొదటి పేజీ తరువాయి

అనంతరం మాట్లాడుతూ.. సర్‌పై కార్యకర్తలు, పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. 1948-51 మధ్య అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంపై కమిటీ వేశారని తెలిపారు. ఏ వర్గమైనా మనిషికి ఒక ఓటు హక్కు ఉండాలని నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. 1951-52లో మొదటిసారి దేశంలో ఎన్నికలు జరిగాయని చెప్పారు. జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే సర్ గురించి అవగాహన కల్పించుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. సర్ అంటే ఓటరు లిస్ట్‌ను జల్లెడ పట్టే కార్యక్రమమని వివరించారు. 18 ఏళ్లు నిండివారి ఓట్లు చేర్పించాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లిన వారి ఓట్లు మార్పించడం, రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఓట్లు ఉంటే ఒకటే నమోదు చేయించాలన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్ 2002 ఓటరు లిస్ట్, ప్రస్తుత ఓటరు లిస్ట్‌ను పోల్చుకుంటారని తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారి పేర్లను విధిగా నమోదు చేయించాలని సూచించారు. ఎవరైనా చనిపోతే వారి ఓటును తొలగించాల్సి ఉంటుందని తెలిపారు. ముసాయిదాలో అబ్జెక్షన్లను నమోదు చేసి, ఫైనల్ ఓటరు లిస్ట్‌ను ప్రకటిస్తారని పేర్కొన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు ఒకటే ఓటరు లిస్ట్ ఉంటుందని అన్నారు. డిఫెన్స్ ల్యాండ్‌లో ఉన్న 35 వేల మందికి ఓటు కల్పించే బాధ్యత తీసుకోవాలని కంటోన్మెంట్ బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. అధికారులు వినకపోతే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వద్దకు వెళ్లి పోరాడుదామని అన్నారు. ఎన్నికలు ఇప్పుడు జరిగినా వాటికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గులాబీ కండువా కప్పుకున్న సైనికులు ఎన్నికల నాటికి హైరానా పడకుండా చూసుకోవాలన్నారు. ఓటరు లిస్ట్‌ను కరెక్టుగా జల్లెడ పడితే హైరానా పడాల్సిన అవసరం ఉండదని కేటీఆర్ తెలిపారు. జూన్ 25వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు ఇంటింటి వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. వారం తర్వాత డ్రాఫ్ట్ ఓటరు లిస్ట్ ప్రకటిస్తారని చెప్పారు. జూలై 31వ తేదీ నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. నెల రోజుల పాటు వచ్చిన అభ్యంతరాలను స్క్రూట్నీ చేసి ఫైనల్ లిస్ట్‌ను ప్రకటిస్తారని చెప్పారు. 2026 అక్టోబర్ 1వ తేదీన ఫైనల్ లిస్ట్‌ను ప్రకటిస్తారని తెలిపారు. పోలింగ్ బూత్‌కు ఇద్దరి చొప్పున బూత్ లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నామని కేటీఆర్ తెలిపారు. బీఎల్‌వో వెంట ఇంటింటికీ వెళ్లి ఓట్లను పరిశీలించాలని సూచించారు. సరిగ్గా ఫామ్ నింపుతున్నారా లేదా పరిశీలించాలన్నారు. తప్పుడు ఓట్లను తొలగించాలని.. అర్హుల ఓట్లను నమోదు చేయించాలని సూచించారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలకు ముందు 95 లక్షల ఓట్లు తొలగించారని తెలిపారు. బెంగాల్‌లో 25 లక్షల మంది కోర్టులో కొట్లాడుతున్నారని పేర్కొన్నారు. బిహార్‌లో 65లక్షల ఓట్లు తొలగించారని చెప్పారు. గెలుపు, ఓటములకు ఈ ఓట్లే కారణం కావచ్చు.. అందుకే జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మైనార్టీల్లో ఓట్లు పోతాయేమోనన్న భయం ఉందని కేటీఆర్ అన్నారు. అర్హులైన మైనార్టీల ఒక్క ఓటు కూడా పోకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఏపీ, తెలంగాణలో రెండు వేర్వేరు ఓట్లు ఉండొచ్చని అన్నారు. డూప్లికేట్ ఓటర్ల లిస్ట్‌ను మీకు అప్పగిస్తాం.. వాటిని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లు నమోదు చేయించుకోవడం వల్లనే ఓడిపోయామని తెలిపారు. మనిషికి ఒకే ఓటు ఉండేలా అప్రమత్తతగా ఉంటూ ఏజెంట్లు పనిచేయాలని సూచించారు. ప్రతి ఓటు విలువైనదే అని.. బూత్‌లోని ఓటు రక్షించుకోవడం బాధ్యత భావించాలన్నారు. కేసీఆర్ సీఎం కావాలనే బలమైన అంకితభావం ఉంటే.. గెలుపును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ప్రతి బూత్ పరిధిలో అర్హులైన వారి ఓట్లు కాపాడుకోవాలని సూచించారు. 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. నిఖార్సయిన కార్యకర్తలను కాపాడుకుంటూ ముందుకెళ్దామని అన్నారు.



పదేళ్లలో ఒక్క గురుకుల పాఠశాలకైనా శంకుస్థాపన చేశారా?

కేటీఆర్ నిరూపించాలి

నేనెక్కడికైనా రావడానికి సిద్ధం

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్



హైదరాబాద్, మే 31 (వుదయం ప్రతినిధి) : పదేళ్ల హయాంలో ఒక్క ఎస్సీ గురుకుల పాఠశాలనూ నిర్మించడం చేతగాని బీఆర్ఎస్ నేతలకు.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనను విమర్శించే నైతికత లేదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఒక్క గురుకుల పాఠశాలకైనా శంకుస్థాపన చేసినట్లు కేటీఆర్ నిరూపించాలని, అందుకు తానేక్కడికి రమ్మన్నా వస్తానని సవాల్ విసిరారు. గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు టెండర్ ప్రక్రియ పూర్తి కాకముందే.. ఏదో అవినీతి జరిగింది అంటూ కేటీఆర్ పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై నిత్యం బురద జల్లే ప్రయత్నం చేస్తున్న ఆయన.. ముందు నిజాలు మాట్లాడటం నేర్చుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ బిల్లులను సైతం తామే చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. మల్లీ ఎస్సీడీసీఎల్ నుంచి కిలోమీటర్ల కొద్దీ పోల్స్ వేసుకుని, డబుల్ లైన్లు లాగితేనే కనెక్షన్ ఇస్తారు. దీనివల్ల ఒకే దగ్గర రెండు లైన్లు, రెండు స్తంభాలు వేయాల్సి వచ్చి రైతుల భూములు పాడవడంతో పాటు, ప్రజా ధనం వృథా అవుతుంది. ఇదొక తుగ్లక్ చర్య. ముంబై, బెంగళూరులో లాగా లాభాలు వచ్చే డిస్కంలను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టి, ఉచిత కరెంటును పక్కన పెట్టే కుట్రలో భాగంగానే రేవంత్ రెడ్డి ఈ మూడో డిస్కం ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై తక్షణమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించాలి.

రైతు డిస్కం ఏర్పాటు వెనుక కుట్ర ఉంది


రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వం

రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల

హైదరాబాద్, మే 31 (ఎఎంస్) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, మీటర్లు బిగించబోమన్న సీఎం.. ఆ విషయాన్ని మీడియా చిట్‌చాట్‌లో కాకుండా అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతు డిస్కం ఏర్పాటు చేయడం వెనుక మిగిలిన రెండు డిస్కంలను ప్రైవేటీకరించే కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ఈ కుట్రను అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు వరకైనా వెళ్తామని స్పష్టం చేశారు. కేంద్రం తెచ్చిన కొత్త సోలార్ జీవో.. బడా కార్పొరేట్ సంస్థలకే మేలు చేస్తోందని ధ్వజమెత్తారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం వల్ల 18 రోజుల పసికందు చేయి కోల్పోయిన ఘటన దారుణమన్నారు. సీఎం, ఖమ్మం జిల్లా మంత్రులు బాధ్యత వహించి ఆ చిన్నారి పేరిట రూ.25 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు. దసరా నాటికి లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును ప్రతిపాదించకపోతే పాదయాత్ర చేపడతామని హెచ్చరించారు.

రైతుల పేరుతో దుష్ప్రచారం చేయొద్దు

ఆది శ్రీనివాస్



హైదరాబాద్, మే 31 (వుదయం ప్రతినిధి) : మాజీ మంత్రి కేటీఆర్‌పై లంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నట్లుగా కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సీఎం ఆ మాట ఎప్పుడు ఆనలేదని తేల్చిచెప్పారు. ఆదివారం గాంధీభవన్‌లో ఆది శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. తమ హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చామని కేటీఆర్ బడాయి కబుర్లు చెపుతున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో 12 గంటల కరెంట్ మాత్రమే ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ హక్కు అని వ్యాఖ్యానించారు. ఉచిత విద్యుత్‌పైన తొలి సంతకం చేసింది అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డినే అని ప్రస్తావించారు.

రైతు డిస్కం' తో వ్యవసాయానికి ఉరితాడు

24 గంటల కరెంట్ ఇస్తేనే ఓట్లు అడుగుతానని సీఎం ప్రమాణం చేయాలి : మాజీ మంత్రి హరీశ్ రావు

పగలు మాత్రమే ఉండే సోలార్ పవర్ తో 24 గంటల కరెంట్ ఎలా ఇస్తారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి

ఆర్వీడీసీఎల్ ఏర్పాటుతో లిఫ్ట్ ఇరిగేషన్, మిషన్ భగీరథ ప్రాజెక్టులకు కరెంట్ కష్టాలు.. సాగు, తాగునీటికి ఎసరు

డిస్కంల అప్పులపై ముఖ్యమంత్రివి పచ్చి అబద్ధాలు..

కాంగ్రెస్ హయాంలోనే ఏటా పదివేల కోట్ల బాకీలు

విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించే కుట్రలో భాగంగానే మూడో డిస్కం ఏర్పాటు.. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

సిద్ధిపేట, మే 31 (వుదయం ప్రతినిధి) : పూటకో పార్టీ మారే రేవంత్ రెడ్డికి నా గురించి మాట్లాడే నైతికత లేదు.. నా ప్రయాణం, నా జీవితం కేసీఆర్ గారితోనే నని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలోహరీశ్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకురానున్న 'రైతు డిస్కం' ఏర్పాటును ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై నిప్పులు చెరుగుతూ, రాష్ట్ర విద్యుత్ రంగ భవిష్యత్తుపై పలు కీలక అంశాలను ఆయన సాక్ష్యాలతో సహా మీడియా ముందు ఉంచారు.24 గంటల ఉచిత కరెంట్ కోసమే ఆర్వీడీసీఎల్ ఏర్పాటు చేస్తున్నామని నిన్న ముఖ్యమంత్రి చెప్పడం పచ్చి అబద్ధం. ఆర్వీడీసీఎల్ తో రైతులకు ఉచిత విద్యుత్ రాకపోగా, అది వ్యవసాయ రంగానికి ఉరితాడుగా మారబోతోంది. ఈఆర్సీ ముందు జరిగిన పబ్లిక్ హియరింగ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారికంగా రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ద్వారా రైతాంగానికి 3 గంటల కరెంట్ చాలు అని చెప్పించిందని ఆయన పేర్కొన్నారు. గతంలో రేవంత్ రెడ్డి కూడా అదే మాట అన్నారు. దమ్ముంటే, 24 గంటల ఉచిత విద్యుత్‌ను రైతులకు ఇస్తేనే నేను ఎన్నికల్లో ఓట్లు అడుగుతాను అని సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణం చేయాలని నేను ఛాలెంజ్ చేస్తున్నాను.


ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడా 13 గంటలకు మించి కరెంట్ రావడం లేదు. గుజరాత్‌లో 7 గంటలు, కర్ణాటకలో 8 గంటల కరెంట్ మాత్రమే వస్తున్నట్లు, రేపు తెలంగాణలో కూడా 8, 9 గంటల కరెంట్ మాత్రమే ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. నేను ఆధారాలతో మాట్లాడుతున్నాను. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 8 లో స్పష్టంగా టీజీఆర్వీడీసీఎల్ కు హైయర్ షేర్ ఆఫ్ రిన్యూవబుల్ ఎనర్జీ ఇస్తామని తెలిపారు. రిన్యూవబుల్ ఎనర్జీ సోలార్ పవర్ ఉదయం 7 గంటలకు వచ్చి సాయంత్రం 5 గంటలకు ఆగిపోతుంది. థర్మల్, హైడల్ కరెంటును పక్కనపెట్టి, కేవలం పగలు మాత్రమే ఉండే సోలార్ కరెంటును వ్యవసాయానికి ఇస్తూ 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్పడం ప్రజలను వంచించడమేనని ఆయన దుయ్యబట్టారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలో కాళేశ్వరం, దేవాదుల, నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమా, కోయిల్ సాగర్, సీతమ్మ సాగర్ లాంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ ప్రమాదంలో పడతాయి. నదిలో వరద వచ్చినప్పుడు మోటార్లు రౌండ్ ద క్లాక్ నడిపితే తప్ప ప్రాజెక్టులు నిండవు. కేవలం పగలు మాత్రమే కరెంట్ ఇస్తే మోటార్లు ఆన్ అండ్ ఆఫ్ చేయాల్సి వచ్చి, అవి పాడైపోతాయని ఇరిగేషన్ ఇంజనీర్లు స్పష్టంగా చెబుతున్నారు.

దీనివల్ల రేపు రైతులకు సాగునీరు కూడా అందదు. అలాగే, రోజుకు 18 నుంచి 20 గంటలు నడిస్తే తప్ప మిషన్ భగీరథ లాంటి తాగునీటి ప్రాజెక్టుల ద్వారా ఇంటింటికీ నీళ్లు అందవు. వర్షాకాలం, చలికాలంలో ఎండ రాకపోతే మంచి నీళ్ల పథకాలు కూడా ఆగిపోయి ప్రజలు అల్లాడిపోతారు. 2003 ఎలక్ట్రిసిటీ యాక్ట్ ప్రకారం వినియోగదారులు కోరితే ఎవరికైనా కనెక్షన్ ఇవ్వాలి. కానీ ఆర్వీడీసీఎల్ వల్ల ఒకవేళ ఇరుకోడు పక్కన ఉన్న హనుమంతపల్లి లాంటి గ్రామాల్లో రైతులు బావి దగ్గర ఇల్లు కట్టుకున్నా, కోళ్ల ఫారం పెట్టుకున్నా, చెరుకు గానుగ ఆడించాలన్నా వారికి ఆర్వీడీసీఎల్ కరెంట్ ఇవ్వదు. మళ్లీ ఎస్సీడీసీఎల్ నుంచి కిలోమీటర్ల కొద్దీ పోల్స్ వేసుకుని, డబుల్ లైన్లు లాగితేనే కనెక్షన్ ఇస్తారు. దీనివల్ల ఒకే దగ్గర రెండు లైన్లు, రెండు స్తంభాలు వేయాల్సి వచ్చి రైతుల భూములు పాడవడంతో పాటు, ప్రజా ధనం వృథా అవుతుందని వివరించారు. ఇదొక తుగ్లక్ చర్య. ముంబై, బెంగళూరులో లాగా లాభాలు వచ్చే డిస్కంలను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టి, ఉచిత కరెంటును పక్కన పెట్టే కుట్రలో భాగంగానే రేవంత్ రెడ్డి ఈ మూడో డిస్కం ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై తక్షణమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించాలి అని చెప్పారు.

కాంగ్రెస్‌లో కుమ్ములాటలపై కమిటీ

క్రమశిక్షణ కమిటీ విచారణ

పలు కీలక అంశాలపై కమిటీ చర్చ




హైదరాబాద్, మే 31 (వుదయం ప్రతినిధి) : తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సమావేశం ఆదివారం గాంధీభవన్‌లో సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై కమిటీ చర్చిస్తోంది. పాలకుర్తి నియోజకవర్గంలో నెలకొన్న అంతర్గత విభేదాలు, కామారెడ్డి జిల్లా నాయకుల మధ్య తలెత్తిన వివాదాలపై కమిటీ దృష్టి సారించింది. పాలకుర్తి నియోజకవర్గంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ పరస్పర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి క్రమశిక్షణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. హరి ప్రసాద్ రెడ్డి, కృష్ణ కిషోర్‌లపై పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ యశస్వినీ రెడ్డి ఫిర్యాదు చేశారు. మరోవైపు హరి ప్రసాద్ రెడ్డి, కృష్ణ కిషోర్ వర్గం కూడా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డిపై ఆరోపణలు చేసింది. ఝాన్సీరెడ్డి షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తూ పార్టీ నాయకులను పట్టించుకోవడం లేదని వారు ఫిర్యాదు చేశారు. ఈ పరస్పర ఫిర్యాదులను పరిశీలించిన క్రమశిక్షణ కమిటీ రెండు పర్గాలకు నోటీసులు



గ్రేటర్ హైదరాబాద్



గడ్డపోతారంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయండి



జిన్నారం మే 31(వుదయం ప్రతినిధి)

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో ప్రజల ఆరోగ్యాలకు పెద్దపీట వేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను 15వ వార్డు కౌన్సిలర్ ఇంద్రసేన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం మంత్రాన్ని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పారిశ్రామిక వాడగా పేరు పొందిన గడ్డపోతారం మున్సిపాలిటీలో పేద ప్రజల ఆరోగ్యాలకు పెద్దపీటవేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక ప్రజలు, వలస కార్మిక కుటుంబాలకు ఆసుపత్రి సేవలు ఎంతో అవసరం అన్నారు. వైద్య సేవలు అత్యవసర పరిస్థితుల్లో ఎంతో అవసరం అన్నారు. అన్ని సౌకర్యాలతో కూడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రి దామోదర రాజనర్సింహ కౌన్సిలర్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

- మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్

- కేంద్రం వద్ద రైతులతో ఆందోళన



జిన్నారం మే 31(వుదయం ప్రతినిధి)

జిన్నారం మండల కేంద్రం సమీపంలోని శివాజీ స్టేడియం వద్ద ఏర్పడి చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎంపీటీసీ భాస్కర్ సందర్శించారు. గత 15 రోజులుగా కేంద్రం వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించకపోవడంపై ఇబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైస్ మిల్లుకు 30 సంచుల ధాన్యం అదనంగా ఇస్తేనే కాంటా పెట్టుకుంటా అమ్మాయి రైస్ మిల్లర్లు ఆరు రోజులైనా లారీ అన్లోడ్ చేసుకోవడంలేదని అధికారులు పట్టించుకోకపోవడం లేదన్నారు. అకాల వర్షాలకు పండించిన ధాన్యం తడిసే ప్రమాదం ఉందని వెంటనే కొనుగోలు కేంద్రాల వద్ద కాంట వేసిన ధాన్యాన్ని తక్షణమే తరలించే ఏర్పాటు చేపట్టాలని. స్థానిక రైతులతో కలిసి ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

శంషాబాద్ విమానాశ్రయంలో రూ.7 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

శంషాబాద్: హాంకాంగ్ నుంచి రహస్యంగా తీసుకొచ్చిన రూ.7 కోట్ల విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని శంషాబాద్ విమానాశ్రయ అధికారులు పట్టుకున్నారు. అధికారుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన దీపక్ జోస్‌కుట్టి వ్యక్తిగత పనుల కోసం హాంకాంగ్‌కు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో ఏడు కిలోల గంజాయిని తన సామగ్రిలో పెట్టుకొని క్యాథే పసిఫిక్ ఎయిర్‌లైన్స్ విమానం ఎక్కి శంషాబాద్‌లో దిగాడు. భద్రతాధికారులు తనిఖీలు చేయగా గంజాయి రవాణా గుట్టురట్టయింది.

భవిష్యత్ యుద్ధాలు అంతరిక్షంలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది

మాజీ ఇస్రో, డీఆర్‌డీవో, వైమానిక దళాధిపతులు



హైదరాబాద్, మే 17 (వుదయం):

ప్రపంచ స్థాయి అంతరిక్ష, రక్షణ సాంకేతికతలు భారత్‌కు ఉన్నప్పటికీ, అంతరిక్ష ఆధారిత యుద్ధాలు మరియు వ్యూహాత్మక పోటీలు పెరుగుతున్న ఈ యుగంలో ప్రపంచ నాయకత్వం సాధించాలంటే భారీ స్థాయి సామర్థ్య నిర్మాణం, ప్రైవేట్ రంగ విస్తరణ, మూలధన ప్రాప్యత మరియు అనుకూల విధానాలు అత్యవసరమని దేశంలోని ప్రముఖ రక్షణ, ఏరోస్పేస్ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ అభిప్రాయాలు హైదరాబాద్‌లోని టిహబ్‌లో శుక్రవారం రాత్రి జరిగిన "ది డే ది స్కై గోస్ డార్క్: వార్‌ఫేర్ ఇన్ ది ఏజ్ ఆఫ్ శాటిలైట్ డిపెండెన్స్" అనే అంశంపై నిర్వహించిన మూడో సింపోజియంలో వెలువడ్డాయి. దీనిని సింపోజియం అనే సంస్థ నిర్వహించింది ఈ ఉన్నత స్థాయి చర్చలో మాజీ ఇస్రో చైర్మన్ డా. ఎ.ఎస్. కిరణ్ కుమార్, మాజీ డీఆర్‌డీవో చైర్మన్ డా. జి. సతీష్ రెడ్డి, మాజీ వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ వివేక్ రామ్ చౌదరి, అనంత్ టెక్నాలజీస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా. సుబ్బారావు పావులూరి, టేక్‌మీ2స్పేస్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ రోనక్ కుమార్ సమంత్రాయ్, అలాగే సెషన్ మోడరేటర్ లెఫ్టినెంట్ జనరల్ పీజేఎస్ పన్ను (రిటైర్డ్) పాల్గొన్నారు. సింపోజియం వ్యవస్థాపకుడు గిరీష్ మల్లపాని చర్చను ప్రారంభిస్తూ, "భారత్ తన సొంత స్టార్‌లింక్‌ను ఎందుకు నిర్మించుకోకూడదు?" అనే ప్రశ్నను సంధించారు. ఈ ప్రశ్న సాయంత్రం మొత్తం చర్చకు కేంద్రబిందువుగా నిలిచింది. ఈ ప్రశ్న భారత అంతరిక్ష ఆకాంక్షలు, ఉపగ్రహ మౌలిక సదుపాయాలు, ప్రయోగ సామర్థ్యాలు మరియు వ్యూహాత్మక స్వావలంబనపై నిర్మొహమాటమైన చర్చకు దారితీసింది. చర్చలో వెలువడిన ప్రధాన అంశం ఏమిటంటే, భారత్‌కు సాంకేతికత లోపం లేదు. సమస్య సామర్థ్య విస్తరణలో ఉంది. చంద్రయాన్, మంగళయాన్, ఆదిత్యఎల్1, మిషన్ శక్తి వంటి విజయాలను ప్రస్తావిస్తూ డా. ఎ.ఎస్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, భారత్ ఇప్పటికే తన సాంకేతిక ప్రతిభను పలుమార్లు నిరూపించిందన్నారు. ఇప్పుడు పెద్ద సంఖ్యలో ఉపగ్రహ సమూహాలు (కాన్స్టెలేషన్స్), మరిన్ని ప్రయోగ సామర్థ్యాలు మరియు ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "భారత్‌కు సామర్థ్యం ఉంది. ఇప్పుడు సవాలు పరిమాణం (Capacity). మనకు కేవలం ఉపగ్రహాలు కాదు, ఉపగ్రహ సమూహాలు కావాలి. కేవలం ప్రయోగాలు కాదు, నిరంతర ప్రయోగ వ్యవస్థ కావాలి" అని ఆయన పేర్కొన్నారు. మాజీ డీఆర్‌డీవో చైర్మన్ డా. జి. సతీష్ రెడ్డి మాట్లాడుతూ, భారత రక్షణ సాంకేతిక వ్యవస్థ సాధారణంగా భావించే దానికంటే ఎంతో బలంగా ఉందన్నారు. వృద్ధిని వేగవంతం చేయాలంటే ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ పరిశ్రమల మధ్య మరింత సహకారం అవసరమని చెప్పారు. "అంతరిక్షం ఇప్పుడు యుద్ధంలో నాలుగో పరిమాణంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా దీనిపై విస్తృతంగా పని జరుగుతోంది. మన దేశం కూడా దీనికి సిద్ధమవుతోంది" అని ఆయన తెలిపారు.

ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధించగలం...

- శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్

- గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం సర్వసభ్య సమావేశం





గచ్చిబౌలి మే 31(వుదయం ప్రతినిధి)

గచ్చిబౌలి టి ఎన్జీవో కాలనీ లో టీఎన్జీవో ఆత్మీయ భవన్ లో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర అధ్యక్షతన జరిగిన గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం సర్వసభ్య సమావేశమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ సగరులు ఐక్యత చాటితినే హక్కులు సాధిస్తాం అని అన్నారు.బీసీలు ఎదగాలంటే కలిసికట్టుగా పోరాడాలని సూచించారు. సగరులకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సగర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికులుగా ఉన్న సగరులకోసం సగర ఫెడరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ విడుదల చేసి సగరులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మోడల రవి సగర మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం పాలకమండలిని ఈరోజు రద్దయినట్లుగా ప్రకటించడం జరిగినది.తొందర లోనే తేదీని ప్రకటించి గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ఎన్నికలు జరపాల్సిందిగా రాష్ట్ర సగర సంఘాన్ని కోరడం జరిగినది.ఈ కార్యక్రమ ఏర్పాట్లను చేసిన టీఎన్జీవో సగర సంఘమునకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం గౌరవాధ్యక్షులు హరి కిషన్ సగర,ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యంసగర, గౌరవ సలహాదారులు కే పి రామ్ సాగర్,ఆర్.బి ఆంజనేయులు సగర, భగీరథ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సగర, యాదాద్రి అన్నదాన సత్రం అధ్యక్షులు కే పి రాములు సగర,రాష్ట్ర సగర మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి సగర, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట రాములు సగర,కోశాధికారి దిండి రామస్వామి సగర,గ్రేటర్ హైదరాబాద్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి సీతారాం సగర,ప్రధాన కార్యదర్శి గౌని సాయికుమార్ సగర,కోశాధికారి వేముల మహేష్ సగర/టి ఎన్జీవోస్ కాలనీ సగర సంఘం అధ్యక్షులు ఆవుల బాలరాజు సగర, ప్రధాన కార్యదర్శి గౌని చంద్రమౌళి సగర,కోశాధికారి స్వాశాని చంద్రశేఖర సగర,గ్రేటర్

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




కుత్బుల్లాపూర్, మే 31 (వుదయం ప్రతినిధి):

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద లబ్ధిదారులకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో సూరారం డివిజన్ కు చెందిన పమిడి పాటి నాగ లక్ష్మీ కేరాఫ్ పి.రామ చారికి రూ.75,000/, సిఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి దుండిగల్ కి చెందిన కుంటి యాదయ్య తండ్రి కె.రామయ్య కు రూ.2,75,000/ లను ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎండి.సిద్దిక్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఏఎల్ బషీరుద్దీన్, లక్ష్మణ్, నాగరాజు చారి, నర్సింగ్, ఖలీమ్, సంధ్యా రాణి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్



దుండిగల్, మే 31 (వుదయం ప్రతినిధి):

దుండిగల్ సర్కిల్ తండా 2లో వైకిషన్ రావు బాలానగర్ లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరన్ని మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని తండా వాసులు అందరు సద్వినియోగం చేసుకోవాలని, ఎంతో గొప్ప మనసుతో మనకు సేవా చేసేందుకు విచ్చేసిన లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వారికీ వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో కంటి చూపు మందగించడం, కంటి ఎర్రబారడం, నీరు కారడం, చూపు సమస్యలు, ముత్యబిందు (కాటరాక్ట్), రెటినా సంబంధిత వ్యాధులను గుర్తించి అవసరమైన వైద్య సేవలు, సూచనలు అందించారు. స్లిట్ ల్యాంప్ ఎగ్జామినేషన్, కాటరాక్ట్ స్క్రీనింగ్‌తో పాటు పలు ప్రత్యేక నేత్ర పరీక్షలను ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి తదుపరి చికిత్స కోసం వైద్యులు తగిన సూచనలు చేశారు. ప్రజల కంటి ఆరోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని భవిష్యత్తులో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక సీనియర్ నాయకులు స్వామి నాయక్, కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిలోఫర్ ఆసుపత్రిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత శిశు వైద్య సేవలు

పై సి.ఎం.ఈ నిర్వహించిన స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్



హైదరాబాద్, మే 17 (వుదయం):

అమెరికాలోని స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం అత్యవసర వైద్య విభాగం (ఎమర్జెన్సీ మెడిసిన్) ప్రొఫెసర్ మరియు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్ డాక్టర్ మాథ్యూ స్ట్రైలో "ది AIఆగ్మెంటెడ్ క్లినిషియన్: ట్రాన్స్‌ఫార్మింగ్ కేర్ ఫర్ ది అక్యూట్లీ సిక్ చైల్డ్" అనే అంశంపై ప్రభుత్వ నిలోఫర్ ఆసుపత్రిలో శుక్రవారం సాయంత్రం కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ (CME) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌లో ఆసుపత్రికి చెందిన వివిధ విభాగాల అధ్యాపకులు, పీజీ విద్యార్థులు, వైద్య నిపుణులు పాల్గొన్నట్లు నగరంలో శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. తన ప్రసంగంలో డాక్టర్ స్ట్రైలో, శిశు వైద్య సేవల్లో కృత్రిమ మేధస్సు (AI) పెరుగుతున్న పాత్రను వివరించారు. AI వల్ల కలిగే ప్రయోజనాలు, పరిమితులు, సవాళ్లను చర్చిస్తూ, సరైన విధంగా వినియోగిస్తే వైద్యుల నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించడం, రోగులకు మెరుగైన ఫలితాలు అందించడం, వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అదే సమయంలో AI వినియోగం బాధ్యతాయుతంగా, నైతిక ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని ఆయన నొక్కిచెప్పారు. సెషన్‌లో భాగంగా నిర్వహించిన యాక్టివిటీ ఆధారిత శిక్షణా కార్యక్రమాలు పాల్గొన్న వారిని ఆకట్టుకున్నాయి. క్లినికల్ ప్రాక్టీస్‌లో AI యొక్క ఆచరణాత్మక వినియోగంపై చర్చలు జరిగాయి. నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్ కుమార్ మరియు ఆయన బృందం డాక్టర్ స్ట్రైలోకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం ముగింపులో ఆయనను సత్కరించారు. జీవీకే ఈఎంఆర్ఐ (GVK EMRI) 2007 సంవత్సరం నుంచి స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యాన్ని కొనసాగిస్తోంది. ఈ దీర్ఘకాలిక సహకారంలో భాగంగా స్టాన్‌ఫర్డ్‌కు చెందిన సీనియర్ అధ్యాపకుల భారత పర్యటనల సందర్భంగా హైదరాబాద్‌తో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇటువంటి సి.ఎం.ఈ కార్యక్రమాలు, జ్ఞాన వినిమయ సమావేశాలు నిర్వహిస్తూ వైద్య నిపుణులకు ప్రయోజనం చేకూర్చుతోంది. ఈ సందర్భంగా మాట్లాడిన అనస్థీషియాలజిస్ట్ మరియు క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ జి.వి.కె. రాజా నర్సింగ్ రావు, నిలోఫర్ ఆసుపత్రి అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి అతిథ్యం ఇచ్చిన ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా నవజాత శిశు సంరక్షణలో ఆసుపత్రి చూపుతున్న నిబద్ధతను కొనియాడుతూ, NICUలో పుట్టిన శిశువులకు, ముఖ్యంగా రిటినోపతి ఆఫ్ ప్రీమ్యూరిటీ (ROP) ప్రమాదం ఉన్న శిశువులకు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అకాల ప్రసవంతో జన్మించిన శిశువుల్లో కంటి చూపు సమస్యలను ముందుగానే గుర్తించి నివారించడంలో ఇటువంటి స్క్రీనింగ్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని, ఇది నాణ్యమైన శిశు మరియు నవజాత శిశు వైద్య సేవల పట్ల నిలోఫర్ ఆసుపత్రి అంకితభావాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన అన్నారు.కార్యక్రమం చివరలో నిర్వహించిన ప్రశ్నోత్తరాల సెషన్‌లో పాల్గొన్న వైద్యులు, విద్యార్థులు AI ఆధారిత ఆరోగ్య సేవల భవిష్యత్తు, శిశు వైద్య సంరక్షణలో వాటి పాత్రపై డాక్టర్ స్ట్రైలోతో నేరుగా చర్చించే అవకాశం పొందారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహణ

రామచంద్రపురం, మే 17 (వుదయం):



శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దివ్య కల్యాణాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారికి సేవలందించిన భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని వెంకట్, శీల దంపతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భక్తులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

సర్పంచుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం

- తెలంగాణ సర్పంచుల సంఘం



ముషీరాబాద్, మే 17 (వుదయం) :

సర్పంచుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం సర్పంచుల హక్కులు, గౌరవం కాపాడేందుకు పోరాడతాం తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నేతల హామీ..తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్వర్యంలో కాచిగూడలోని అభినందన హోటల్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మల్లారి రంజిత్ కుమార్ గౌడ్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మల్లారి రంజిత్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామాల అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్న సర్పంచులు ప్రస్తుతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక సంస్థలకు నిధులు, విధులు, అధికారాలు తగిన స్థాయిలో లేకపోవడంతో గ్రామ పాలన దెబ్బతింటోందన్నారు. సర్పంచులు ఎదుర్కొంటున్నసమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.






టీ20 క్రికెట్‌లో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలకు సమప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. 200+ స్కోర్లు అలవోకగా వచ్చేస్తున్న వేళ బౌలర్లకు ఏమాత్రం అడ్వాంటేజ్ లేకుండా పోతోంది. ఐపీఎల్‌లో ఆటను మరింత రసవత్తరంగా మార్చేందుకు మూడు కీలక మార్పులు చేస్తే బాగుంటుంది. నేను వ్యక్తిగతంగా గమనించిన పలు విషయాలను మీతో పంచుకుంటున్నా.. ఐపీఎల్‌లో వినియోగిస్తున్న ఇంపాక్ట్ రూల్‌ను తీసేయాల్సిన అవసరం ఉంది. టీ20 అంటేనే కేవలం 20 ఓవర్ల ఆట. ఇప్పటికే ఉన్న బ్యాటింగ్ లైనప్‌కు అదనంగా మరొకరిని తీసుకుంటున్నారు. ఇప్పటికే బౌలర్లకు పెనుసవాల్‌గా మారింది. ఇప్పుడు మరొక బ్యాటర్ అంటే బౌలర్లకు మరింత కష్టమైపోయింది. నాకు అక్కడ సమతుల్యత లేదనిపించింది. ఇప్పుడు టీ20ల్లో తొలి ఆరు ఓవర్లను పవర్‌ప్లేగా పిలుస్తున్నాం. కేవలం ఇద్దరు ఫీల్డర్లు మాత్రమే రింగ్ బయట ఉండాలి. ఇప్పుడున్న నిబంధనలతోనే తొలి నాలుగు ఓవర్ల గేమ్ నిర్వహించాలి. ఇక మిగిలిన రెండు పవర్‌ప్లే ఓవర్లను బౌలింగ్ టీమ్ సారథి నిర్ణయం మేరకు వదిలేయాలి. అతడు ఎప్పుడు వాడుకోవాలనేది అతడి ఇష్టం. కానీ, ఫీల్డింగ్ నిబంధనల్లో మాత్రం ఎలాంటి మార్పు ఉండక్కర్లేదు. – సచిన్ టెండూల్కర్, క్రికెట్ దిగ్గజం

వే'మన'పద్యం

రాము డొకడుపుట్టి రవికుల మీడేర్చె
కురుపతి జనియించి కులము జెరచె
ఇలను రుణ్యపాప మీలాగు కాదొకో
విశ్వదాభిరామ! వినురవేమ



భారతీయ కవిత

నా చేతిలో రంగు రంగుల జెండాలు

రకరకాల గుర్తులవి
ఒకటి దీవెనకూ, మరొకటి సమరానికీ
ఇంకొకటి ద్వేషానికీ, వేరొకటి కరుణకు
గుర్తులా ? నాకు తెలియదు
నేను జెండాలను నింగిలోకి ఎగరేస్తూ వుంటాను
ఒక దాని తర్వాత ఒకటి

ఊరేగింపులో నడిచే వాడిలాగా నేను నడుస్తాను
సకల విశ్వ దృష్టి నా వైపుకు మళ్లింది
నా ముందు ఎవరూ లేరు , ఒక్కరు కూడా !

నన్నెవరైనా అనుసరిస్తున్నారా ? నాకు తెలియదు

నేను హిమాలయాన్ని కాను
ఒక విశాలారణ్యంలో పేరే లేని,
పీలగా వుండే , అంతగా అందంగా లేని
ఒకానొక వృక్షాన్ని మాత్రమే–
నక్షత్ర మండలంలో నేల కేసి చూసే
ఒక తోక చుక్కను మాత్రమే –
నమ్మండి – నాకు వేద మంత్రాలు తెలియవు
ఏదో గొణుగుతానంతే–
నేను సత్యకామను కాను, కానీ జాబాలి శిశువును
నా నేరాంగీకారాన్ని ఎవరైనా నమ్మండి

ముప్పై మూడు వేల దేవతలు నాకు తెలియదు
దానవులకు నేను మిత్రుడ్నూ కాను, శత్రువునూ కాను
అసుర గురువు శుక్రుడైనా,

దేవగురువు బృహస్పతైనా నాకు ఒకటే
నేను ఏ వైపో తెలియకుండానే
రణరంగంలో దూకుతాను
ఆఖరికి, భీకర సమరంలో గెలుపు
నాదేనని చెప్పారు

శ్వేత పతాకంతో నేను వివస్త్రనై నిల్చున్నా
నా ప్రత్యర్థులు నా ముందు లొంగిపోయి
నిల్చుంటారు , సంధిని కోరుతూ –

యుద్ధాన్ని ఎవరు ప్రకటించారు ?
ఎక్కడ ? ఎప్పుడు ?

ఒంటరి నిస్సహాయ విజేత దుఃఖం
బహు క్రూరమైంది
నా చేతికి ఏ జెండా వచ్చినా
దాన్ని ఎగరేస్తూంటాను

రెపరెపలాడే జెండానవ్వాలన్నదే నా కామన.
ఎవరైనా దయచేసి నా నేరాంగీకారాన్ని నమ్మండి

జెండా పట్టిన వాడు

ఒడియా మూలం:
రాజేంద్ర కిషోర్ పాండా
ఆంగ్లానువాదం:
రవీంద్ర కె స్వెయిన్
తెలుగు సేత: దర్భశయనం శ్రీనివాసాచార్య

జెండాల గుర్తులేమిటో
తేల్చుకోవాల్సింది అవతలి వాళ్లే.
జెండాలు రెపరెపలాడుతూ వుండాలన్నదే
నా తపన.

రెండో సూర్యుడు లేనట్లే
ఎవరికీ రెండో జెండా లేదు



రచనలు పంపండి




వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

నివేదికకు నీరాజనం.. అమలుకు నిరాకరణం!

హైదరాబాద్‌లో కొన్ని అంతర్జాతీయ పాఠశాలలు పెరగడం వల్ల రాష్ట్ర విద్యా స్థాయి పెరగదు. నిజమైన తెలంగాణ గ్రామాల్లో ఉంటుంది. ఇప్పటికీ అనేక గ్రామాల్లో ఒకే ఉపాధ్యాయుడితో పాఠశాలలు కొనసాగుతున్నాయి. ఉన్నత పాఠశాల కోసం విద్యార్థులు కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తున్నారు. అనేక బాలికలు ఇంటర్ చదవలేక చదువు మానేస్తున్నారు. డిజిటల్ పరికరాలు లేక విద్యార్థులు వెనుకబడుతున్నారు. ఆంగ్ల నైపుణ్యాలు, సాంకేతిక విద్య, డిజిటల్ బోధన.. ఇవన్నీ ఇప్పటికీ వేలాది పేద విద్యార్థులకు కలలుగానే మిగిలిపోయాయి. ప్రైవేట్ పాఠశాలల దోపిడీతో తల్లిదండ్రులు ఆర్థికంగా కుంగిపోతున్నారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం తగ్గిపోతోంది. విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ప్రతిపక్షాలు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు హెచ్చరిస్తున్నా ప్రభుత్వానికి చెవికి ఎక్కడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల అభిప్రాయాలు, విదేశీ విద్యా విధానాల పరిశీలన.. ఇవన్నీ కలిపి రూపొందించిన ఈ నివేదిక తెలంగాణ విద్యకు కొత్త దిశ చూపుతుందని అందరూ ఆశించారు. కానీ మూడు నెలలు గడుస్తున్నా... అమలు ఎక్కడ? చర్యలు ఎక్కడ? నిధులు ఎక్కడ? ప్రభుత్వ చిత్తశుద్ధి ఎక్కడ? విద్యా కమిషన్ సిఫారసులు ఇప్పుడు బుట్ట దాఖలయ్యాయా? అనే ప్రశ్నలు రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తున్నాయి.

విద్యా కమిషన్ అత్యంత ముఖ్యంగా సూచించిన అంశం రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 18 శాతం విద్యకు కేటాయించాలన్నది. అందులో 5 శాతం ఉన్నత విద్యకు ప్రత్యేకంగా ఇవ్వాలని పేర్కొంది. ఎందుకంటే తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ క్రమంగా బలహీనపడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు మూతపడుతున్నాయి. పేదలకు ఉన్నత విద్య అందని స్థితికి చేరుతోంది. కానీ 2026-27 బడ్జెట్‌లో విద్యకు కేటాయించినది కేవలం 9.8 శాతం మాత్రమే. ఇది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో చెప్పిన 15 శాతానికీ తక్కువ. అంటే ప్రభుత్వం తాను ఇచ్చిన హామీని కూడా గౌరవించలేదు. నిధులు లేకుండా విద్యా సంస్కరణలు ఎలా సాధ్యం? అనే ప్రశ్న ఇప్పుడు సహజంగా వినిపిస్తోంది. విద్యా కమిషన్ నివేదికను సభల్లో పొగిడిన ప్రభుత్వం, బడ్జెట్‌లో మాత్రం దాన్ని పూర్తిగా విస్మరించడం రాజకీయ మోసం కాకపోతే మరేమిటి? "విద్యను రాష్ట్ర లక్ష్యం"గా ప్రకటించిన ప్రభుత్వం, ఆ లక్ష్యానికి తగిన నిధులు కేటాయించకపోవడం తీవ్రమైన విరుద్ధతగా కనిపిస్తోంది. ప్రభుత్వం 100 నియోజకవర్గాల్లో 200 తెలంగాణ పబ్లిక్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. వినడానికి గొప్పగా ఉన్నా, ఇది రాష్ట్రంలోని వేలాది ప్రభుత్వ పాఠశాలల సమస్యలకు నిజమైన పరిష్కారమా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. ఇప్పటికీ అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, మరుగుదొడ్లు లేకపోవడం, తాగునీటి సమస్య, డిజిటల్ బోధన లేకపోవడం, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు లేకపోవడం, విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం వంటి సమస్యలు అలాగే కొనసాగుతున్నాయి. అంటే ప్రభుత్వం మొత్తం విద్యా వ్యవస్థను బలోపేతం చేయకుండా, కొద్దిచోట్ల నమూనా పాఠశాలలు



కమిషన్ నివేదికలో పనితీరు ఆధారిత పదోన్నతులు వంటి ప్రతిపాదనలు వచ్చాయి. కానీ ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నది వేరే. పనితీరు అంటే ఏమిటి? గ్రామీణ ప్రాంతాల్లో సరైన సౌకర్యాలు లేకుండా పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఎలా అంచనా వేస్తారు? శిక్షణ లేకుండా, వనరులు లేకుండా ఫలితాలు మాత్రమే అడగడం న్యాయమా? అనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం ఉపాధ్యాయుల శిక్షణ, నైపుణ్యాభివృద్ధికి తగిన నిధులు కేటాయించకుండా, పనితీరు పేరుతో భయాందోళనలు పెంచుతోందనే విమర్శలు ఉన్నాయి. ఉపాధ్యాయులతో సరైన చర్చలు జరపకుండా నిర్ణయాలు తీసుకోవడం పరిస్థితిని మరింత దిగజారుస్తోందని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

చూపించి ప్రచారం చేసుకుంటోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇది నిజమైన విద్యా సంస్కరణ కాదు... కేవలం ప్రచార రాజకీయాలేనని ప్రజలు భావిస్తున్నారు. విద్యా కమిషన్ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఆంగ్ల మాధ్యమం, మూడు భాషల విధానం, నైపుణ్యాధారిత విద్య, డిజిటల్ బోధన, గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక సౌకర్యాలు, ప్రవేశ పరీక్షల సంస్కరణలు, ఇంటర్ విధాన మార్పులు, కనీస ఉత్తీర్ణత ప్రమాణాలు, ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాలు, పాఠశాలల విద్యా సమీక్షలు వంటి కీలక సిఫారసులు చేసింది. కానీ ఇప్పటివరకు ప్రభుత్వం ఏ అంశాన్ని స్పష్టంగా అమలు చేయడం ప్రారంభించలేదు. డిజిటల్ తెలంగాణ అంటున్న ప్రభుత్వం గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకా ప్రొజెక్టర్లు కూడా అందించలేకపోతోంది. ఆంగ్ల మాధ్యమం పేరుతో బోర్డులు మార్చడం తప్ప, ఉపాధ్యాయులకు భాషా శిక్షణ ఇవ్వడం లేదు. నైపుణ్య విద్య గురించి మాట్లాడుతూనే పరిశ్రమలతో భాగస్వామ్యాలపై చర్యలు కనిపించడం లేదు. మూడు భాషల విధానం అమలు ఎక్కడ? విద్యార్థులపై ఒత్తిడి తగ్గించే మార్పులు ఎక్కడ? ప్రవేశ పరీక్షల సంస్కరణలపై స్పష్టత ఎక్కడ? అనే ప్రశ్నలు విద్యావర్గాల్లో వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలన్నీ కేవలం కాగితం మీదే మిగిలిపోయాయనే విమర్శలు వస్తున్నాయి. కమిషన్ నివేదికలో పనితీరు ఆధారిత పదోన్నతులు వంటి ప్రతిపాదనలు వచ్చాయి. కానీ ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నది వేరే. పనితీరు అంటే ఏమిటి? గ్రామీణ ప్రాంతాల్లో సరైన సౌకర్యాలు లేకుండా పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఎలా అంచనా వేస్తారు? శిక్షణ లేకుండా, వనరులు లేకుండా ఫలితాలు మాత్రమే అడగడం న్యాయమా? అనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం ఉపాధ్యాయుల శిక్షణ, నైపుణ్యాభివృద్ధికి తగిన నిధులు కేటాయించకుండా, పనితీరు పేరుతో భయాందోళనలు పెంచుతోందనే విమర్శలు ఉన్నాయి. ఉపాధ్యాయులతో సరైన చర్చలు జరపకుండా నిర్ణయాలు తీసుకోవడం పరిస్థితిని మరింత దిగజారుస్తోందని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణ, నైపుణ్యాభివృద్ధి పథకం ఉన్నప్పటికీ, అది ఆచరణలో ఎంతవరకు అమలవుతోందన్న ప్రశ్నలు ఉన్నాయి. ఇప్పటికీ ఎన్నో పాఠశాలల్లో ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు బోధనా సామగ్రిని సమకూర్చుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఇది ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం తగ్గడానికి ప్రధాన కారణమవుతోంది.

ఒక రాష్ట్ర భవిష్యత్తును మార్చగల అసలు శక్తి విద్యకు మాత్రమే ఉంటుంది. రహదారులు, భవనాలు, భారీ ప్రాజెక్టులు.. ఇవన్నీ తాత్కాలిక అభివృద్ధి గుర్తులు మాత్రమే. కానీ ఒక తరం ఆలోచనా విధానాన్ని, జీవన స్థాయిని, సమాజ భవిష్యత్తును మార్చేది విద్య మాత్రమే. అలాంటి విద్య విషయంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ రాజకీయ ప్రయోగాలు చేస్తోందా? విద్యా కమిషన్‌ను కేవలం ప్రచార సాధనంగా వాడుకుందా? అనే అనుమానాలు ఇప్పుడు ప్రజల్లో బలపడుతున్నాయి. ఫిబ్రవరి 26, 2026న తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి నేతృత్వంలోని బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి సమర్పించిన "తెలంగాణ విద్యా విధానం – సమగ్ర అభివృద్ధి దిశగా" నివేదిక రాష్ట్ర విద్యా వ్యవస్థకు ఒక కొత్త మార్గదర్శకంలా కనిపించింది. 18 నెలల అధ్యయనం, 33 జిల్లాల్లో విస్తృత చర్చలు, వేలాది విద్యార్థులు వెనుకబడుతున్నారు. ఆంగ్ల నైపుణ్యాలు, సాంకేతిక విద్య, డిజిటల్ బోధన.. ఇవన్నీ ఇప్పటికీ వేలాది పేద విద్యార్థులకు కలలుగానే మిగిలిపోయాయి. ప్రైవేట్ పాఠశాలల దోపిడీతో తల్లిదండ్రులు ఆర్థికంగా కుంగిపోతున్నారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం తగ్గిపోతోంది. విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ప్రతిపక్షాలు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు హెచ్చరిస్తున్నా ప్రభుత్వానికి చెవికి ఎక్కడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని అందరూ ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికీ అనేక గ్రామాల్లో ఒకే ఉపాధ్యాయుడితో పాఠశాలలు కొనసాగుతున్నాయి. ఉన్నత పాఠశాల కోసం విద్యార్థులు కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తున్నారు. అనేక బాలికలు ఇంటర్ చదవలేక చదువు మానేస్తున్నారు. డిజిటల్ పరికరాలు లేక విద్యార్థులు వెనుకబడుతున్నారు. ఆంగ్ల నైపుణ్యాలు, సాంకేతిక విద్య, డిజిటల్ బోధన.. ఇవన్నీ ఇప్పటికీ వేలాది పేద విద్యార్థులకు కలలుగానే మిగిలిపోయాయి. ప్రైవేట్ పాఠశాలల దోపిడీతో తల్లిదండ్రులు ఆర్థికంగా కుంగిపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం తగ్గిపోతోంది. ఇవ్వాళ్టి విద్యార్థులు రేపటి ఉద్యోగులు. వారి భవిష్యత్తు ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయాలపై ఆధారపడి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవకపోతే, తెలంగాణ ఒక తరం విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుంది.

కాలగిరి శ్రీనివాస్ రెడ్డి,
సీనియర్ జర్నలిస్ట్,
9010128884

ఆది దేవతలు

నేను తీసుకున్న బ్యాంకు లోన్
మిత్రుడి వద్ద తీసుకున్న రుణం
బంధువును అడిగిన నగదు
ఇలాంటి అప్పులన్నీ తీర్చవచ్చు
కాని...
జన్మనిచ్చిన తల్లి పాల రుణం
నాన్న కక్కిన చెమట ధారల రుణం
ఎన్నటికీ తీర్చలేమేమో కదా..!
నీ చర్మంతో చెప్పులు కుట్టించి..
అమ్మనాన్న పాదాలకు తొడిగినా..
తల్లిదండ్రుల రుణం ఎన్నటికీ తీరదు



వారి రుణభారం లెక్కించడానికి..
గణిత అంకెలు అక్కరకురానే రావు !
అమ్మ లెక్కల్లో ఎప్పుడూ తప్పే..
నేను ఒక రొట్టె అడిగితే..
అమ్మ రెండు మూడు పెడుతుంది
అమ్మ తన ఆకలిని మరిచి..
ఎప్పుడడిగినా ఆకలిగా లేదంటూనే...
నా ఆకలిని అర్థం చేసుకొని..
కొసిరి కొసిరి వడ్డిస్తూ తినిపిస్తూ...
తన ఆకలిని తీర్చుకుంటుంది !
అమ్మ తన ప్రతి రక్త బిందువును..
రొమ్ముపాల అమృతంగా మార్చింది
నాన్న తన ప్రతి చెమట చుక్కను..
నా భవిష్యత్తుకు పెట్టుబడిగా పెట్టాడు
బిడ్డల్ని ఉన్నత శిఖరంపై నిలపడానికి..
అమ్మనాన్నలు పునాది రాళ్లు అయ్యారు
బేషరతు నిస్వార్థ ప్రేమానుబంధాల..
యాంత్రిక వలయంలో చిక్కి శల్యమై..
నిశ్శబ్దంగా నిష్క్రమిస్తారు అయ్యవ్వలు !
నాన్న ఎప్పుడూ నిజాలు చెప్పడు..
నవ్వుల వెనుక బాధల్ని దాస్తాడు
అప్పులోళ్లు వెంటాడుతున్నా..
తల తాకట్టు పెట్టైనా క్షణాల్లో..
అడిగిందే తడవుగా డబ్బులిస్తాడు
నాన్న మనసు బండరాయి..
ఎప్పుడూ కన్నీరు పెట్టగా చూడలేదు.
నాన్న మహా పిసినారిగొట్టు..
ఎప్పుడూ కొత్త బట్టలు వేసుకోడు..
తన గూర్చి పూర్తిగా మరిచిపోయి..
బిడ్డల భవిష్యత్తును శ్వాసిస్తాడు !

మధుపాళి
9949700037

పొగ ఆరోగ్యానికి సెగ

(పొగను వీడుదాం ప్రాణాన్ని నిలుపుదాం)

పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచపొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ1987 నుండి నిర్వహిస్తుంది. ఆరోగ్యమే మహా భాగ్యం అనేది మన పెద్దలు చెప్పిన మాట కాని నేటి ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలి ఒత్తిడి క్షణకానందం కోసం అలవాటు చేసుకుంటున్న ధూమపాన వ్యసనం మనుషులను అకాల మృత్యువువైపు నడిపిస్తుంది . ప్రాణాంతక వ్యసనాలలో అగ్రస్థానంలో ఉన్నది పొగాకు. ప్రతి సంవత్సరం మే 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కేవలం ఒక క్యాలెండర్ తేది కాదు ఇది మానవాళిని పట్టి పీడుస్తున్న మహమ్మారిపై యుద్ధ ప్రకటన. "ఈ సంవత్సరం ప్రాధాన్యత నికోటిన్ ఆకర్షణను బట్టబయలు చేయడం నీకోటీన్ మరియు పొగాకు వ్యసనాన్ని అడ్డుకోవడం" అనే నినాదంతో ముందుకు వస్తుంది. సాంప్రదాయ సిగరెట్లు బీడీలతో పాటు నేడు మార్కెట్లోకి వస్తున్న ఈ సిగరెట్లు ప్లేవర్స్ నికోటిన్ పౌచులు యువతను ఫ్యాషన్ పేరుతో తప్పుతోవ పట్టిస్తున్నాయి. హానికరమైన ధూమపానం నుండి యువతను రక్షించడం ఈ రోజు ఉద్దేశం.



పొగాకు వినియోగం .. గ్లోబల్ యూత్ టొబాకో సర్వే4 దేశవ్యాప్తంగా 13_ 15 ఏళ్ల వయసు బడిపిల్లల్లో 8.5 శాతం మంది పొగాకు వాడుతున్నట్లు కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖ చేపట్టిన గ్లోబల్ యూత్ టొబాకో సర్వే4 లో తేలింది. మగ పిల్లల్లో 9.6 శాతం ఆడపిల్లల్లో 7.4 శాతం మంది పొగాకు ఉత్పత్తుల వాడుతున్నారు 29.5 శాతం మంది విద్యార్థులు పరోక్ష ధూమ పాన ప్రభావానికి లోనై పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొం టున్నారని గణాంకాలు తెలియచేస్తు ప్రాంతక వ్యాధులతో మరణిస్తున్నారని వైద్య ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రాణాంతక మరణాలను అరికట్టడం. యువత పొగాకు బారిన పడకుండా రక్షించడం. పొగాకు రహిత సమాజ స్థాపనకు ప్రభుత్వాలు కృషి చేయడం. ప్రపంచపొగాకు వ్యతిరేక దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం

ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు

ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం ప్రతిఏటా ప్రపంచ వ్యాప్తంగా 80 లక్షల మంది పైగా పొగాకువాడకం వల్ల మరణిస్తున్నారు. భారత దేశంలో15 ఏళ్లకు పై బడిన వయసు వారిలో 24.34 కోట్ల మంది పొగాకు వినియోగిస్తున్నారు. పురుషులు 19.41 కోట్లు మంది మహిళలు 4.93 కోట్లు మంది ఉన్నారు.10.2 కోట్ల మంది ధూమపానం చేస్తున్నారు. పొగతాగే వారిలో పురుషులు 9.3 కో ట్లు ఉండగా స్త్రీలు 72 లక్షలమంది ఉన్నారు.

పొగాకు గుట్కా వినియోగం మరణాలు

సిగరెట్లు బీడీలు గుట్కా లాంటి పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రతిఏటా ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది క్యాన్సర్ గుండె జబ్బులు మరియు ఇతరులు వదిలిన పొగ పీల్చడం వల్ల దాదాపు 12 లక్షల మంది అమాయకులు మృత్యువాత పడుతున్నారు. భారత దేశంలో క్యాన్సర్ మరణాల్లో దాదాపు 50 శాతం పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయని వైద్య ఆరోగ్య సర్వేలు తెలుపుతున్నాయి. శరీరాన్ని గుళ్ళ చేసే నిశ్శబ్ద శత్రువు పొగాకు పొగాకులో ఉండే నికోటిన్‌అనే రసాయనం మనిషిని బానిసగా మారుస్తుంది .పొగాకును నమలడం వల్ల శరీరంలో కలిగే నష్టాలు అపారం. నికోటిన్ వదిలే రసాయనం వల్ల నష్టాలు చాలా ఉన్నాయి . నీకోటిన్ వినియోగం వల్ల పలు ఆర్థిక సామాజిక విపత్తు లు సంభవించే ప్రమాదాలు ఉన్నాయని సామాజిక ఆర్థిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచంలో పొగ తాగే వారి సంఖ్య

డబ్ల్యూ హెచ్ ఓ నివేదిక ప్రకారం ప్రపంచంలో పొగతాగే వారి సంఖ్య 2000 సంవత్సరంలో 135 కోట్లు ఉండగా 2024 నాటికి 120 కోట్లకు తగ్గింది.

ఈ సిగరెట్ల వాడకం ప్రజారోగ్యానికి పొగ

డబ్ల్యూ హెచ్ ఓ ఈ సిగరెట్ల వినియోగం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. నికోటిన్ ఉత్పత్తులను పెంచుకోవడానికి వ్యాపార సంస్థలు ఈ సిగరెట్ వ్యాప్తిని పెంచుతున్నాయి. సాధారణ సిగరెట్ తో పోలిస్తే ఈ సిగరెట్ 4 రెట్లు ఎక్కువ ప్రమాదకరమని పలు సర్వేల్లో తేలింది .ఈ సిగరెట్ల వినియోగాన్ని ప్రభుత్వాలు కట్టుదిట్టం చేయలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ సిగరెట్లు ఆన్లైన్లో వివిధ రూపాల్లో విచ్చలవిడిగా లభిస్తూ ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. పిల్లలు యువకులు మొదటి సరదాగా ఈ సిగరెట్ వాడకానికి అలవాటుపడుతున్నారని పలు సర్వేలు పేర్కొంటున్నాయి. అనేక వైద్య ఆరోగ్య అంచనాల ప్రకారం ప్రతి పది మందిలో తొమ్మిది మంది 18 ఏళ్లలోపు వయసువారే ఉన్నారని తేలింది .చాలామంది పిల్లలు 11 ఏళ్ల వయసులోనే పొగాకు ఉత్పత్తుల ను వివిధ రూపాల్లో వినియోగిస్తున్నారని తేలింది.

వ్యాపార సంస్థలు లాభాలు

వ్యాపార సంస్థలు తమ పొగాకు ఉత్పత్తులను అమ్ముకోవడానికి వివిధ ఆకర్షణీయమైన ప్రకటనల ద్వారా అమాయకులైన పిల్లలు యువతను ఆకర్షిస్తున్నాయి.

మానవ వనరుల కొరత.. ఈ సిగరెట్ వేప్ పెన్ ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా నికోటిన్ మత్తు కలిగించే ఇతర రసాయనాలను పీల్చే సంస్కృతి బడి పిల్లలో పెరిగిపోతుంది. దేశ భవిష్యత్తును కాపాడే భావి పౌరుల ఆరోగ్యం దెబ్బతింటుంది. బాలలు యువత ధూమపానం 'గుట్కా వినియోగం నుంచి దూరంగా ఉంచాలి. లేనిచో దేశాభివృద్ధికి దోహదపడే మానవ వనరుల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది.

సిగరెట్ల ఉత్పత్తుల నిషేధ చట్టాలను అమలు చేయాలి

- డబ్ల్యూ హెచ్ ఓ హెచ్చరికలను ప్రపంచ సభ్య దేశాల ప్రభుత్వాలు తుచ తప్పకుండా అమలు చేయాలి.
- ప్రభుత్వంఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం సిగరెట్ల ఉత్పత్తుల నిషేధచట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలి.
- బస్టాండ్లు 'రైల్వే స్టేషన్లు 'సినిమా థియేటర్లు వ్యాపార సముదా యాలలో బహిరంగ ప్రదేశాలలో పొగాకు సంబంధిత ఉత్పత్తుల విక్రయాలను ప్రకటనలను నిషేధించాలి
- విద్యాసంస్థల చుట్టూ వంద గజాల పరిధిలో ఉన్న దుకాణాల్లో షాపుల్లో పొగాకు సిగరెట్ అమ్మరాదు.పొగాకు ఉత్పత్తుల విక్రయాలను నిర్వహించే దుకాణాలు సంస్థల మీద చర్యలు చేపట్టాలి
- పిల్లలకు మైనర్లకు సిగరెట్లు గుట్కాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వం 2019లో తీసుకొచ్చిన ఈ సిగరెట్ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలి
- పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రభుత్వం ప్రచారం చేయాలి
- విద్యాసంస్థల్లో సదస్సులు నిర్వహించాలి
- పాఠశాలలో కళాశాలలో పొగాకు వినియోగం వల్ల కలిగే నష్టాల మీద సదస్సులు సమావేశాలు నిర్వహించాలి. కౌన్సిలింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలి
- బహిరంగ ప్రదేశాలతో ధూమపానం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి.

పాగాకు వల్ల కలిగే నష్టాలు ఆరోగ్య సమస్యలు

పొగతాగడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు ఆర్థిక నష్టాల గురించి యువత కు కౌన్సిలింగ్ ఇవ్వాలి. హెల్ప్ లైన్ కేంద్రాలు అందుబాటులో ఉంచాలి. ఆరోగ్యమే మహాభాగ్యం ధూమపానం నుండి మనల్ని మనం రక్షించుకోవాలి. సమాజాన్ని రక్షించాలి. ఇది సామాజిక బాధ్యత కేవలం పొగాకు నిషేధం పొగతాగడం ఒక్కరోజు నినాదాలకే పరిమితం కాకూడదు . పొగ తాగడం శాశ్వతంగా తగ్గించాలి. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం రోజున పొగతాగమని పొగ వద్దు ఆరోగ్యం ముద్దు అని ప్రతిజ్ఞ చేయాలి. ప్రభుత్వం పౌరసమాజం స్వచ్ఛంద సంస్థలు పొగాకు రహిత సమాజ స్థాపనకు ఉద్యమించాలి.



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం
9440245771



జాతీయం-అంతర్జాతీయం



అమల్లోకి దక్షిణ కోస్తా రైల్వే జోన్..!





ఏపీ విభజన చట్టంలో కీలక హామీ అయిన విశాఖ రైల్వే జోన్ (South Coast Railway Zone) అమల్లోకి వచ్చేసింది. జూన్ 1 న దీన్ని ప్రారంభిస్తామని ఇప్పటికే కేంద్రం ప్రకటించింది.

దీంతో కొత్త జోన్ ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారు. దీని ఏర్పాటుతో దేశంలో రైల్వే జోన్ల సంఖ్య 18కి పెరగనుంది. మే 4న కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా దీన్ని అధికారికంగా ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుతో జరిగే మార్పులు ఓసారి చూద్దాం..

కొత్తగా ఏర్పడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ లో మొత్తం నాలుగు డివిజన్లు ఉంటాయి. ఇవన్నీ దక్షిణ మధ్య రైల్వే నుంచి కలిసిన విజయవాడ, గుంటూరు, గుంతకల్ తో పాటు కొత్తగా సృష్టించిన విశాఖపట్నం డివిజన్. దక్షిణ కోస్తా రైల్వే జోన్ 3,532 కిలోమీటర్ల రైల్వే నెట్‌వర్క్‌ను కలిగి ఉంటుంది. దీని పరిధిలో మొత్తం 385 రైల్వే స్టేషన్లు ఉంటాయి. విశాఖపట్నం డివిజన్‌ను, పూర్వపు తూర్పు తీర రైల్వేలోని వాల్తేర్ డివిజన్‌లో ఒక భాగంగా పునర్వ్యవస్థీకరించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ శాశ్వత ప్రధాన కార్యాలయాన్ని విశాఖపట్నంలోని ముడసర్లోవలో నిర్మించాలని ప్రణాళిక చేశారు. ప్రతిపాదిత భవనం 12 అంతస్తుల నిర్మాణం. దీని అంచనా వ్యయం ₹183 కోట్లు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జనవరి 8న ఈ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. శాశ్వత భవనం పూర్తయ్యే వరకు.. ఈ జోన్ నిరిపురంలోని విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీకి చెందిన 'ది డెక్' భవనం నుండి పని చేస్తుంది.

దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు తర్వాత భారతీయ రైల్వే మే 27న కొత్త 18సక్షత్రాల లోగోను ఆవిష్కరించింది. ఈ లోగో కొత్త రైల్వే జోన్ చేరికకు అనుగుణంగా ఉంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే పరిపాలన కోసం నాలుగు డివిజన్‌లు ఒకే జోన్ పరిధిలోకి వచ్చాయి. దీంతో పాలనలో ఇబ్బందులు కూడా లేకుండా సాఫీగా సాగనుంది. కొత్త రైల్వే జోన్ ఏర్పాటుతో విశాఖవిజయవాడ బుల్లెట్ ట్రైన్ తో పాటు పలు కొత్త రైళ్లు కూడా అందుబాటులోకి రాబోతున్నాయి. దీంతో విశాఖ వాసులకు ప్రయాణ ఇబ్బందులు గణనీయంగా తొలగిపోనున్నాయి.

ఫిన్‌టెక్ రంగంలోకి ఎంట్రీ?

దేశంలో అతిపెద్ద జీవిత బీమా సంస్థ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా డిజిటల్ ఆర్థిక సేవల రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. వేగంగా మారుతున్న వినియోగదారుల అవసరాలు, డిజిటల్ చెల్లింపుల పెరుగుతున్న వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని, ఫైనాన్షియల్ టెక్నాలజీ (ఫిన్‌టెక్) రంగంలో ప్రవేశించే అవకాశాలను సంస్థ పరిశీలిస్తోంది. ఇప్పటికే మార్కెట్లో PhonePe, Paytm, Google Pay వంటి సంస్థలు ఆధిపత్యం చెలాయిస్తున్న నేపథ్యంలో, ఎల్ఐసీ కూడా ఈ రంగంలో తన ముద్ర వేయాలని యోచిస్తోంది. వ్యూహాత్మక పెట్టుబడులు లేదా కొత్త సంస్థ ఎల్ఐసీ సీఈఓ, ఎండీ R. దొరైస్వామి తెలిపిన వివరాల ప్రకారం, ఫిన్‌టెక్ రంగంలోకి ప్రవేశించేందుకు సంస్థ రెండు మార్గాలను పరిశీలిస్తోంది. ఒకటి ఇప్పటికే ఉన్న ఫిన్‌టెక్ సంస్థల్లో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టడం, మరొకటి పూర్తిగా కొత్త కంపెనీని ఏర్పాటు చేయడం.

ఇరాన్‌పై మళ్లీ భీకర దాడులు?

ఇరాన్‌పై మళ్లీ భీకర దాడులు?



టెహ్రాన్: ఇరాన్ పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరిని చూస్తుంటే యుద్ధం మరింత తీవ్రతరం అవుతుందని అర్థమవుతోందని విశ్లేషకులు అంటున్నారు. అమెరికాఇరాన్ చర్చల్లో ప్రతికూలత కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్‌పై సైనిక దాడులు మళ్లీ ప్రారంభించేందుకు అమెరికా సిద్ధంగా ఉందని చెబుతున్నారు. అదే సమయంలో, ట్రంప్ ఇరాన్‌పై మరింత కఠిన వైఖరి అవలంబిస్తూ కొత్త షరతులు పెడుతున్నట్టు పలు అంతర్జాతీయ కథనాలు పేర్కొన్నాయి. చర్చలు విఫలమైతే మరింత తీవ్రమైన దాడులు జరిగే అవకాశం ఉంటుందని కూడా ట్రంప్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌అమెరికా యుద్ధం మళ్లీ పూర్తి స్థాయిలో, మరింత భీకరంగా ప్రారంభమయ్యే హారమాదం ఉందని యూఎస్ సైన్యానికి చెందిన కల్నల్ (రిటైర్డ్), రచయిత, రక్షణ వ్యవహారాల విశ్లేషకుడు డగ్లస్ అబోట్ మాక్‌గ్రెగర్ తెలిపారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో మాక్‌గ్రెగర్ మాట్లాడుతూ.. ''అమెరికన్లలో ట్రంప్‌కి మద్దతు ఇచ్చే వాళ్లు తగ్గిపోతున్నారు. ఒకప్పుడు ప్రజాదరణ ఓట్లలో మూడో వంతు ఉన్నా, ఇప్పుడు అంతకంటే చాలా తక్కువగా ఉంది. అది సుమారు 20 శాతం స్థాయికి పడిపోయి ఉండొచ్చు. ప్రస్తుతం చాలా మంది అమెరికన్లు పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో (ఇరాన్, గల్ఫ్ దేశాలు, చమురు రవాణా మార్గాలు) జరుగుతున్న ఘర్షణలు, సైనిక చర్యలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఎందుకంటే వాటి ప్రభావం ఇంకా వారి రోజువారీ జీవితంలో నేరుగా కనిపించడం లేదు. కానీ, అమెరికా చర్యల వల్ల చమురు సరఫరా దెబ్బతింటే, పెట్రోలు ధరలు పెరిగితే, ఇంధన కొరత వస్తే, ఆర్థిక సమస్యలు తలెత్తితే వాటి ప్రభావం అమెరికా ప్రజల జీవితాలపై నేరుగా పడుతుంది. అలాంటి పరిస్థితి వచ్చినప్పుడు, ఇప్పటివరకు ఆసక్తి చూపని అమెరికన్లు కూడా "పర్షియన్ గల్ఫ్‌లో ఏమి జరుగుతోంది?" అని గమనించడం ప్రారంభిస్తారు. చమురు, సహజ వాయు రంగాలకు చెందిన ప్రముఖులు స్పష్టంగా చెప్పారు.. ఎక్సాన్ సంస్థ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు అయినా, ఇతర చమురు, ఆర్థిక విశ్లేషకులు అయినా ఒకే విషయం చెబుతున్నారు. మరో 3 నుంచి 8 వారాల్లో వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు పూర్తిగా ఖాళీ అవుతాయని, అమెరికా తీవ్రమైన ఇబ్బందుల్లో పడుతుందని హెచ్చరిస్తున్నారు. ఉదాహరణకు, కాలిఫోర్నియా పర్షియన్ గల్ఫ్ నుంచి వచ్చే చమురు దిగుమతులపై చాలా ఆధారపడుతుందనే విషయాన్ని ఎవరూ అధ్యక్షుడు ట్రంప్‌కు చెప్పలేదు. ఇప్పుడు ఆ విషయాలన్నీ వెలుగులోకి వచ్చాయి. ట్రంప్ అకస్మాత్తుగా యుద్ధం లేదా సైనిక చర్యలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించినా, సాధారణ అమెరికన్లలో ఎక్కువ మంది దానిని వ్యతిరేకించరు. అధిక శాతం మంది అమెరికన్లు దానిని బల హీనతగా చూడరు. యుద్ధం ముగిస్తే స్వాగతిస్తారు'' అని తెలిపారు.

ఇజ్రాయెల్ ఊరుకోదు

ఒకవేళ యుద్ధం ఆగితే అమెరికా స్వాగతించినా, ఇజ్రాయెల్ అలా చేయదని డగ్లస్ అబోట్ మాక్‌గ్రెగర్ తెలిపారు. ''అమెరికాలోని ఇజ్రాయెల్ అనుకూల వర్గాలు, భారీ సంపద కలిగిన వ్యక్తులు అధ్యక్షుడికి, 'మీరు ఇలా చేస్తే మేము ఇక మీకు మద్దతు ఇవ్వము. మాకు రక్షణ లేకపోతే, మీపై రాజకీయ దాడులు మొదలవుతాయి. కాపిటల్ హిల్‌లో మీ ప్రత్యర్థులు మీపై విరుచుకుపడతారు. ప్రస్తుతం వారికి, మీకు మధ్య నిలబడి ఉన్నది మేమే. మేము మీకు మద్దతు ఇస్తున్నాం. మాధ్యమాలపై మా ప్రభావం ఉంది. ఆర్థిక వ్యవస్థపై మా ప్రభావం ఉంది. రాజకీయ శక్తి కావాలనుకునేవారికి ఇవి అత్యంత ప్రభావవంతమైన అంశాలు. కాబట్టి మీరు ఏమి చేస్తారు?' అని వారు అడుగుతారు. ప్రస్తుతం నెతన్యాహూతో అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడి, మనం చేయగలిగేది ఇదేనని చెప్పే ప్రయత్నం చేస్తున్నారని నేను భావిస్తున్నాను. నెతన్యాహూను ఒప్పించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. కానీ నెతన్యాహూ లెక్కలు ట్రంప్ లెక్కలకు పూర్తిగా భిన్నం.


ట్రంప్‌నకు యుద్ధ తీవ్రతను తగ్గించడం లేదా ముగించడం రాజకీయంగా ప్రయోజనకరంగా అనిపించవచ్చు. కానీ, నెతన్యాహూ మాత్రం ప్రస్తుతం అమెరికా ప్రభుత్వం, విదేశాంగ విధానం, మధ్యప్రాచ్య వ్యవహారాలపై ఇజ్రాయెల్‌కు గణనీయమైన ప్రభావం ఉందని భావిస్తున్నారు. అందువల్ల, యుద్ధం ఆగిపోతే లేదా ఉద్రిక్తతలు తగ్గిపోతే ఆ ప్రభావం తగ్గే అవకాశం ఉంది. అందుకే ఇంత ప్రభావం ఉన్న సమయంలో నెతన్యాహూ ఎందుకు వెనక్కి తగ్గుతారు?

నెతన్యాహూ కేవలం తాత్కాలిక కాల్పుల విరమణ లేదా పరిమిత సైనిక చర్యతో సంతృప్తి చెందరు. ఇరాన్ సైనిక, రాజకీయ శక్తిని తీవ్రంగా బలహీనపరచే వరకు ఒత్తిడి కొనసాగించాలని నెతన్యాహూ కోరుకుంటున్నారు. అంతేకాక, ఈ ప్రాంతంలోని ఇతర దేశాలు లేదా సంస్థలకు కూడా ఒక బలమైన హెచ్చరిక పంపాలనుకుంటున్నారు. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నిలబడితే లేదా దాని భద్రతకు ముప్పుగా మారితే, తీవ్రమైన సైనిక పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనే హెచ్చరికను అందరికీ ఇవ్వాలని నెతన్యాహూ కోరుకుంటున్నారు''అని తెలిపారు.

ఇరాన్ వార్ లో చైనా ? అమెరికా ఎఫ్ 15 ఫైటర్ జెట్ కూల్చివేత..!

మూడు నెలల క్రితం ప్రారంభమైన ఇరాన్ వార్ ఇప్పటికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా కొనసాగుతూనే ఉంది. పైకి కాల్పుల విరమణ అని చెప్తున్నా.. అమెరికా దాడులు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. అయితే తాజాగా చోటు చేసుకున్న ఓ పరిణామం మాత్రం అంతర్జాతీయంగా కలకలం రేపింది. అదే ఇరాన్ లో చైనా క్షిపణితో కూలిన అమెరికా యుద్ధ విమానం ఎఫ్ 15 (US F15 Fighter Jet). ఇది నేరుగా చైనా చేసిన దాడే అని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. గత నెలలో నైరుతి ఇరాన్ గగనతలంలో కూలిపోయిన యూఎస్ ఎఫ్15 యుద్ధ విమానాన్ని చైనాలో తయారైన భుజంపై నుండి ప్రయోగించే క్షిపణి ఢీకొట్టి ఉండవచ్చని తాజా నివేదిక పేర్కొంది. ఫిబ్రవరి 28న మొదలైన ఈ యుద్ధ సమయంలో చైనా ఇరాన్‌కు అదనపు సైనిక సహాయం, స్టెల్త్ ఎయిర్‌క్రాఫ్ట్ టెక్నాలజీ, సుదూర రాడార్ వ్యవస్థలు అందించిందని ఎన్‌బీసీ న్యూస్ తెలిపింది. ఈ పరికరాలు అమెరికా ఎఫ్15ఈ స్ట్రైక్ ఈగిల్ వంటి అధునాతన యుద్ధ విమానాలను ట్రాక్ చేసే ఇరాన్ సామర్థ్యాన్ని మెరుగుపరిచి ఉండవచ్చని అమెరికా అధికారులు చెప్తున్నారు. ఈ ఘటన జరిగిన రోజు.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తమ ఎఫ్ 15 జెట్‌ను మ్యాన్‌పాడ్స్ అనే భుజంపై నుండి ప్రయోగించే క్షిపణి ఢీకొట్టిందని చెప్పారు. ఇవి 7 అడుగుల పొడవు, 40 పౌండ్ల బరువున్న పోర్టబుల్ క్షిపణులు. ఈ ప్రమాదం తర్వాత సిబ్బందిని గుర్తించడానికి 36 గంటల గాలింపు చేపట్టారు. ఏప్రిల్‌లో అమెరికా జెట్ కూలిపోయిన విధానంపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. దశాబ్దాలలో తొలిసారిగా అమెరికా యుద్ధ విమానం శత్రువుల దాడిలో కూలిపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ జెట్‌లో ఇద్దరు సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. పైలట్‌ను ఏడు గంటల్లో రక్షించారు. రెండవ సిబ్బంది, ఒక వెపన్స్ సిస్టమ్స్ ఆఫీసర్, జాగ్రోస్ పర్వతాల్లో దాక్కుని రెండు రోజుల తర్వాత బయటపడ్డారు.

సైబర్ మోసగాళ్లకు ఇక మొండిచేయే..



సైబర్ మోసగాళ్లకు ఇక మొండిచేయే.. భయపెడుతోన్న కొత్త ఫీచర్.. మన అకౌంట్స్ అన్నీ సేఫ్..!

డిజిటల్ యుగంలో రెక్కాడితే గాని డొక్కాడని సామాన్యుల నుంచి రిటైర్డ్ ఉద్యోగుల వరకు అందరినీ సైబర్ నేరగాళ్లు నిలువునా ముంచుతున్నారు. భయాందోళనలకు గురిచేసి నిమిషాల్లో అకౌంట్లు ఖాళీ చేస్తున్న కేటుగాళ్లకు చెక్ పెట్టేందుకు బ్యాంకింగ్ రంగం ఇప్పుడు ఒక సరికొత్త బ్రహ్మాస్త్రాన్ని సంధించింది. అదే 'డ్యూయల్ ఓటీపీ' విధానం.అమాయకులను బలితీసుకుంటున్న 'డిజిటల్ అరెస్ట్' దందా.. ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్లు సరికొత్త పంథా ఎంచుకున్నారు. ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వృద్ధులను, అమాయక గృహిణులను, పిల్లలను టార్గెట్ చేస్తున్నారు. "మీ పేరు మీద డ్రగ్స్ పార్సిల్ వచ్చింది.. సీబిఐ అధికారులు మిమ్మల్ని గమనిస్తున్నారు" అంటూ ఫోన్లలో భయపెడుతున్న సంగతి తెలిసిందే. దీనిని 'డిజిటల్ అరెస్ట్' అని పిలుస్తున్నారు. ఈ భయాందోళనల్లో బాధితులు తమకు తెలియకుండానే బ్యాంక్ రహస్యాలను, ఓటీపీలను సైబర్ దొంగలకు చెప్పేసి జీవితకాల సంపాదనను ఒక్క క్షణంలో పోగొట్టుకుంటున్నారు. అయితే, ఇలాంటి మోసాలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేసేందుకే ఈ సరికొత్త భద్రతా వలయం రూపుదిద్దుకుంది.

ఇండియాలో ఫుట్‌బాల్ క్రేజ్.. కానీ ప్రసారాలపై పైసల పంచాయితీ!



ఫిఫా ప్రపంచకప్ మరో కొన్ని రోజుల్లో ప్రారంభం కానున్నా.. ఇండియాలోని కోట్లాది మంది ఫుట్‌బాల్ ఫ్యాన్స్ ఈ మ్యాచ్‌లను టీవీల్లో ఎక్కడ చూడాలో తెలియక తీవ్ర గందరగోళంలో పడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఫుట్‌బాల్ క్రేజ్ ఎలా ఉన్నా.. భారత్‌లో మాత్రం ఈ మెగా టోర్నీకి ఒక ప్రత్యేకమైన ఆదరణ ఉంటుంది. మన దేశ జట్టు ఈ టోర్నీలో ఆడకపోయినప్పటికీ.. కేరళ, కోల్‌కతా వంటి ప్రాంతాలు బ్రెజిల్, అర్జెంటీనా జెండాలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంటాయి. సాధారణంగా క్లబ్ ఫుట్‌బాల్ చూడని వారు సైతం మెస్సి, రొనాల్డో, ఎంబాపే లాంటి స్టార్ల కోసం అర్ధరాత్రి 3 గంటల వరకు మేల్కొని మరీ మ్యాచ్‌లు చూస్తుంటారు. అయితే జూన్ 11 నుంచి టోర్నమెంట్ ప్రారంభం కానున్నా.. ఇప్పటివరకు అధికారిక బ్రాడ్‌కాస్టర్ (ప్రసార హక్కులు) ఎవరో ఖరారు కాకపోవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ఈ గందరగోళానికి ప్రధాన కారణం ఫిఫా ఆశించిన భారీ ధర, భారతీయ ఛానెల్స్ చెల్లించడానికి సిద్ధంగా ఉన్న ఆర్థిక వనరుల మధ్య ఉన్న వ్యత్యాసమే. భారత్‌లో 2026, 2030 ప్రపంచకప్‌ల ప్యాకేజీ కోసం ఫిఫా మొదట దాదాపు 100 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 830 కోట్లు) ఆశించింది. కానీ, కాలక్రమేణా మార్కెట్ పరిస్థితులను బట్టి ఆ విలువను 35 మిలియన్ డాలర్లకు తగ్గించాల్సి వచ్చింది. జియోస్టార్ ఇచ్చిన 20 మిలియన్ డాలర్ల ఆఫర్‌ను ఫిఫా తిరస్కరించగా.. సోనీ గ్రూప్ అసలు అధికారికంగా బిడ్‌ను దాఖలు చేయనే లేదు. చివరకు అందుతున్న సమాచారం ప్రకారం.. ప్రసిద్ధ నెట్‌వర్క్ 'జీ' దాదాపు 30 నుండి 35 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 250290 కోట్లు) ఒప్పందంతో ఈ హక్కులను దక్కించుకోవడానికి నిశ్చయించుకుంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

ఫిఫా ప్రపంచకప్ మరో కొన్ని రోజుల్లో ప్రారంభం కానున్నా.. ఇండియాలోని కోట్లాది మంది ఫుట్‌బాల్ ఫ్యాన్స్ ఈ మ్యాచ్‌లను టీవీల్లో ఎక్కడ చూడాలో తెలియక తీవ్ర గందరగోళంలో పడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఫుట్‌బాల్ క్రేజ్ ఎలా ఉన్నా.. భారత్‌లో మాత్రం ఈ మెగా టోర్నీకి ఒక ప్రత్యేకమైన ఆదరణ ఉంటుంది. మన దేశ జట్టు ఈ టోర్నీలో ఆడకపోయినప్పటికీ.. కేరళ, కోల్‌కతా వంటి ప్రాంతాలు బ్రెజిల్, అర్జెంటీనా జెండాలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంటాయి. సాధారణంగా క్లబ్ ఫుట్‌బాల్ చూడని వారు సైతం మెస్సి, రొనాల్డో, ఎంబాపే లాంటి స్టార్ల కోసం అర్ధరాత్రి 3 గంటల వరకు మేల్కొని మరీ మ్యాచ్‌లు చూస్తుంటారు. అయితే జూన్ 11 నుంచి టోర్నమెంట్ ప్రారంభం కానున్నా.. ఇప్పటివరకు అధికారిక బ్రాడ్‌కాస్టర్ (ప్రసార హక్కులు) ఎవరో ఖరారు కాకపోవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ఈ గందరగోళానికి ప్రధాన కారణం ఫిఫా ఆశించిన భారీ ధర, భారతీయ ఛానెల్స్ చెల్లించడానికి సిద్ధంగా ఉన్న ఆర్థిక వనరుల మధ్య ఉన్న వ్యత్యాసమే. భారత్‌లో 2026, 2030 ప్రపంచకప్‌ల ప్యాకేజీ కోసం ఫిఫా మొదట దాదాపు 100 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 830 కోట్లు) ఆశించింది. కానీ, కాలక్రమేణా మార్కెట్ పరిస్థితులను బట్టి ఆ విలువను 35 మిలియన్ డాలర్లకు తగ్గించాల్సి వచ్చింది. జియోస్టార్ ఇచ్చిన 20 మిలియన్ డాలర్ల ఆఫర్‌ను ఫిఫా తిరస్కరించగా.. సోనీ గ్రూప్ అసలు అధికారికంగా బిడ్‌ను దాఖలు చేయనే లేదు. చివరకు అందుతున్న సమాచారం ప్రకారం.. ప్రసిద్ధ నెట్‌వర్క్ 'జీ' దాదాపు 30 నుండి 35 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 250290 కోట్లు) ఒప్పందంతో ఈ హక్కులను దక్కించుకోవడానికి నిశ్చయించుకుంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

కమర్షియల్ లెక్కలు ఎలా ఉన్నా.. చివరకు భారత్‌లో ఫిఫా ప్రపంచకప్ ప్రసారాలు నిలిచిపోయే ప్రమాదం అయితే లేదు. 'జీ' నెట్‌వర్క్ తన స్పోర్ట్స్ ఛానెల్స్, జీ5 ఓటీటీ యాప్ ద్వారా బహుభాషా ఆడియోతో 104 మ్యాచ్‌లను లైవ్ ప్రసారం చేయడానికి ముంబై స్టూడియోలలో ఏర్పాట్లు కూడా ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే 100 మిలియన్ డాలర్లు పలకాల్సిన ఈ రైట్స్ కేవలం 30 మిలియన్లకే పరిమితం కావడం ఫుట్‌బాల్ మార్కెట్‌కు కొత్త బెంచ్‌మార్క్‌గా మారనుంది. భవిష్యత్తులో మిగతా ఫుట్‌బాల్ లీగ్‌ల ప్రసార హక్కుల ధరలు కూడా భారీగా తగ్గే అవకాశం ఉంది. ఏదేమైనా, వ్యాపారవేత్తలు మిలియన్ డాలర్ల కోసం బోర్డ్‌రూమ్‌లలో కొట్లాడుకుంటుంటే.. చివరకు సలిగిపోయేది మాత్రం అర్ధరాత్రి దాకా నిద్ర లేకుండా వేచి చూసే సామాన్య ఫుట్‌బాల్ అభిమానులే కావడం గమనార్హం.



వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

సమీకృత కలెక్టరేట్ పనులను
వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద
- ఓ సిటీలో కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



వరంగల్, మే 31
(వుదయం ప్రతినిధి) :

నగరంలోని 'ఓ సిటీ' (O City) ప్రాంతంలో శరవేగంగా నిర్మాణమవుతున్న జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్) పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం ఉదయం ఆకస్మికంగా సందర్శించి, పరిశీలించారు.నిర్మాణ ప్రాంతమంతా కలెక్టర్ కాలినడకన తిరిగి, పనుల ప్రగతిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె వెంట వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, సంబంధిత ప్రభుత్వ అధికారులు, కాంట్రాక్టర్లు ఉన్నారు.

ఈ సందర్శన అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ... జిల్లా ప్రజల సౌకర్యార్థం నిర్మిస్తున్న ఈ సమీకృత కార్యాలయ సముదాయ పనులను నిర్దేశిత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ ప్రాంగణం సుందరీకరణగా మారాలి: త్వరలోనే అందుబాటులోకి రానున్న ఈ నూతన కలెక్టరేట్ భవన సముదాయం చూపరులను ఆకట్టుకునేలా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యాలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, అందమైన చెట్లతో ల్యాండ్‌స్కేపింగ్ చేసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించాలని, సుందరీకరణ పనులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అన్ని మతాల ఆత్మగౌరవ రక్షణే ప్రభుత్వ ధ్యేయం

ఖమ్మం వుదయం బ్యూరో
కూసుమంచి, మే-31:

మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ,అభివృద్ధి పనులకు రూ.3 కోట్ల 30 లక్షల 50 వేల వ్యయంతో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు దేవుళ్లు, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నాయని, అయితే ప్రజా ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా పనిచేస్తోందన్నారు.ప్రతి మతం యొక్క ఆత్మ గౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అవసరమైన సహకారం అందిస్తున్నామని చెప్పారు. ఇటీవల



సమ్మక్క సారలమ్మ జాతరను అత్యంత ఘనంగా నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందన్నారు.

గత ప్రభుత్వం భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి వంద కోట్లు ఇస్తామని ప్రకటించినప్పటికీ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి 350 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారని, మరో వారం నుంచి పది రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.గోదావరి పుష్కరాల నాటికి యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భద్రాచలం ఆలయ పరిసర ప్రాంతాల్లో భూసేకరణ కోసం ఇప్పటికే 68 కోట్లు వ్యయం చేసినట్లు చెప్పారు.బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి ప్రాంతాలు అన్ని దేవాలయాలు అభివృద్ధికి మొత్తం వెయ్యి కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. అందులో భాగంగానే గణపేశ్వరాలయం అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల అభివృద్ధికి కూడా ప్రజా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ గణపేశ్వరాలయం ప్రాంత ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఆధ్యాత్మిక క్షేత్రమని అన్నారు. 3 కోట్ల 30 లక్షల వ్యయంతో చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధితో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందడంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి కూడా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో ర హదారులు, విద్య, దేవాలయాలు, ఆసుపత్రులు తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల సమ్మక్కసారలమ్మ జాతర అభివృద్ధి పనులను స్వల్ప వ్యవధిలోనే విజయవంతంగా పూర్తి చేసినట్లుగానే, గణపేశ్వరాలయం అభివృద్ధి పనులను కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనుల అమలును నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, డీఈ,

ఏఈలు, డీపీఓ రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సర్పంచులు, అర్చకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



యూరియా యాప్‌ను రద్దు చేయాలి

నల్గొండ,మే 31
(వుదయం ప్రతినిధి) :

రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని, యూరియా యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది.నల్గొండలోని దొడ్డి కొమురయ్య భవనంలో శనివారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వీరే పల్లి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన తర్వాత కూడా 45 నుంచి 60 రోజుల వరకు వేచి చూడాల్సి వస్తోందని, అనంతరం తరుగులు, తాలు పేరుతో మిల్లర్లు, ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి సమయం దగ్గరపడుతున్నప్పటికీ రైతులకు ఎరువులు, విత్తనాలు తగినంతగా అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. రైతు సంక్షేమం పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాట్లాడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. . గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు, నిరక్షరాస్యత కారణంగా అనేక మంది రైతులు యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వం వెంటనే యూరియా యాప్, కిసాన్ యాప్‌లను రద్దు చేసి రైతులకు నేరుగా ఎరువులు,

విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చకపోతే రైతాంగంతో కలిసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మహిళా రైతు కన్వీనర్ కందాల ప్రమీలతో పాటు జిల్లా నాయకులు బండ శ్రీశైలం, రాగిరెడ్డి మంగారెడ్డి, నన్నూరు వెంకటరమణారెడ్డి, చాపల మారయ్య, దేవిరెడ్డి అశోక్ రెడ్డి, నల్వరాజు సైదులు, సాగర్ల మల్లేష్, దొంగరి వెంకన్న, పెంజర్ల కృష్ణ, పెంజర్ల లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, మే 31(వుదయం ప్రతినిధి) :

జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 27,141 మంది రైతుల నుంచి 1,67,976.430 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, అందులో 1,60,544.830 మెట్రిక్ టన్నులను ఇప్పటికే మిల్లులకు తరలించామని తెలిపారు. 26,097 మంది రైతుల ఖాతాల్లో రూ.312 కోట్లు జమ చేశామని పేర్కొన్నారు. లారీల అన్‌లోడింగ్, రైస్ మిల్లులు, గోదాముల వద్ద నిలిచిపోయిన



లారీలను వెంటనే అన్‌లోడ్ చేసి, తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపాలి. ధాన్యం రవాణా కోసం అదనంగా 50 ట్రాక్టర్లను అందుబాటులోకి తేవాలి.మిల్లులు, గోదాములకు రవాణా అయ్యే ధాన్యంలో 80 శాతం ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు, 20 శాతం గుర్తించిన గోదాములకు తరలించేలా డీఎం సీఎస్, డీసీఎస్ఓ, డిప్యూటీ తహసీల్దార్లు సమన్వయంతో చర్యలు తీసుకోవాలి.కేంద్రాల పర్యవేక్షణ: జఫర్‌గఢ్, చిల్పూర్ మండలాల్లో కొనుగోళ్లు ముగింపు దశకు చేరినందున, తహసీల్దార్లు రవాణా ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షించాలి. కొనుగోలు కేంద్రాల్లో కాంటాలను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలి. లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని, అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో భాస్కర్, పౌరసరఫరాల సంస్థ డీఎం హతిరామ్,
జిల్లా మార్కెటింగ్ అధికారి రామకృష్ణ, డీసీఎస్ఓ సురేష్ రెడ్డి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

జిల్లా కలెక్టర్ అంకిత్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
మే 31 (వుదయం ప్రతినిధి)

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

నకిలీ పత్తి విత్తనాల విక్రయంపై పోలీసుల మెరుపు దాడి

మహబూబాబాద్ జిల్లా మే 31
వుదయం జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం టీక్యా తండాలో నకిలీ పత్తి విత్తనాల విక్రయం జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తొర్రూర్ పోలీసులు, సీసీఎస్ బృందం సంయుక్తంగా ప్రత్యేక దాడి నిర్వహించారు. ఈ దాడిలో 28 కేజీల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల ప్రాథమిక విచారణలో టీక్యా తండాకు చెందిన జాటోత్ వెంకన్న నకిలీ పత్తి విత్తనాలను రైతులకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అలాగే అతనికి అతని అల్లుడు బర్మావత్ సోమన్న నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్నట్లు వెల్లడైంది. నకిలీ విత్తనాల విక్రయం ద్వారా అమాయక రైతులను మోసం చేస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు తేలడంతో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.వ్యవసాయ సీజన్ ప్రారంభమైన



నేపథ్యంలో రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల ముఠాలపై ప్రత్యేక నిఘా ఉంచామని పోలీసులు పేర్కొన్నారు.

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతర తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు .ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన తొర్రూర్ సీఐ, సీసీఎస్ సీఐతో పాటు పోలీసు సిబ్బందిని తొర్రూర్ డీఎస్పీ అభినందించారు.రైతులు విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ప్రభుత్వ అనుమతి పొందిన విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలని,
అనుమానాస్పదంగా కనిపించే విత్తనాల విక్రయాలపై వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

ధూమపానం, పొగాకు మహమ్మారిపై
ఉమ్మడిగా పోరాడుదాం

- డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ. అప్పయ్య
- ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఘనంగా అవగాహన ర్యాలీ, సదస్సు
- బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే కఠిన చర్యలు — సెక్షన్ 4 ప్రకారం జరిమానాలు
- పొగాకు వినియోగంలో భారత్ ప్రపంచంలోనే రెండో స్థానం : డాక్టర్ రామక శ్రీనివాస్



హనుమకొండ, మే 31
(వుదయం జిల్లా ప్రతినిధి) :

ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్తృత చైతన్యం రావాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆదివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో అవగాహన సదస్సు, పోస్టర్ల ప్రదర్శన నిర్వహించి, అక్కడి నుండి హెడ్ పోస్ట్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎ. అప్పయ్య మాట్లాడుతూ, పార్కులు, సినిమా హాళ్లు, మార్కెట్లు వంటి బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం వల్ల వారి చుట్టూ ఉండే ఇతరుల (పాసివ్ స్మోకింగ్) ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదకరమని హెచ్చరించారు. పోలీస్ శాఖ సహకారంతో ప్రత్యేక రైడ్స్ నిర్వహించి, నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్మేవారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. సెక్షన్ 4 ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసేవారికి జరిమానా విధిస్తామన్నారు.యువతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. విద్యాసంస్థల పరిసరాల్లో 100 గజాల లోపు పొగాకు ఉత్పత్తులు అమ్మకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఎన్‌సిడి (NCD) ప్రోగ్రాం ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామని, ఎంజీఎంలో క్యాన్సర్ డే కేర్ సెంటర్ అందుబాటులో ఉందని తెలిపారు.శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రామక శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రపంచంలోనే పొగాకు వినియోగంలో మన దేశం రెండో స్థానంలో ఉండటం ఆందోళనకరమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఏటా దాదాపు 8 మిలియన్ల (80 లక్షల) మంది పొగాకు వల్ల మరణిస్తున్నారని, అవగాహన ద్వారా ఈ నివారించదగ్గ మరణాలను అడ్డుకోవచ్చని పిలుపునిచ్చారు.ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, ధూమపానం వల్ల ఊపిరితిత్తులే కాకుండా శరీరంలోని దాదాపు అన్ని అవయవాలు దెబ్బతింటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి. రాజిరెడ్డి, హెల్పింగ్ హ్యాండ్ డీఅడిక్షన్ సెంటర్ నిర్వాహకులు రాము, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ఎన్‌సిడి సోషల్ వర్కర్ నరేష్, సూపర్‌వైజర్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ హెల్త్ సెంటర్ల సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వాకర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాలికల సాధికారతకే 'స్నేహ' సమ్మర్ క్యాలెండర్

ములుగు, మే 3
1 (వుదయం ప్రతినిధి) :

జిల్లా కేంద్రంలోని మండల సమైక్య భవనంలో "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా స్నేహ సంఘాలు కిశోర బాలికల సంఘాల నాయకులకు ఆదివారం జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. 13 అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఆర్డిఓ కే. చంద్రశేఖర్, అదనపు డిఆర్డిఓ గొట్టే శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాలికల రక్షణ,పోషణ,సాధికారత, ఆరోగ్యమే లక్ష్యంగా 'స్నేహ' కార్యక్రమం పనిచేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మే 2 నుండి జూన్ 10 వరకు నిర్వహించే 'స్నేహ సమ్మర్ క్యాలెండర్' లోని 13 ముఖ్యమైన థీమ్స్‌పై అవగాహన కల్పించారు. అనీమియా (రక్తహీనత) నివారణ, బాల్యవివాహాల నిరోధం, బాలికలకు సురక్షిత గ్రామం, ప్రభుత్వ పథకాలు, సైబర్ భద్రత, స్మార్ట్‌ఫోన్ వినియోగం, కెరీర్ గైడెన్స్ మరియు 18 ఏళ్ల బాలికలకు సైకిల్ తొక్కే శిక్షణ వంటి అంశాలపై సుదీర్ఘంగా వివరించారు.శాంతిభద్రతలు, విద్యపై దిశానిర్దేశం చేశారు. డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రేమలత తమ శాఖ ద్వారా అందుతున్న సేవలను వివరించగా, జిల్లా విద్యాధికారి సిద్ధార్థ

ములుగులో కిశోర బాలికల అవగాహన సదస్సు : ఘనంగా మాక్ పార్లమెంట్, ఉత్తమ లీడర్లకు సన్మానం
ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా 'స్నేహ' సంఘాల లీడర్ల సదస్సు

రెడ్డి పదో తరగతి అనంతరం ఉన్నత చదువులకు ఉన్న కెరీర్ అవకాశాలను, నైపుణ్యాభివృద్ధిని వివరించారు. షీ టీమ్ ఎస్సై మౌనిక మాట్లాడుతూ.. బాలికలు భద్రత విషయంలో భయపడకుండా తక్షణ సహాయం కోసం హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్ ప్రతిభావంతులకు సన్మానం చేశారు.సదస్సులో భాగంగా స్నేహ సంఘాల లీడర్లు, జిల్లా అధికారుల మధ్య నిర్వహించిన 'మాక్ పార్లమెంట్' (ప్రశ్నోత్తరాల కార్యక్రమం) అందరినీ ఆకట్టుకుంది. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్నేహ సంఘాల లీడర్లను, అలాగే 'ఉల్లాస్' కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ట్రైనర్లు, వాలంటీర్లు మరియు పరీక్ష రాసిన అభ్యర్థులను డిఆర్డిఓ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు పద్మ, లీగల్ సర్వీసెస్ ప్రతినిధి మహేందర్, విమెన్ ఎంపవర్మెంట్ అధికారి రమాదేవి, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, వీఓఏలు, గ్రామ సంఘాల నాయకులు, స్నేహ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై కలెక్టర్ ఆగ్రహం
అండర్ గ్రౌండ్ పనుల పురోగతిపై ప్రత్యేక సమీక్ష

సూర్యాపేట మే: 31
(వుదయం ప్రతినిధి)

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ పనుల నిర్వహణ తీరుపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ప్రజారోగ్య శాఖ, మున్సిపల్ అధికారులు మరియు కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రజారోగ్య శాఖ ఆధ్వర్యంలో 'కె.ఎన్.ఆర్ కన్స్ట్రక్షన్ లిమిటెడ్' సంస్థ చేపడుతున్న పనుల పురోగతిని ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. పనుల



జాప్యంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తిసమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణంలో యూజీడీ పనులు అత్యంత నిర్లక్ష్యపూర్వకంగా సాగుతున్నాయని మండిపడ్డారు. పైపులైన్లు, మ్యాన్‌హోల్‌ల నిర్మాణం పూర్తయిన వెంటనే తవ్విన గోతులను పూడ్చకపోవడం ముమ్మాటికీ నిర్లక్ష్యమేనని తప్పకాల సమయంలో దెబ్బతిన్న తాగునీటి పైపులైన్లు, ఇతర ప్రజా వినియోగ సదుపాయాలను సకాలంలో పునరుద్ధరించకపోవడం వల్ల ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడాల్సి వస్తోందని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.పనుల్లో వేగం పెంచడంతో పాటు ప్రజల ఇబ్బందులను తక్షణమే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. యూజీడీ పనులు చేపట్టిన అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్ల పునరుద్ధరణకు సంబంధించి రోడ్డు వారీగా వివరాలు, ఈ సమావేశంలో నల్గొండ ప్రజారోగ్య శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, ప్రజారోగ్య శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు అనిల్ కుమార్, రమాదేవి, కేవీఆర్ కన్స్ట్రక్షన్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యపుష్కరాలను ఏటీఎంగా మార్చుకున్న ఎమ్మెల్యే

పుష్కర ఏర్పాట్లకు కేటాయించిన రూ.30కోట్లను మింగేసిండ్లు
ఆర్టీవో పెట్టిన అధికారులు జవాబు ఇవ్వడం లేదు
మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్
జయశంకర్ భూపాలపల్లి మే 31(వుదయం జిల్లా ప్రతినిధి)

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పుకునే సరస్వతీ అంత్య పుష్కరాలు ఎమ్మెల్యే ఏటీఎంగా ఉపయోగపడుతున్నాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆరోపించారు. మహదేవపూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రంలో సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శైలజ దంపతులు పుష్కర స్నానం ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. .ఆలయ ఆస్తులు ఎన్ని ఉన్నయి డబ్బులు ఎంత ఉందన్నది చెప్పకూడదని సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్‌లో ఉంది కానీ చేసిన ఖర్చు చెప్పకూడదని ఎక్కడ లేదన్నారు. ఆడిట్ లేని డబ్బును ఎక్కువగా నొక్కేయవచ్చన్నదే వారి ఆలోచన అని ఆయన అన్నారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పాటు అధిక మాసం కావడంతో హిందువులు ఈ మాసంలో పూజలు పుణ్యస్నానాలు చేయరని వారికి తెలుసునని, అయినా రూ.30కోట్లు వెచ్చించి వాటిని పూర్తిగా మింగేసినట్లుగా తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ వేసిన టెంట్లు షామియానాలు ఎండోమెంట్ నుంచే పెడుతారని, వాటికి ఆడిట్ ఉండదని అడిగినా చెప్పరన్నారు.అంత్యపుష్కరాలకు 40లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేశారని, గొప్పగా ప్రచారం చేయడంతో చిరు వ్యాపారులు పుష్కరాల్లో ఏదో



కొంత ఆదాయం పొందవచ్చని పెద్ద ఎత్తున సామగ్రిని తెచ్చి పెట్టుకున్నారని, వం,హారతీ కార్యక్రమాలు చేస్తున్నారని, అయితే ఎవరైనా విఐపీ వస్తున్నారంటే సామాన్యులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. వీఐపీలపై చూపించిన శ్రద్ధ సామాన్యులకు చూపించకపోవడం వల్ల ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని, మొదటి రోజే మంథని బస్టాండ్‌లో హైదరాబాద్‌నుంచి వచ్చిన భక్తులకు బస్‌సౌకర్యాలు లేక ఇబ్బంది పడ్డారని ఆయన గుర్తు చేశారు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నోట్లు దండుకోవడానికే కార్యక్రమాలు చేస్తున్నారని, సాయంత్రం వేళలో లైటింగ్ పెట్టి షోపుటప్‌లు చేస్తున్నారని, ఇప్పటి వరకు సరస్వతీ అమ్మవారిపై మండపం పూర్తి చేయలేదని, రోడ్లు పనులు కాలేదన్నారు.వేల కోట్లు ఇక్కడే సంపాదించుకుంటున్నారని, ఓట్లు వస్తే నోట్ల సంచుల కోసం అనేక రకాల దోపిడీలు చేస్తున్నారని ఆరోపించారు. ఆఖరుకు దేవుడి వద్ద కూడా దోచుకుంటూ కాళేశ్వరం ప్రతిష్టను దిగజార్చుతున్నారని ఆయన అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ

కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

కల్వకుంట్ల కవిత సమక్షంలో

'తెలంగాణ రక్షణ సేన'లో భారీ చేరికలు

కరీంనగర్ మే 31 (వుదయం ప్రతినిధి):



కరీంనగర్ జిల్లా శాతవాహన యునివర్సిటీ జెఏసి అధ్యక్షుడు టిఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు చెన్నమల్ల చైతన్య, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుగులోతు దివ్య, చింతకుంట మాజీ వార్డ్ సభ్యుడు గుర్రం సత్యం గౌడ్, బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు లింగంపల్లి శ్రీనివాస్ లతోపాటు పలువురు విద్యార్థి యువజన, మహిళ నాయకురాళ్ళు ఈ రోజు హైదరాబాద్ లోని కేంద్ర కార్యాలయంలో కరీంనగర్ జిల్లా బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితమ్మ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరినారు వారికి కవిత కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ అధ్యక్షురాలు శ్రీమతి కవిత మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతు డిస్కం ఏర్పాటు చేసి మిగతా రెండు డిస్కంలు ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తుందని ఉచిత విద్యుత్ తీసేసి మోటార్లకు మీటర్లు పెట్టే ప్రయత్నం ముఖ్యమంత్రి చేస్తున్నాడని. రైతులకు నష్టం చేసే రైతు డిస్కం కు ఈఆర్సీ ఎట్టి పరిస్థితుల్లో పర్మిషన్ ఇవ్వొద్దని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ పర్మిషన్ ఇస్తే సుప్రీంకోర్టుకు వెళ్లైనా సరే దాన్ని అడ్డుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో చేస్తున్న కుట్రలకు రాష్ట్ర సర్కార్ వత్తాసు పలుకుతోందని కవిత అన్నారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఉచిత విద్యా ఉచిత వైద్యం కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లాకావత్ రూప్ సింగ్, లింగంపల్లి నాగరాజు, మల్లారెడ్డి, బుడిగె పర్శారం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బండ అశోక్, కొండపాక రాకేష్ రెడ్డి సబ్బు నాగరాజు నాగునూరి రమేష్ చారి, పూజా తదితరులు పాల్గొన్నారు

హెచ్ఎల్ఓ లోపాల సవరణపై దృష్టి

- ఇందిరమ్మ ఇండ్ల మహా గృహప్రవేశాలను విజయవంతం చేయాలి
- అధికారులకు కలెక్టర్ జర్నా షా ఆదేశం

ఆదిలాబాద్ ,మే 31 (వుదయం ప్రతినిధి)



జనగణన హెచ్ఎల్ఓ డేటాలో ఉన్న లోపాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే సరిచేయాలని, ఇందిరమ్మ ఇండ్ల మహా గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులతో గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. హెచ్ఎల్ఓ డేటాలోని అసంబద్ధతలు, లోపాలను గుర్తించి సత్వరమే సవరించాలని కలెక్టర్ సూచించారు. మాస్టర్ ట్రైనర్లు, సూపర్వైజర్లు, చార్జ్ అధికారులు, వార్డు అధికారులు సమన్వయంతో పనిచేసి ఖచ్చితమైన సమాచారాన్ని సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి మహా గృహప్రవేశాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. గృహనిర్మాణ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రవంతి, జిల్లా పరిషత్ సీఈఓ రవి, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, హౌసింగ్ పీడీ శంకర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంట అవశేషాల దహనాన్ని పూర్తిగా నివారించాలి

జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

జగిత్యాల మే 31 (వుదయం ప్రతినిధి)



జగిత్యాల జిల్లాలో వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో రైతులు పంట అవశేషాలను ముఖ్యంగా వరి కొయ్యలను బహిరంగంగా కాల్చివేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు పంట అవశేషాల దహనం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు భూసారం తగ్గిపోతుందని మానవ ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ కార్బన్ ఉపయోగకర సూక్ష్మ జీవులు వానపాములు నశించి భూమి సారవంతత క్షీణిస్తుందని పేర్కొన్నారు పంట అవశేషాల దహనం కారణంగా మంటలు అదుపు తప్పి సమీపంలోని ఆయిల్ పామ్ తోటలు మామిడి తోటలు ఇతర పంట పొలాలకు వ్యాపించే ప్రమాదం ఉందని తెలిపారు దీనివల్ల రైతులు గణనీయమైన ఆర్థిక నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని పేర్కొన్నారు ముఖ్యంగా వేసవి కాలంలో పొడి వాతావరణ పరిస్థితుల కారణంగా మంటలు వేగంగా వ్యాపించి సమీప వ్యవసాయ భూములను దెబ్బతీసే అవకాశం ఉన్నందున రైతులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు అదేవిధంగా పంట అవశేషాల దహనం వల్ల సమీపంలోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు విద్యుత్ స్తంభాలు విద్యుత్ సరఫరా తీగలు దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపారు దీనివల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో పాటు ప్రజలు రైతులు విద్యుత్ సిబ్బందికి ప్రమాదాలు నిరంబహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను పంట అవశేషాలను తగలబెట్టడం నిషేధించబడిందని తెలిపారు ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై పర్యావరణ పరిరక్షణ చట్టాల ప్రకారం 5 వేల రూపాయల నుండి 25 వేల రూపాయల వరకు జరిమానా విధించడంతో పాటు అవసరమైతే ఇతర చట్టపరమైన చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు రైతులు పంట అవశేషాలను పొలంలోనే కలియదున్ని సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ ఎస్ పి) వంటి ఎరువులను వినియోగించడం ద్వారా వాటిని త్వరగా కుళ్లిపోయేలా చేసి సేంద్రియ ఎరువులుగా మార్చుకోవచ్చని సూచించారు ఈ విధానం ద్వారా నేలలో పోషకాలు పెరిగి తదుపరి పంటలకు అధిక దిగుబడులు సాధించేందుకు దోహదపడుతుందని తెలిపారు జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంట అవశేషాల శాస్త్రీయ నిర్వహణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

పర్యావరణ పరిరక్షణ భూసార పరిరక్షణ ప్రజారోగ్య పరిరక్షణతో పాటు సమీపంలోని ఆయిల్ ఫామ్ మామిడి తోటలు ఇతర పంటలు విద్యుత్ మౌలిక వసతులను అగ్ని ప్రమాదాల నుంచి కాపాడేందుకు పంట అవశేషాల దహనానికి పూర్తిగా దూరంగా ఉండాలని జిల్లా రైతాంగానికి విజ్ఞప్తి చేశారు

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం

- పట్టణాభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందడుగు రాజన్న ఆలయంతో పాటు పట్టణ అభివృద్ధి మా బాధ్యత
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- రోడ్డు వెడల్పు పనులు పరిశీలించిన విప్

వేములవాడ, మే 31 (వుదయం ప్రతినిధి)



వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం వేములవాడ పట్టణంలో రాజన్న ఆలయం ముందు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా వేములవాడ పట్టణ అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యం ఇస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రులు, దేవదాయ శాఖ జిల్లా మంత్రుల సహకారంతో పనులను వేగవంతం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.రాజన్న ఆలయంలో సుమారు రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.అందులో భాగంగా ఆలయం ముందు నుంచి బ్రిడ్జి వరకు 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్లు చెప్పారు. నిర్వాసితులు, దుకాణదారులు, పట్టణ పెద్దలు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ పనులు ముందుకు సాగుతున్నాయని వెల్లడించారు .ఈ రోడ్డుకు సంబంధించి సుమారు రూ.6.50 కోట్ల అంచనా వ్యయంతో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయనీ, కాంట్రాక్టర్ త్వరితగతిన పనులు పూర్తి చేసి అప్పగిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. త్వరిత గతిన తారు రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో బ్యూటిఫికేషన్ పనుల కోసం రూ.2.60 కోట్లతో చర్యలు తీసుకున్నామని, సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వసమహోత్సవం సందర్భంగా రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్నిప్రతిబింబించేలా ప్రత్యేక మొక్కలు నాటాలని నిర్ణయించినట్లు చెప్పారు.అలాగే అన్నదాన సత్రం పనులు రూ.35 కోట్లతో కొనసాగుతున్నాయని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బీమేశ్వర ఆలయాన్ని రూ.6 కోట్లతో ఆధునికరించినట్లు తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి పూర్తయ్యే వరకు భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు.బద్ది పోచమ్మ ఆలయం వద్ద కూడా పనులు వేగంగా జరుగుతున్నాయని, అక్కడి నిర్వాసితులకు సెటర్లు ఏర్పాటు చేసే పనులు త్వరలో పూర్తవుతాయని తెలిపారు. వేములవాడను ఆలయ అభివృద్ధితో పాటు పట్టణ సౌందర్యీకరణ, మౌలిక వసతుల పరంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు ..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు కొండా శేఖర్, అన్నారపు శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ , తోటరాజు, నాయకులు కూరగాయల కొమురయ్య, సాగరం వెంకటస్వామీ, తదితరులు పాల్గొన్నారు..

వరి కొనుగోళ్లపై బిజేపీ, బిఆర్ఎస్ రాజకీయం

నిజామాబాద్, మే 31 (వుదయం ప్రతినిధి)



- రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు
- వరి ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

రాష్ట్రంలో రబి లో జరుగుతున్నటువంటి వరి కొనుగోలపై బిజెపి కె, బిఆర్ఎస్ నాయకులు ప్రజలను రైతులను తప్పు దోవ పట్టిస్తున్నారని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ఆరోపించారు. కల్లాల దగ్గరకు వెళ్తూ బిజెపి కె రైతు గోసా అని బిఆర్ఎస్ రైతులను గవర్నమెంట్ మోసం చేస్తుందని ఈ విధంగా అసత్య ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత బహుశా ఇది ఐదవ సీజన్ కొనుగోలు చేస్తున్నాం ఈ ఐదు సీజన్లలో ఎప్పుడు కూడా రైతుకు ఇబ్బంది పరిస్థితి కలగకుండా చూసుకున్నాం ఈ మధ్యకాలంలో కొంత లారీల కొరతతో రైస్ మిల్లర్ల ఇబ్బంది పెట్టిన సందర్భంగా కొంత ఇబ్బంది అయిన మాట నిజమే కానీ ఎక్కడ రైతుకు మేము కొనుగోలు చేయమని కానీ గతంలో కేసీఆర్ చెప్పినట్టు వరి వేసుకుంటే ఊరే అని గాని ఇలాంటి మాటలు మా ప్రభుత్వం గానీ మా ముఖ్యమంత్రి గాని మాట్లాడిన సందర్భం లేదు కానీ ఒకపక్క బీజేపీ నాయకులు కేంద్రంపై పోరాట వలసిన బిజెపి నాయకులు ఇక్కడ ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వంపై మాట్లాడుతున్న విధానం చూస్తుంటే వాళ్ళ అనాలోచిత విధానానికి ఇదొక మచ్చుతునక ఎందుకంటే ఈ రాష్ట్రంలో ప్రభుత్వం వరి కొనుగోలు చేస్తుంటే ఎంఎస్పి ధరని నిర్ణయిస్తుంది ధర ని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వానికి కొనుగోలు చేసే బాధ్యత ఎందుకు తీసుకోదని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం మన రాష్ట్రంలో 1,50,000 మెట్రిక్ టన్నుల వరి సేకరణ చేస్తే కేంద్ర ప్రభుత్వం కేవలం 30 వేల టన్నులు మాత్రమే మేము తిరిగి తీసుకుంటామని చెప్పిన విధానం ఏదైతే ఉందో దీనిపై మాట్లాడాలసిన బాధ్యత ఈ రాష్ట్ర బిజెపి నాయకులకు లేదా అనే నేను అడుగుతున్నాను ఆకాశం పై ఉమ్మేస్తే మన మీదే పడతాదని గుర్తుంచుకోవాలని బిజెపి వాళ్లకు హితవు పలుకుతూనే మరొక మన జిల్లాకి సంబంధించినటువంటి మాజీ మంత్రివర్యులు నిన్న నాగిరెడ్డి పల్లి మండలంలో వరి కాల్లలకు వెళ్లి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు ఆయన పది సంవత్సరాల కాలంలో ఇలాంటి సంఘటన జరిగినట్టుగా ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి చూడనట్టుగా మాట్లాడుతున్నారు మీరు అధికారంలో ఉన్నప్పుడు రైతుల దగ్గర రైతులను ఎంత కట్ చేసుకున్న మేము ఒప్పంద మే అని లెటర్లకు ఉసిగొలిపింది మీరు కాదా ? అప్పుడు మీరు అధికారంలో ఉన్నప్పుడు రైతుల ఉసురు పోసుకున్నది మీరు కాదా ? ఈరోజు కచ్చితంగా వర్షాకాలంలో బోనస్ ఇస్తున్నాం రబిలో కొనడం ఇది మూడో సీజన్ అక్కడక్కడ కొన్నిచోట్ల ఉన్నది అది కూడా ఈ రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ఆపేసా పరిస్థితి ఎందుకంటే దాదాపు 95% శాతం పూర్తయినటువంటి పరిస్థితి కానీ ఇవేవీ ఎరగనట్టు ఏదో ఒక సెంటర్లో చిన్న చిన్న ప్రాబ్లమ్స్ తో మిగిలిపోయిన సెంటర్లోకి వెళ్లి ఆ సెంటర్లలోరైతులు ఇబ్బంది పడుతున్నారని చెబుతున్న విధానం ఏదైతే ఉందో నువ్వు ఆత్మపరిశీలన చేసుకో ప్రశాంత్ రెడ్డి మీ నాయకుడు కేసీఆర్ మాట్లాడినప్పుడు మీరేం చేశారు వరి అంటే ఉరే అన్నప్పుడు ఎందుకు మాట్లాడలేరు సుదర్శన్ రెడ్డి గారు ఎప్పటికప్పుడు దీనిపైన సమీక్షిస్తూనే ఉన్నారు ప్రశాంత్ రెడ్డి మీకు జ్ఞానం ఉండాలి బుద్ధి ఉండాలి మీ సొంత గ్రామంలోనే చుట్టుపక్కల రైస్ మిల్లు దగ్గర గోధుమలు లేవంటే నీ గ్రామంలో ఉన్నటువంటి ఆగిపోయిన రైస్ మిల్లు తీసుకొని ఎప్పటికప్పుడు అందులో కూడా మేము స్టోరేజ్ చేస్తున్న విధానం మీకు కనిపించకపోతే ఏమని మాట్లాడాలి ప్రశాంత్ రెడ్డి మీరు ఆలోచన చేసుకోవాలి కాంగ్రెస్ పార్టీపై బురద చల్లితే గత పది సంవత్సరాలుగా నువ్వు చేసిన తప్పులను నీది నీవే గుర్తు చేసుకున్న వాడు అవుతావని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను ఖచ్చితంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాం మీకు కొంచెం ఇబ్బంది జరిగిందేమో కానీ ఈ ప్రభుత్వం కొనుగోలు చేయమని ఎప్పుడు చెప్పలేదు ఈ రాష్ట్రంలో ఉన్న చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది ఇబ్బంది పడవలసిన అవసరం లేదు పగటివేష గలలా వస్తున్నా బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాటలు నమ్మాల్సిన అవసరం లేదు మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంది మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతులకు అన్ని రకాల లాభాలు చేయాలని చూస్తున్నాడు అవన్నీ మీకు అందేల మేము చూస్తాం బాల్కొండ నియోజకవర్గం లో ఉన్న అన్ని గ్రామాల రైతులకు చెబుతున్నా ఎక్కడన్నా మీకు వరి కొనుగోలు కేంద్రంలో ఇబ్బంది ఉంటే మాకు చెప్పండి మా నాయకులకు చెప్పండి గత నెల రోజులుగా అదే పని మీద ఉన్నాం ఇంకో వారం రోజులు అదే పనిపై ఉండి పూర్తి చేస్తాం ఈ సెంటర్లో ఇబ్బంది అని చెప్పితే అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి సమన్వయపరిచే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటది రైతుల శ్రేయోభిలాషులుగా అది నా బాధ్యత

ఈ కార్యక్రమంలోకమ్మరపల్లి అధ్యక్షులు బోనగిరి భాస్కర్ మాజీ అధ్యక్షులు సుంకేట రవి మాజీ డీసీసీ తిప్పి రెడ్డి శ్రీనివాస్ కమ్మరపల్లి టౌన్ అధ్యక్షులు సాల్లూరి గణేష్ కుకునూరు గ్రామ సర్పంచ్ భూమారెడ్డి పడగల గ్రామ సర్పంచ్ రాజు అక్లూర్ గ్రామ సర్పంచ్ జనార్దన్ అంక్సపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ నరేష్ గోపాల్ అరవింద్ బైండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

జిల్లాలో 30 పోలీసు యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి, మే 31 (వుదయం ప్రతినిధి):-

కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జూన్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఆదివారం తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని చెప్పారు.అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

విధుల నిర్వహణలో ముగ్గురు అధికారుల సేవలు

ప్రశంసనీయం

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా మే 31 (వుదయం ప్రతినిధి):



జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం ఉద్యోగ విరమణ పొందిన ఆర్డీవో రత్నకళ్యాణి, సిపిఓ (ముఖ్య ప్రణాళికాధికారి) జీవరత్నం, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి ల పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రతీ ఉద్యోగి ప్రస్థానంలో పదవీ విరమణ అనేది ఒక సహజ ప్రక్రియ అని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఆర్డీవో రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి లు ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ ఉత్తమ అధికారులుగా పేరు తెచ్చుకోవడం అభినందనీయమన్నారు. జిల్లా అభివృద్ధి కోసం, పదవీ విరమణ పొందిన అధికారులు ఆర్డీవో రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. తమ సుదీర్ఘ సేవా కాలంలో సహకరించిన జిల్లా కలెక్టర్‌కు, తోటి అధికారులకు, సిబ్బందికి, కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వహణలో ఎదురైన అనుభవాలను పంచుకుంటూ, అందరి సహకారంతోనే తాము విజయవంతంగా సేవలు అందించగలిగామని పేర్కొన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన అధికారులకు ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా, సంగీత విద్యా వసతులు

అందుబాటులోకి తీసుకురావాలి



రాబోయే విద్యా సంవత్సరం నాటికి సంగీత పాఠశాల ప్రారంభానికి చర్యలు

గంగపురి ఎంపీపీ ఎస్ పాఠశాల, రావులచెరువు, అయ్యగారి చెరువులను పరిశీలించిన కలెక్టర్

పెద్దపల్లి, మే 31: (వుదయం కరస్పాండెంట్)

విద్యార్థులకు మెరుగైన క్రీడా, సంగీత విద్యా వసతులు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆదివారం మంథని పట్టణంలోని గంగపురి ప్రాంతంలో ఉన్న ఎంపీపీ ఎస్ పాఠశాల, పాఠశాల క్రీడా మైదానం, సంగీత పాఠశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. అనంతరం మంథని మున్సిపల్ పరిధిలోని రావులచెరువు, అయ్యగారి చెరువులను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంగపురి ఎంపీపీ ఎస్ పాఠశాల క్రీడా మైదానాభివృద్ధికి అవసరమైన అంచనాలను సిద్ధం చేసి త్వరితగతిన సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన క్రీడా సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.సంగీత పాఠశాలకు అవసరమైన మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేసి రాబోయే విద్యా సంవత్సరం నాటికి సంగీత పాఠశాల ప్రారంభించేలా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు సంగీత విద్య కూడా అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం రావులచెరువు, అయ్యగారి చెరువులను పరిశీలించిన కలెక్టర్, రావులచెరువు సమీపంలో ప్రజల రాకపోకలకు అనుకూలంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.



వరి ధాన్యం ప్రక్రియ నిబంధనల

ప్రకారం చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా , మే 31 (వుదయం ప్రతినిధి



రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని చెన్నూర్ మండలం ఒతుకులపల్లి, ఆస్నాద్, సోమనపల్లి లలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చెన్నూర్ మండల కేంద్రంలోని గోదామును మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. ధాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనలో ట్రాఫిక్, పార్కింగ్ నిబంధనలు పాటించాలి

జిల్లా ఎస్పీ నికిత పంత్

ఆసిఫాబాద్ మే 31 (వుదయం ప్రతినిధి):-





తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ పరిసర ప్రాంతంలో ట్రాఫిక్ మరియు పార్కింగ్ ప్రాంతాల నిబంధనలు ప్రజలు తప్పకుండా పాటించాలని జిల్లా ఎస్పీ నికితా పంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల నుండి వచ్చేవారు ఇందిరానగర్ దాటిన తర్వాత ఎడమవైపున (పబ్లిక్ మీటింగ్ కి ముందు) పార్కింగ్ స్థలం ఉంటుంది. ఆసిఫాబాద్ నుండి

మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు



మహబూబ్ నగర్ మే 31(వుదయం ప్రతినిధి)

శివ ఆశీస్ సింగ్ ఐఎఫ్ ఎస్ ఆదేశాల మేరకు మయూరి ఎకో పార్క్‌ను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లుఅధికారులు తెలిపారు. ఎకో పార్క్ పరిసర ప్రాంతాలలో విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్క్ సిబ్బంది పరిసర ప్రాంతాలలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, వాటిని సక్రమంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మయూరి ఎకో పార్క్‌లో ఎటువంటి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను అనుమతించబోమని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈ నిబంధనలను కఠినంగా అమలు చేస్తామని, వాటిని ఉల్లంఘించే వ్యక్తులపై సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సందర్శకులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు మయూరి ఎకో పార్క్‌లో డిజిటల్ టికెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సందర్శకులు మీ టికెట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పార్క్ ప్రవేశ టికెట్లు ఇతర అందుబాటులో ఉన్న టికెట్లను ఆన్‌లైన్ ద్వారా సులభంగా బుక్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.ప్లాస్టిక్ రహిత పార్క్ నిర్మాణంలో ప్రతి సందర్శకుడు భాగస్వామి కావాలని, పరిశుభ్రమైన హరిత వాతావరణ పరిరక్షణకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మెదక్ జిల్లా మే 31 (వుదయం జిల్లా ప్రతినిధి)

నిజాంపేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక మాత ఫంక్షన్ హాల్ లో ఆదివారం 199697 బ్యాచ్ కి సంబంధించి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో సన్మానించారు.

30 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై పూర్వ విద్యార్థులను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. చిన్నప్పుడు చదువుకున్నటువంటి తీపి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజి రెడ్డి, జనార్దన్ రెడ్డి, బాలయ్య, విద్యార్థులు నసీరుద్దీన్, మహేందర్, శివ ప్రసాద్, ప్రవీణ్ రెడ్డి,ప్రభుదాస్, ఎల్లం యాదవ్, నర్సింలు, ఎల్లం, యాదగిరి, రాము, తదితరులు ఉన్నారు.



జూన్ 2న గద్వాలలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి సభ

గద్వాల మే 31 (వుదయం బ్యూరో)

తెలంగాణ రాష్ట్ర సాధనకు బలమైన పునాదిగా నిలిచిన 1969 తెలంగాణ ఉద్యమ అమరవీరులు, ఉద్యమకారులకు ఘనంగా నివాళులర్పించేందుకు జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా నాయకులు తెలిపారు. 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2, 2026న ఉదయం 9 గంటలకు గద్వాల పట్టణంలోని కొట్టం వేణుగోపాల్ పార్క్ వద్ద జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారిక తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించ బడనున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ చరిత్రను స్మరించుకుంటూ, రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు, ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు వందన కార్యక్రమం చేపట్టనున్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తెలంగాణ ఉద్యమ నేపథ్యం, రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పాత్ర, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రస్థానం వంటి అంశాలపై ప్రసంగించనున్నారు. అలాగే ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చేరవేసేలా ప్రత్యేక నివాళి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఈ నేపథ్యంలో ఆదివారం గద్వాల పట్టణం లోని పాశం సర్వారెడ్డి, కొట్టం వేణుగోపాల్ అమరవీరుల విగ్రహాల వద్ద 1969 తెలంగాణ ఉద్యమకారులు నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్రం సాధించిన పురోగతిని గుర్తుచేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్ రావు, శంకర ప్రభాకర్, బాలరాజు, అబ్దుల్ మోమీన్, వల్లూరు వెంకటరామిరెడ్డి, భీమ్సేన్‌రావు, లక్ష్మణస్వామి, పంచముఖి, మహమ్మద్ హుస్సేన్, మల్లకల్, మహబూ బాబాద్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు. జూన్ 2న జరిగే అధికారిక తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు 1969 తెలంగాణ ఉద్యమకారులు, కవులు, మేధావులు, అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాత్రికేయులు, సామాజిక సంస్థల ప్రతినిధులు మరియు గద్వాల జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమరవీరులకు నివాళులర్పించాలని తెలంగాణ ఉద్యమకారుల కమిటీ విజ్ఞప్తి చేసింది.

తెలంగాణ రాష్ట్రం సాధన వెనుక ఉన్న పోరాట చరిత్రను స్మరించుకుంటూ, అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం ఒక వేదికగా నిలుస్తుందని సంఘం నాయకులు పేర్కొన్నారు.

హోం మంత్రి గా గడ్డం ప్రసాద్ కుమార్

పలు కీలక శాఖల్లో మార్పులు జరిగే అవకాశం







వికారాబాద్ మే 31 (వుదయం బ్యూరో)

వికారాబాద్ శాసనసభ్యులు,తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు మంత్రి వర్గంలో చోటు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గత వారం రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఈ ఊహాగానాలు నిజమని అనిపిస్తున్నాయి. రాహుల్ గాంధీ, మల్లి కార్జున ఖర్గే లను కలవడం,సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడం, కాంగ్రెస్ పార్టీ కష్ట సమయాలలో కూడా పార్టీని వదలకుండా ఉండటం ప్రసాద్ కుమార్ కు అనుకూలించే అంశాలు. హోం శాఖ మంత్రి గా ప్రసాద్ కుమార్ బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని పార్టీ క్యాడర్,ప్రసాద్ కుమార్ అభిమానులు ఎదురు చూస్తున్నారు. పార్టీ అధిష్టానం ఏం డిసైడ్ చేస్తుందో వేచి చూద్దాం..

ఇదిలా ఉండగా రాష్ట్రంలో పరిస్థితులు గడిచిన రెండున్నరేళ్లలో మంత్రుల పనితీరు, వారి శాఖల నిర్వహణలో పురోగతి, పలువురు మంత్రులపై వచ్చిన ఆరోపణలు వంటి అంశాలపై వివిధ మార్గాల్లో అధిష్టానం ఇప్పటికే నివేదికలు తెప్పించుకుంది. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల నేపథ్యంలో పునర్వ్యవస్థీకరణను పక్కకు పెట్టింది. ఫలితాల తర్వాత సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులతో అధిష్టానం భేటీ కానుంది. పునర్వ్యవస్థీకరణ, శాఖల మార్పులు, ప్రభుత్వ, పార్టీ పదవుల నియామకం తదితర అంశాలపై చర్చించి నిర్ణయానికి రానుంది. క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణకు సంబంధించి.. ప్రస్తుత క్యాబినెట్లో కీలక మంత్రుల శాఖలను మార్చి.. వారికి వేరే శాఖలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. పలు కీలక శాఖల మంత్రులు వాటి నిర్వహణలో విఫలమయ్యారన్న అభిప్రాయం ఉంది.

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణపై కాంగ్రెస్ అధిష్టానం దృష్టి పెట్టనుందా? మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణతోపాటు మంత్రుల శాఖల్లోనూ భారీగా మార్పులు చోటు చేసుకోనున్నాయా? కొత్త వారికి చోటు దక్కే అవకాశం ఉందా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే అంటున్నాయి కాంగ్రెస్ వర్గాలు. ఆ వర్గాల సమాచారం ప్రకారం.. రాష్ట్ర క్యాబినెట్లోనూ, ప్రభుత్వ, పార్టీ పదవుల్లోనూ జూన్ నెలలో భారీ ప్రక్షాళన చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తయిన సంగతి తెలిసిందే. ఇప్పటికే విస్తృత పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం.. మూసీ ఆధునీకరణ, మెట్రో విస్తరణ తదితర అభివృద్ధి ప్రాజెక్టులను పట్టాలపైకి ఎక్కించాలని భావిస్తోంది. వీటికితోడు సంక్షేమ కార్యక్రమాలపైనా దృష్టి పెట్టింది. ఇక, రాబోయే ఎన్నికల నాటికి తమ ప్రభుత్వ ప్రోగ్రెస్ రిపోర్టును ప్రజల ముందు ఉంచాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. గత పదేళ్ల పాలనకు, తమ ఐదేళ్ల పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచాలని ఆలోచిస్తోంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను దూకుడుగా ముందుకు తీసుకెళ్లే విషయంలో క్యాబినెట్ పాత్ర కీలకమే. దీనికితోడు, అసెంబ్లీ ఎన్నికలకు ఇక రెండున్నరేళ్లే సమయం ఉంది. పోలింగ్‌కు ఏడాది ముందే ఎన్నికల వాతావరణం వచ్చేస్తుంది. అంటే, గట్టిగా పని చేయడానికి ఉన్నది కేవలం ఏడాదిన్నర సమయమే. ఈ నేపథ్యంలో, క్యాబినెట్లో భారీ ప్రక్షాళనకు పూనుకోనున్న అధిష్టానం..ఎన్నికల టీమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెబుతున్నారు. ప్రక్షాళన తర్వాత ఏర్పాటు కానున్న మంత్రివర్గం.. ఎన్నికల వరకూ కొనసాగనుందని తెలుస్తోంది. ప్రభుత్వం చేపట్టనున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత దూకుడుగా, సమర్థంగా నిర్వహించేలా ఈ టీమ్ ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

చీటింగ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట టౌన్ మే 31(వుదయం ప్రతినిధి)

ప్రస్తుత సమాజంలో వివిధ రూపాల్లో జరుగుతున్న చీటింగ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు ఉద్యోగాలు, పెట్టుబడులు, రుణాలు, బంగారం, స్థలాలు, ఆన్‌లైన్ వ్యాపారాలు, లక్కీ డ్రాలు, విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు.ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు,సులభంగా లోన్, తక్షణ ఉద్యోగం, లాటరీ గెలుపు వంటి ఆశాజనక మాటలతో ప్రజలను నమ్మబలికి డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లను నమ్మి ఎవరూ మోసపోవద్దని హెచ్చరించారు.ఇటీవల కొందరు ఫేక్ డాక్యుమెంట్లు, నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలు చూపించి స్థలాలు, ఇళ్లు అమ్ముతున్నట్లు నటిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఆస్తుల కొనుగోలు సమయంలో సంబంధిత పత్రాలను పూర్తిగా పరిశీలించి,అధికారిక ధృవీకరణ తీసుకున్న తర్వాతే లావాదేవీలు చేయాలని సూచించారు.అలాగే సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచుకుని డబ్బులు అడగడం, ఫేక్ అకౌంట్లతో మోసాలు చేయడం, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయమని చెప్పి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు దోచుకోవడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. అపరిచితుల పై నమ్మకం ఉంచి ఆర్థిక లావాదేవీలు చేయవద్దని సూచించారు.

విద్యార్థులు, యువత ఉద్యోగాల కోసం ప్రయత్నించే సమయంలో ప్రభుత్వ గుర్తింపు ఉన్న సంస్థలను మాత్రమే సంప్రదించాలని, ముందస్తుగా డబ్బులు అడిగే సంస్థల పట్ల జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. మహిళలు బంగారం, చిట్‌ఫండ్లు, ఆన్‌లైన్ షాపింగ్ వంటి విషయాల్లో ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు.

ప్రజలు ఎవరైనా మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. చీటింగ్ కేసులపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, మోసగాళ్లను చట్టపరంగా శిక్షిస్తామని తెలిపారు.

ప్రజల అప్రమత్తతే మోసాలకు అడ్డుకట్ట వేయగలదు. అనుమానం వచ్చిన వెంటనే పోలీసులను సంప్రదించాలి అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

కిషోర్ రక్తదాన ప్రస్థానం.. 25వ సారి!

సంగారెడ్డి వుదయం

25వ సారి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు సంగారెడ్డి కలెక్టరేట్ రెవిన్యూ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ బి. కిషోర్. ఆదివారం సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మహిళకు అత్యవసరంగా B పాజిటివ్ బ్లడ్ గ్రూప్ కావాలని డాక్టర్ చెప్పారు. దింతో కుటుంబ సభ్యులు బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షుడు బంగారు కృష్ణ కు సంప్రదించారు .. బంగారు కృష్ణ వెంటనే కలెక్టరేట్ రెవిన్యూ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ కిషోర్ ను రక్త దానం చేయాలనీ అడగానే తాను రక్త దానం చేస్తాను అని కంది సమీపంలో నీ బ్లడ్ బ్యాంక్ కు వచ్చి రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నారు.. ఈ సందర్భంగా బంగారు కృష్ణ మాట్లాడుతూ రక్త దాత కిషోర్ 25 వ సారి రక్త దానం చేయడం రక్తం పై ఆయనకు ఉన్న చైతన్యానికి నిదర్శనం అని సన్మానం చేశారు.. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు రక్త దాతకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో మల్లేశం, మధు పాల్గొన్నారు



బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికైన నార్ల పూర్ విద్యార్థిని ఐశ్వర్య

మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి

నిజాంపేట మండల పరిధిలోని నార్ల పూర్ గ్రామానికి ల్యాగాల ఐశ్వర్య పది పరీక్షలో 564 మార్కులు సాధించిన విషయం తెలిసిందే! విద్యార్థి 2026 27 విద్యా సంవత్సరం గాను బాసర త్రిబుల్ ఐటీలో సీటు పొందడం జరిగిందని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

విద్యార్థి సీటు లభించినందుకు గ్రామానికి గర్వకారణమని ఉత్తమ ఫలితాలకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు.



త్యాగాల పునాదులు మావి

అబద్ధాల చరిత్ర మీది..నమ్మి ఓట్లు వేస్తే నట్టేట ముంచారు

పటాన్చెరు (వుదయం):

ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ అబద్ధాల పునాదుల పై పాలన కొనసాగిస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి..సంక్షేమంలో దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దితే నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇండ్ల కూల్చివేతలు.. రైతుల రోదనలు.. . ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్, సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు పటాన్చెరు నియోజకవర్గంలో గులాబీ జెండాను ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ద కాలం పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి.. సంక్షేమంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ గర్వపడేలా పార్టీని పటిష్టం చేయడంతో పాటు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య కార్యకర్తలు సమన్వయకర్తలుగా పనిచేశారని తెలిపారు. ఎప్పుడు ఏ కష్టం వచ్చినా కార్యకర్తలకు అండగా నిలుస్తూ వారిని తమ కుటుంబ సభ్యులుగా చూసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. యబోతున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పటాన్చెరు నియోజకవర్గంలోని నిరుపేదలకు కాలరాత్రులు ప్రారంభమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదోడి గుడిసెల పైకి బుల్డోజర్ ను పంపిస్తూ వారి జీవితాలను అగమాగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చి నేడు వాటిని అమలు చేయకుండా అబద్ధాలతో కాలం వెళ్ల దీస్తున్నారని విమర్శించారు. కేవలం రెండు సంవత్సరాల పాలనలోనే ప్రజలు విసిగిపోయారని.. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తిరిగి కెసిఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. ఇందిరమ్మ పాలన పేరుతో ప్రజలను అష్ట కష్టాలకు గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పరిశ్రమల ద్వారా అందిస్తున్న సి ఎస్ ఆర్ నిధులను స్థానిక అభివృద్ధి పనులకు కేటాయించాలని.. లేనిపక్షంలో వేలాది మందితో కలిసి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులోనూ స్థానికులకు 10 శాతం కోట ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.

బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గం అంటేనే బిఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని.. ఎమ్మెల్యే జిఎంఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని రికార్డు స్థాయిలో పటాన్చెరు నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ.. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అతి త్వరలో మరోసారి డిజిటల్ సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. బూత్ స్థాయి నుండి సమస్యయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు.

\ ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




ఆరు గ్యారెంటీ ల పేరుతో అరచేతిలో స్వర్గం చూపించారు..
- సిఎస్ఆర్ నిధులు స్థానికంగా ఖర్చు పెట్టకపోతే ప్రజా ఉద్యమం..
- రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో పటాన్చెరులో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు స్తాము..
- రాబోయే బల్దియా ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలు..
- 9 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేస్తాము..
- ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటున్నాం..
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎగిరేది గులాబీ జెండానే..
- పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..

కేదార్‌నాథ్ యాత్రలో సిద్దిపేట సేవా స్ఫూర్తి"

సిద్దిపేట, మే 31(వుదయం) :

హిమాలయాల్లోని పవిత్ర క్షేత్రం కేదారనాథ్ టెంపుల్ యాత్ర మరోసారి ఆధ్యాత్మిక కాంతులతో ప్రారంభమైంది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన ఈ మహాక్షేత్ర యాత్ర ప్రతి సంవత్సరం మే నెల నుంచి దీపావళి వరకు కొనసాగుతుంది. 2026 సంవత్సరానికి సంబంధించి కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు ఏప్రిల్ 22న తెరుచుకోగా, నవంబర్ 11న యాత్ర ముగియనుంది. కఠినమైన హిమాలయ మార్గాల్లో జరిగే ఈ యాత్రలో దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు పాల్గొంటారు.గౌరికుండ నుంచి సుమారు 16 కిలోమీటర్ల ఎత్తైన కొండ మార్గం దాటి భక్తులు కేదార్‌నాథ్ ఆలయానికి చేరుకుంటారు. మంచు పర్వతాలు, వంకరల మార్గాలు,

చల్లని వాతావరణం మధ్య సాగే ఈ యాత్ర భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది.ఈ మహాయాత్రలో భక్తుల సేవ కోసం తెలంగాణలోని సిద్దిపేట మరోసారి సేవా భావాన్ని చాటుకుంది. కేదార్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో యాత్రికులకు ఉచిత అన్నప్రసాదం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఇందుకోసం ఏప్రిల్ 14న సిద్దిపేట నుంచి సరుకులతో లారీ బయలుదేరగా, టి. హరీష్ రావు ప్రారంభించారు. యాత్ర కాలమంతా ఉదయం 4 గంటల నుంచి రాత్రి 1 గంట వరకు భక్తులకు టీ, తాగునీరు, టిఫిన్స్, భోజనం ఉచితంగా అందిస్తున్నారు.సోంప్రాయాగ్ పార్కింగ్ ప్రాంతంతో పాటు కేదార్‌నాథ్ ఆలయం సమీపంలో కూడా అన్నదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100కి పైగా సభ్యుల సహకారంతో ఈ సేవా కార్యక్రమం కొనసాగుతోంది.సోన్‌ప్రయాగ్ యాత్ర సీజన్ సాధారణంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ చివరి వారం లేదా మే నెలలో ప్రారంభమై, అక్టోబర్ చివరి వారం నుంచి నవంబర్ మధ్య వరకు కొనసాగుతుంది. కేదార్‌నాథ్ యాత్రకు ఇది ప్రధాన బేస్ క్యాంప్ కావడంతో ఆలయం తెరుచుకునే సమయం నుంచే అక్కడ భక్తుల రద్దీ ప్రారంభమవుతుంది.ఐతే ప్రతి సంవత్సరం లక్షలాది మంది యాత్రికులకు సేవలు అందిస్తూ సిద్దిపేట ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. కఠినమైన వాతావరణ పరిస్థితుల్లోనూ సేవలను నిరంతరం కొనసాగిస్తూ భక్తుల ప్రశంసలు అందుకుంటోంది.



"అన్నదానం మహాదానం" అనే భావాన్ని ఆచరణలో చూపిస్తూ సిద్దిపేట సేవా స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. ఆధ్యాత్మిక అనుభూతిని అందించే కేదార్‌నాథ్ యాత్ర "దాతల సహకారంతో సేవలు కొనసాగిస్తున్నాం" చికోటి మధుసూదన్, అధ్యక్షులు, కేదార్‌నాథ్ అన్న సేవా సమితి "2019 సంవత్సరం నుంచి కేదార్‌నాథ్ యాత్రకు వచ్చే భక్తులకు సేవలు అందిస్తున్నాం. మొదట 50 మంది సభ్యులతో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం ప్రస్తుతం 150 మందికి పైగా సభ్యులతో విస్తరించింది. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులకు టిఫిన్స్, భోజనం, స్నాక్స్ ఉచితంగా అందిస్తున్నాం. దాతల సహకారం, సభ్యుల సేవాభావంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నాం."" సోన్ ప్రయాగ్ వద్ద అన్నదాన శిబిరం నిర్వహిస్తున్నాం" అయిత రత్నాకర్, ప్రధాన కార్యదర్శి, కేదార్‌నాథ్ సేవా సమితి "కేదార్‌నాథ్ యాత్ర భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని అందించే మహాయాత్ర. భక్తుల సౌకర్యార్థం సోన్ ప్రయాగ్ పార్కింగ్ ప్రాంతంతో పాటు ఆలయం సమీపంలో కూడా అన్నదాన శిబిరాలు నిర్వహిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం నుంచి సిద్దిపేట ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. భక్తులకు సేవ చేయడమే మా ప్రధాన లక్ష్యం."" భక్తులకు సేవ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం" గోపిశెట్టి శరభయ్య, కోశాధికారి , కేదార్‌నాథ్ అన్నదాన సేవా సమితి" కేదార్‌నాథ్ యాత్రలో భక్తులకు సేవ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం. దాతల సహకారంతో ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నాం. వేలాది మంది యాత్రికులకు టిఫిన్స్, భోజనం, తాగునీరు అందిస్తూ సేవాభావంతో పనిచేస్తున్నాం. కఠినమైన వాతావరణ పరిస్థితుల్లోనూ సభ్యులంతా అంకితభావంతో సేవలు

కొనసాగిస్తున్నారు. భక్తుల ఆశీస్సులు, పరమశివుడి కృపతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది."

భజనలతో భక్తి భావం పెంపొందుతుంది

వెల్దండ మే 31 (వు దయం)

భజనలతో భక్తి భావం పెంపొందుతుందని ప్రముఖులు పేర్కొంటారు మండల కేంద్రంలో గత వారం క్రితం ఘనంగా నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ప్రముఖులు వారంలో మూడుసార్లు దేవాలయాలను సందర్శించి దైవద నమస్కరణతో గడపాలని సూచించడంతో మండల కేంద్రంలోని వీరభ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రతి శనివారం భజనలు నిర్వహించాలని భజన బృందం నిర్ణయించారు అయితే శనివారం రాత్రి భజన సంకీర్తన మండల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధల

కొనసాగుతున్న ప్రభుత్వ భూమి కబ్జాలు

- తమకు తెలియదు అంటూ తప్పించుకుంటున్న ఆ శాఖలు....
- ఆక్రమించుకున్న స్థలాలకు విద్యుత్ శాఖ కరెంటు సరఫరా.....
- ప్రభుత్వ భూమి కబ్జా దర్జాగా బెల్ట్ షాపు....
- రాబోయే రోజుల్లో మిషన్ భగీరథ పైప్ లైన్ సమస్యలు వస్తే పరిస్థితి ఏమిటి....
- యదేచ్చిగా ఆక్రమణలు... చోద్యం చూస్తున్న అధికారులు.....







మోతే ,మే 31(వుదయం ప్రతినిధి): ఓ నిరుపేద ఇంటి స్థలం కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తూనే ఉంటాడు. గుడిసి వేసుకోవాలంటే అతనికి స్తోమత ఉండదు. ప్రభుత్వం స్థలం ఇస్తే అక్కడ గుడిసె వేసుకోవడానికి సాహసం చేస్తాడు. కానీ బడా బాబులకు ఈ సమస్యలేవీ ఉండవు తను పలుకుబడి తన ధన బలంతో అన్ని రకాలుగా మభ్యపెడుతూ థాయిలాండ్ సంబంధిత శాఖలకు ఇస్తూ తను మాత్రం దర్జాగా స్థలాలు కబ్జా చేస్తూ ప్రభుత్వ అధికారులకు సవాల్ విసురుతూ ఉన్న పరిస్థితి. ఇది ఎక్కడైనా ఆలోచిస్తున్నారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోతే గ్రామంలో ఈ తంతు ఈ భూకబ్జాలు ఈ మధ్యకాలంలో జరుగుతూ ఉన్నాయి. ఆ ప్రాంతంలో మిషన్ భగీరథ పైప్ లైన్ ఉంది ఫారెస్ట్ వారు తమ హద్దుల్ని ఏర్పాటు చేశారు. ఆర్ అండ్ బి శాఖ తమకేమీ తెలియదు అన్నట్లుగా వ్యవహరిస్తూ ఉన్నారు అధికారుల సమన్వయ లోపంతో రాబోపో రోజుల్లో సమస్యలు వస్తే తల పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. యదేచ్చుగా ప్రభుత్వ భూములు లో గెలుస్తున్న ఇల్లు, ధాబాలు... ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి జిల్లాలో మోతే గ్రామపంచాయతీలో ఇటీవల కాలంలో వరుసగా ప్రధాన రహదారికి ఇరువైపులా ఇల్లు దాబాలు బెల్ట్ షాపులు దుకాణాలు వెలుస్తూ ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఫారెస్ట్ భూములు ఉండటంతో వారు హద్దులు వేసి ట్రెన్స్ చ్.కొట్టడం జరిగింది. ఆ తర్వాత ఆ వైపు అధికారులు ఎవరూ చూడకపోవటంతో ఆ చుట్టుపక్కల ఉన్న బడాబాబులు ఆ స్థలాలపై కన్ను వేసి ఆ ప్రాంతంలో ముందుగా చిన్న రేగుల షెడ్డు వేయటం లేదా పరదాలతో ఒక షెడ్డు నిర్మించడం ఆ తర్వాత అక్రమంగా మట్టి రవాణా చేసి మట్టి నింపడం అటు తర్వాత చిన్నపాటి బెడ్ షాపు లేదా ఇతర దుకాణం ఏర్పాటు చేయటం అక్కడ విద్యుత్ శాఖ అధికారులతో మంత్రాలు చేసి కరెంటు సరఫరా తీసుకోడు ఆడు తర్వాత భారీ స్థాయిలో ఇల్లు కట్టడం అక్కడ జరుగుతున్నటువంటి తంతు.

ఇలా ఆ ప్రాంతంలో అనుమతి లేకుండా నీళ్లనిర్మాణం జరుగుతోంది అధికారులను అడిగితే ఆ సంగతి మాకు తెలియదని తప్పుకుండా దానిపై చర్యలు తీసుకుంటామని కొన్ని శాఖలు చెప్పటం మరికొన్ని శాఖలు చూస్తాం అని సమాధానం చెప్పడం గ్రామపంచాయతీ అధికారులు అసలు మాకు సంబంధమే లేదు మేము కరెంటుకు అనిబితే ఇవ్వలేదు వారి కరెంటు ఎలా ఇచ్చారో కరెంటు ఎలా వచ్చిందో తెలియదు అని మాటలు చెప్పడం ఇక్కడ జరుగుతోంది. గ్రామవంచాయతీకి తెలియకుండా ఆ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం ఏ విధంగా జరుగుతుంది కరెంటు ఏ విధంగా సరఫరా ఇస్తారు అనే విషయం అధికారులే చెప్పాలి.

రాబోయే రోజుల్లో ఎదుర్కునే ఇబ్బందులు....

బూర్గంపాడు మండలం మోతే గ్రామంలో అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేస్తూ అడ్డదారులు కరెంటు సరఫరా తీసుకుంటూ అధికారులు తప్పుదోవ పట్టిస్తున్న పరిస్థితులు కొనసాగుతూ ఉన్నాయి . అక్కడ ఎడమవైపు మిషన్ భగీరథ పైప్లైన్ ఉన్నది రాబోయే రోజుల్లో ఏదైనా ప్రమాదవ సంభవించి ఆ పైప్ లైన్ మరమత్తు వచ్చిన పైప్లైన్ మార్చవలసి వచ్చిన పైప్లైన్ ప్రమాదవస్ పగిలిన అప్పుడు పరిస్థితి ఏమిటి ? ఆ రోజున ఆ ఇంటి స్థలంలో మరమత్తులు చేయాలన్న పైప్ లైన్ మార్చాలన్న సమస్యలు ఎదురవుతాయి అలాగే ఆర్ అండ్ బి అధికారులు ఆ ప్రాంతంలో రోడ్డు వెడల్పులు చేయాలన్న రోడ్డు మరమ్మతు చేయాలన్న ఇళ్ల నిర్మాణం ఉండటంతో ఇది కొంత అవరోధకంగా ఏర్పడే పరిస్థితి ఉంటుంది.

ఇంత జరుగుతున్న ఆ వేపు అధికారులు కన్నెత్తి చూడకపోవడానికి గల కారణాలు ఏమిటి...?

గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం జరుగుతున్న ఆ ఇల నిర్మాణానికి అనుమతులు లేకుండా మట్టి నింపి కరెంటు ఏర్పాటు చేసుకుని బెల్ట్ షాపులు నిర్వహిస్తూ ఉన్నారు . మరికొందరు దాబాలు నిర్వహిస్తున్నారు. ఇల్లు జరుగుతున్న క్షేత్రస్థాయిలో ఉండే గ్రామపంచాయతీ చర్యలు తీసుకోలేదు సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఆవైపు కన్నేటి చూడలేదు మిషన్ భగీరథ వారు ఆ వైపు రాను లేదు కారణమేమిటో అధికారులే ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకు రావట్లేదు వారికి కబ్జాదానికి మధ్య ఒప్పందాలు ఏమైనా జరిగాయా ముడుపులు ఏమైనా అందాయా అందుకే ఆ వైపు రావడం లేదా చర్యలు తీసుకోవడం లేదా ఇలాంటి విమర్శలు కూడా వారిపై వస్తూ ఉన్నాయి.

ఇకనైనా ఈ ప్రాంతంలో జరుగుతున్న కబ్జాలపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించి సంబంధిత అధికారులు ఎవరైతే వారికి నహకరిన్తున్నారు వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇటువంటి కబ్జాలకు ప్రోత్సహిస్తున్నారు వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని అనుమతి లేని అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలకు విద్యుత్ సరఫరా ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎటువంటి ప్రభుత్వ భూములు ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు

సూర్యాపేటలో ఘనంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం: డిఎంహెచ్వో



సూర్యాపేట వేం: 31(వుదయం ప్రతినిధి)ఆకర్షణల ముసుగును తొలగించి.. పొగాకు వ్యసనాన్ని అడ్డుకుందాం' అనే నినాదంతో సూర్యాపేట జిల్లాలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంబేద్కర్ నగర్లో జరిగిన ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే ప్రాణాంతక వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. రంగురంగుల ప్యాకేజింగ్, సువాసనలతో కూడిన ఫ్లేవర్డ్ సిగరెట్లు, ఇ-సిగరెట్ల వంటి ఆధునిక రూపాలతో యువత, పిల్లలు ఆకర్షితులై వ్యసనానికి బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.సిగరెట్లు, బీడీలు, గుట్కా, ఖైనీ, జర్దా వంటి పొగాకు ఉత్పత్తులను నమలడం లేదా ధూమపానం చేయడం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండెపోటు, పక్షవాతం, తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులు వస్తాయని తెలిపారు. ముఖ్యంగా పాసివ్ స్మోకింగ్ వల్ల గర్భిణులు, చిన్న పిల్లలు తీవ్ర ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారని వివరించారు.విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై కఠిన నిబంధనలు అమల్లో ఉన్నాయని, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. పొగాకు వ్యసనం నుండి బయటపడాలనుకునే వారి కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లోని 'టొబాకో సెసేషన్ సెంటర్స్' ద్వారా ఉచిత కౌన్సెలింగ్, మందులు అందిస్తున్నామని వెల్లడించారు.కార్యక్రమం ముగింపులో డాక్టర్ వెంకటరమణ పొగాకు ఉత్పత్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ముట్టబోమని, తమ పరిసర ప్రాంతాల ప్రజలను కూడా చైతన్యపరుస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎంహెచ్వో డా. జి. చంద్ర శేఖర్, టిబి యూనిట్ ఆఫీసర్ డా. పి. వెంకట పాపిరెడ్డి, పిహెచ్సి వైద్యాధికారి డా. అమూల్య, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీ వి. సంజీవ్ రెడ్డి, సిహెచ్ఓ శ్రీనివాస రాజు, డిపిసి శ్రీ లక్ష్మీ నారాయణ, సూపర్వైజర్ జానకమ్మ, హెల్త్ అసిస్టెంట్లు కృష్ణమూర్తి, ప్రసాద్, ఆనంద్, సైదులు, టి.బి సూపర్ వైజర్ వసుమతి, మాధవరెడ్డి, మధు, అంబేద్కర్ నగర్ పి హెచ్ సి సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ జేఏసి తో ప్రభుత్వం చర్చలు జరపాలి

ఆర్ ఇ ఏ టి ఉప అధ్యక్షులు డిమాండ్. ఉద్యోగులు ఆందోళన చెందుతూ అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు.



దమ్మపేట మే 31 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వం ప్రకటించిన2000 కోట్లు రిటైర్డ్ ఉద్యోగులకు కంటి తుడుపే!లి 100% జిపిఎఫ్ చెల్లించిన మనడం అవాస్తవం.లి కమ్యూటేషన్ కూడా రాలేదు.లి ఆందోళనలో రిటైర్డ్ ఉద్యోగులు ఉపాధ్యాయులు. తెలంగాణ జేఏసీకి ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం నిన్న 2000 కోట్లను విడుదల చేస్తూ 2024 మార్చ్ నుండి రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను విడుదల చేస్తున్నామని అందులో ముఖ్యంగా జిపిఎఫ్ 2025 అక్టోబర్ వరకు 100% వస్తుందని, కమ్యూటేషన్ కూడా 2025 మే వరకు వంపిణీ జరిగిందని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ చాలామంది రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బకాయిలు రాక ఆందోళన చెందుతున్నారని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపఅధ్యక్షులు గడ్డం ముత్యం నంగెడ్ల కనకదుర్గ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రకటించినట్లుగా జిపిఎఫ్ 100% రాలేదని, కేవలం 2025 మార్చి వరకు మాత్రమే కొందరికి వచ్చిందని అదేవిధంగా కమ్యూటేషన్ కూడా మార్చి 2025 వరకు చాలా తక్కువ మందికి వచ్చాయని అన్నారు. ప్రభుత్వం ఏజీ జిపిఎఫ్ 100% ప్రకటించి జెడ్పి జిపిఎఫ్ ను విస్మరించినదని తప్పుడు ప్రచారాలతో రిటైర్డ్ ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే వారికి రావలసిన బకాయిలను 100 రోజుల్లో ఏక మొత్తంగా చెల్లించాలని నంగిడ్ల కనకదుర్గ మరియు గడ్డం ముత్యం , ప్రభుత్వాన్ని కోరారు

భరణిపాడు ఓణీల, పంచకట్టు వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి మే 31 (వుదయం ప్రతినిధి)వేంసూర్ మండల పరిధిలోని భరణిపాడులో గొల్లపూడి మురళీకృష్ణ – రేణుక గార్ల కుమార్తె, కుమారుడు పూజిత, పవన్ తేజ ల ఓణీల మరియు పంచకట్టు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల వెంకటరెడ్డి మందపాటి మహేశ్వర్ రెడ్డి మందపాటి వెంకటరెడ్డి పగుట్ల వెంకటేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చ



దమ్మపేట మే 31 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన శ్రీ శ్రీనివాన కల్యాణ మహోత్సవంలో లిఅశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం చిన్నగొల్లగూడెం గ్రామంలో మచ్చల వెంకటేష్ మనవడి అన్నప్రాసన వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. మెచ్చ నాగేశ్వరరావు తో పాటు జలగం వాసు ,సర్పంచ్ యాట్ల రామ్ దాస్ ,గాజునోయిన యేసుబాబు ,ఉప సర్పంచ్ ముత్తిన రామకృష్ణ,రూపా రాంబాబు ,మేడి వెంకటరావు ,మేకల వెంకటేశ్వరరావు , వాసం పండు ,చిక్కాల రవీందర్ ,తోట శ్రీను ,పకిరం అశోక్ ,మూర్తి ,శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డులు అందజేయడం అభినందనీయం:మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం.



మధిర మే 31, వుదయం ప్రతినిధి: మధిర సేవా సమితి ఆధ్వర్యంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డులు అందజేయడంఅభినందనీయమని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం పేర్కొన్నారు.ఆదివారం మధిర పట్టణములోని వాసవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొనివిద్యార్థులనుఅభినందించారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని,భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ఇటువంటి సత్కారాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.గత అనేక సంవత్సరాలుగా మధిర సేవాసమితి సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థుల ప్రోత్సాహానికి కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు.విద్యా రంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి సత్కరించడం ద్వారా సమాజానికి మంచి సందేశం అందిస్తున్నారని ప్రశంసించారు.ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలనుఅధిరోహించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు,విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు,ప్రధాన కార్యదర్శి ముప్వా రామకృష్ణ,మధిర మునిసిపల్ వైస్ చైర్మన్ కొనదని కుమార్,జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు,శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్ష కార్యదర్శులు కురువెళ్ల కృష్ణ,నాళ్ల శ్రీనివాసరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు మిర్యాల వెంకటరమణ గుప్తా,పుల్ల ఖండం చంద్రశేఖర్,మాధవరపునాగేశ్వరరావు,కోశాధికారి లింగంపల్లి అప్పారావు,మధిర పట్టణ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంగవీటి రాజశేఖర్, చారుగుండ్ల నరసింహమూర్తి,పౌర సమాచార సేవా కేంద్రం అధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు,గోండెల ముత్తయ్య,యర్రా లక్ష్మణరావు, నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ అధినేత భువనగిరి నారాయణరావు,చల్లా సత్యనారాయణ,నకిరికంటి గోవిందు,షేక్ జహంగీర్14వ వార్డు కౌన్సిలర్ శ్రీపాలశెట్టి వెంకట్రావు,చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్,గార్లపాటి సత్యనారాయణ,వేముల నవీన్ కుమార్,గాలి ప్రసాద్,నేరెళ్ల శ్రీనివాసరావు, జల్లారాధాకృష్ణమూర్తి, చెడేరామకోటేశ్వరరావు, బనవరాజువానుదేవరావు,కాజాచక్రధరరావు,జింకల కోటేశ్వరరావు,రేగళ్ల బ్రహ్మారెడ్డి,యారమలకోటిరెడ్డి,భూసా కోటేశ్వరరావు,కోలగాని ప్రసాద్, కొల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చ



దమ్మపేట మే 31 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన శ్రీ శ్రీనివాన కల్యాణ మహోత్సవంలో లిఅశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం చిన్నగొల్లగూడెం గ్రామంలో మచ్చల వెంకటేష్ మనవడి అన్నప్రాసన వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. మెచ్చ నాగేశ్వరరావు తో పాటు జలగం వాసు ,సర్పంచ్ యాట్ల రామ్ దాస్ ,గాజునోయిన యేసుబాబు ,ఉప సర్పంచ్ ముత్తిన రామకృష్ణ,రూపా రాంబాబు ,మేడి వెంకటరావు ,మేకల వెంకటేశ్వరరావు , వాసం పండు ,చిక్కాల రవీందర్ ,తోట శ్రీను ,పకిరం అశోక్ ,మూర్తి ,శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

పొగ మానవ జీవితానికి పెద్ద సెగ: డాక్టర్ పృథ్వీరాజ్.





మధిర మే 31 వుదయం ప్రతినిధి: మనిషి వ్యసనాల్లో దూమపానం ఒక ప్రమాదకర సమస్య. దీనిని నివారించక పోతే రానున్న రోజుల్లో మానవ మనుగడకు పెద్ద సమస్యగా మారవచ్చు అని పీహెచ్ సీ దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్, పారా మెడికల్ సిబ్బంది అన్నారు. ఆదివారం ప్రపంచపొగాకు నిషేధ దినోత్సవం సందర్భంగా శనివారం, ఆదివారం వలు చోట్ల దూమపానం,పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు గురించి దెందుకూరు,మధిర ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించారు. పొగత్రాగటం,పొగాకు పదార్థాలు నమలటం క్యాన్సర్ వ్యాదులకు దారి తీస్తున్నది. కావున వీటికి దూరంగా ఉండాలి అని పలు సూచనలు చేయడం జరిగింది.జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు ఆదేశాల మేరకు పలుప్రాంతాల్లో జన సమూహంలో అవకాశం ఉన్నపుడు పారా మెడికల్ సిబ్బంది ద్వారా అవగాహన చేస్తున్నట్లు వారు తెలియ జేసినారు. ఈ కార్యక్రమములో డాక్టర్ చెరుకూరి దివ్యశృతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు,హెచ్ ఈఓ ననప గోవింద్ హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య వివిధ పారా మెడికల్ సిబ్బంది,ఒరిస్సా గిరిజన కూలీలు పాల్గొన్నారు.

ఐటీ బాసరలో సీటు సాధించిన మోంటిస్సోరి హైస్కూల్ విద్యార్థిని జశ్విత శ్రీ

పాఠశాలకు మరో ప్రతిష్టాత్మక విజయం




సూర్యాపేట, మే 31 (వుదయం ప్రతినిధి)పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో ఉన్న మోంటిస్సోరి హైస్కూల్ విద్యార్థిని బి. జశ్విత శ్రీ తాజాగా ప్రకటించిన ఐటీ బాసర (=+ఖఖ) ప్రవేశ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి సీటు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రణబోతు రవీందర్ రెడ్డి మరియు సుజిత జశ్విత శ్రీని ప్రత్యేకంగా అభినందించారు. జశ్విత శ్రీ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఈ విజయాన్ని సాధించడం అభినందనీయమని, ఈ విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రత్యేక శిక్షణ అందించడం వల్లే ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు. జశ్విత శ్రీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయులు, ఆమె ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని జశ్విత శ్రీని అభినందించారు.

థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు ఎలాంటి ఆహారాలను తీసుకోవాలి..

శరీరంలోని జీవక్రియలను నియంత్రించే ముఖ్యమైన ఎండోక్రైన్ గ్రంథుల్లో థైరాయిడ్ ఒకటి. ఈ గ్రంథి సక్రమంగా పనిచేయకపోతే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా దేశంలో థైరాయిడ్ సంబంధిత సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అందుకే థైరాయిడ్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సరైన ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. థైరాయిడ్ గ్రంథికి సంబంధించిన వ్యాధులు ప్రధానంగా రెండు రకాలుగా ఉంటాయి. థైరాయిడ్ హార్మోన్లు తక్కువగా ఉత్పత్తి కావడం వల్ల హైపో థైరాయిడిజం వస్తుంది. ఇది మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. మరోవైపు, థైరాయిడ్ హార్మోన్లు అధికంగా ఉత్పత్తి అయితే హైపర్ థైరాయిడిజం ఏర్పడుతుంది. ఈ రెండు పరిస్థితులపై కూడా ఆహారపు అలవాట్లు గణనీయమైన ప్రభావం చూపుతాయి. హైపోథైరాయిడిజం ఉన్నవారు ఉన్నవారు అధికంగా అయోడిన్ తీసుకోవడం వల్ల సమస్యలు పెరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్త అవసరం. సెలీనియం అనే ఖనిజం థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి తోడ్పడటంతో పాటు గ్రంథిని ఆక్సిడేటివ్ ఒత్తిడి నుంచి రక్షిస్తుంది. ట్యూనా చేప, గుడ్లు, బ్రెజిల్ నట్స్, పప్పుధాన్యాలు, సార్డిన్ చేపలు, ఓట్స్ వంటి ఆహారాల్లో సెలీనియం లభిస్తుంది. అయితే అధికంగా సెలీనియం తీసుకోవడం వల్ల విషపూరిత ప్రభావాలు కలిగే ప్రమాదం ఉంటుంది.

జింక్ లోపం కూడా థైరాయిడ్ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుంది. గుమ్మడికాయ గింజలు, ఆయిస్టర్‌లు, నట్స్, పప్పుధాన్యాలు జింక్‌కు మంచి వనరులు. అయితే వైద్యుల సలహా లేకుండా అధిక మోతాదులో జింక్ తీసుకోవడం వల్ల దుష్ప్రభావాలు తలెత్తే అవకాశం ఉంటుంది. విటమిన్ డి, విటమిన్ బి12, ఐరన్, మెగ్నీషియం లోపాలు



మెడి
టరేనియన్ డైట్‌ను అనుసరించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహార విధానంలో పండ్లు, కూరగాయలు, బ్రౌన్ రైస్, ఓట్స్, బార్లీ, సంపూర్ణ గోధుమలు, గింజలు, నట్స్, అలివ్ ఆయిల్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు, అలాగే బీన్స్, చేపలు, కోడి మాంసం, పెరుగు, చీజ్ వంటి ప్రోటీన్ ఆహారాలు ఉంటాయి. ఈ డైట్‌లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు థైరాయిడ్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అలాగే ప్రాసెస్ చేయని సహజ ఆహారాలతో కూడిన పాలియో డైట్ కూడా ఉపయోగకరంగా ఉంటుంది. అయితే బ్రోకోలీ, కాలీఫ్లవర్, ముల్లంగి, క్యాబేజీ వంటి క్రూసిఫెరస్ కూరగాయలను పచ్చిగా ఎక్కువగా తినడం వల్ల థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. థైరాయిడ్ హార్మోన్ల తయారీలో అయోడిన్ కీలకమైన పాత్ర పోషిస్తుంది. అయోడిన్ లోపం హైపోథైరాయిడిజానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా భావిస్తారు. అయోడైజ్డ్ ఉప్పు వాడని వారు, పూర్తిగా వెగన్ ఆహారం తీసుకునేవారు, గర్భిణులు అయోడిన్ లోపానికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంటుంది. సముద్రపు శైవలాలు, సముద్ర ఆహారం, పాల ఉత్పత్తులు, గుడ్లు కూడా అయోడిన్‌కు మంచి వనరులు. అయితే హషిమోటో థైరాయిడిటిస్ వంటి ఆటోఇమ్యూన్ థైరాయిడ్ సమస్యలు

కూడా
హైపోథైరాయిడిజం ప్రమాదాన్ని పెంచుతాయి. సూర్యరశ్మి, కొవ్వు అధికంగా ఉండే చేపలు, గుడ్డు పచ్చసొన, పాల ఉత్పత్తులు విటమిన్ డికి మంచి వనరులు. విటమిన్ బి12 ప్రధానంగా జంతు ఆధారిత ఆహారాల్లో లభిస్తుంది. గుమ్మడికాయ గింజలు, అవిసె గింజలు, చియా గింజలు, బాదం, జీడిపప్పు, ఆకుకూరలు, అరటిపండ్లు, పెరుగు వంటి ఆహారాల్లో మెగ్నీషియం సమృద్ధిగా ఉంటుంది. పాలకూర, ఫోర్టిఫైడ్ సిరియల్స్, సముద్ర ఆహారం, శనగలు, టోఫూ వంటి ఆహారాల్లో ఐరన్ లభిస్తుంది. ఐరన్ అధికంగా ఉన్న ఆహారాలతోపాటు నిమ్మ, నారింజ వంటి సిట్రస్ పండ్లు తీసుకుంటే శరీరం ఐరన్‌ను మరింత సమర్థంగా గ్రహిస్తుంది. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు ముఖ్యంగా అల్ట్రా–ప్రాసెస్డ్ ఆహారాలను తగ్గించడం మంచిది. ఇవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను పెంచే అవకాశం ఉంది. హైపర్ థైరాయిడిజం ఉన్నవారు అధిక అయోడిన్, కెఫిన్, సోయా ఉత్పత్తులు, గ్లూటెన్ ఎక్కువగా ఉండే ఆహారాలను పరిమితం చేయాలి. సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, ఒత్తిడిని తగ్గించే పద్ధతులు, తగినంత నిద్ర, ఆరోగ్య పరీక్షలు, అనారోగ్యకరమైన ఆహారాలకు దూరంగా ఉండటం ద్వారా థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగ్గా కాపాడుకోవచ్చు.

చక్కని ఆరోగ్యం

వాంగీ బాత్ పౌడర్ ఇంట్లోనే!



విందు భోజనాల్లో మనకు చాలా నచ్చేది వాంగీ బాత్. అందుకోసం అప్పటికప్పుడు మసాలాలు వేయించి, దంచాల్సిన అవసరం లేకుండా ఇన్‌స్టంట్ పౌడర్ గనుక ఉంటే పని సులువైపోతుంది.

ఈ పౌడర్ కోసం... ధనియాలు – 4 టేబుల్ స్పూన్లు, శనగపప్పు – 2 టేబుల్ స్పూన్లు, మినప్పప్పు – టేబుల్ స్పూన్, ఎండుమిర్చి – 10, గసగసాలు – స్పూన్, జీలకర్ర – ఒకటిన్నర స్పూన్లు, మిరియాలు – అర స్పూన్, దాల్చినచెక్క – అంగుళం ముక్క, లవంగాలు – 3, యాలకులు – 2, కరివేపాకు – 3 రెబ్బలు, కొబ్బరిపొడి – 2 టేబుల్ స్పూన్లు, చింతపండు – చిన్న నిమ్మకాయ పరిమాణం, ఉప్పు – రుచికి తగినంత తీసుకోవాలి. ఎలా చేయాలంటే... చింతపండులో గింజలు తీసేయాలి. కడాయిలో శనగ, మినప్పప్పులను దోరగా వేయించాలి. వాటిని పళ్లెంలోకి తీసి.. దాల్చినచెక్క, జీలకర్ర, మిరియాలు, ధనియాలు యాలకులు, లవంగాలు వేయాలి. అవి వేగాక.. ఎండుమిర్చి, కరివేపాకులను వేయించాలి. అన్నీ చక్కగా వేగి.. మంచి వాసన వస్తుండగా వాటిని కూడా పళ్లెంలోకి తీయాలి. ఇప్పుడు కొబ్బరిపొడి కడాయిలో వేసి కొన్ని క్షణాలు కలియతిప్పి సెగ తీసేయాలి.

వేయించిన దినుసులన్నీ చల్లారాక.. జార్‌లో వేసి పొడి చేయాలి. తర్వాత చింతపండు, ఉప్పు చేర్చి మరోసారి గ్రైండ్ చేయాలి. అందులో కొబ్బరిపొడి జతచేయాలి. అంతే.. వాంగీ బాత్ పొడి సిద్ధమైపోతుంది. మనం సులభంగా తయారు చేసుకోగల ఈ పొడరును గాలి చొరవడని సీసాలోకి తీసి.. ఫ్రిజ్‌లో భద్రం చేసుకుంటే వారం పది రోజులు నిలవుంటుంది. ఈ ఇన్‌స్టంట్ పౌడర్ రెడీగా ఉంటే.. వాంగీ బాత్ చేయడం సులువవుతుంది.

క్యారెట్ పుదీనా పానీయం



ఎండా కాలం చల్ల చల్లగా ఏమైనా తాగాలనిపించడం సహజం. అలాంట ప్పుడు బత్తాయి రసం, మ్యాంగో జ్యూస్ లాంటివి కాకుండా.. కొంచెం భిన్నమైన రుచిని ఆస్వాదించాలి– అనుకుంటే క్యారెట్ పుదీనా పానీయం ట్రై చేయండి..

కావలసినవి: క్యారెట్ ముక్కలు – అర కిలో, పుదీనా – కప్పు, అల్లం – అంగుళం ముక్క, వేయించిన జీలకర్ర పొడి – రెండు స్పూన్లు, నిమ్మరసం – నాలుగు టేబుల్ స్పూన్లు, తేనె – కప్పు, ఉప్పు – చిటికెడు, నీళ్లు – రెండు కప్పులు

తయారీ: క్యారెట్ ముక్కలను కడిగి ముక్కలుగా కోయాలి. వాటికి పుదీనా, అల్లం, కప్పు నీళ్లు జోడించి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని పల్చని వస్త్రంలో వేసి వడకట్టి రసం తీసుకోవాలి. మిగిలినదానికి మరో కప్పు నీళ్లు జతచేసి మళ్లీ వడకట్టాలి. ఈ మొత్తం రసాన్ని మందమైన గిన్నెలో పోసి మధ్యస్థమైన సెగ మీద ఉంచాలి. తెర్లుతున్నప్పుడు తేనె, జీలకర్ర పొడి, ఉప్పు జోడించాలి. సన్నసెగ మీద సుమారు పది నిమిషాలు మరిగించి.. కాస్త చిక్కగా అయ్యాక స్టౌ ఆఫ్ చేయాలి. చల్లారిన తర్వాత నిమ్మరసం కలపాలి. ఈ చిక్కటి పానీయాన్ని శుభ్రమైన గాజు సీసాలోకి తీసి రిఫ్రిజిరేటర్‌లో భద్రం చేసుకుంటే.. ఒక వారం నిలవుంటుంది. తాగదలచినప్పుడు.. గ్లాసు నీళ్లలో రెండు స్పూన్ల తయారు చేసుకున్న కాన్‌సన్ట్రేట్ కలిపితే సరిపోతుంది. అందులో కొద్దిగా సబ్జా గింజలు, రెండు ఐస్ క్యూబ్స్ వేసుకుంటే మరింత ప్రత్యేకంగా ఉంటుంది. సోడాతో కలిపి కూడా తాగవచ్చు. సమయానికి తేనె లేకుంటే బెల్లం వేసుకోవచ్చు.

వేసవి తాపాన్ని తగ్గించే గుల్కంద్!

ఎండలు మండిపోతున్నప్పుడు శరీరాన్ని చల్లబరిచే అద్భుతమైన ఆయుర్వేద ఔషధం గుల్కంద్. గులాబీ రేకులు, చక్కెర కలయికతో తయారయ్యే ఈ తీపి మిశ్రమం రుచికరమే కాదు, ఆరోగ్యకరం కూడా! ఈ కాలంలో ఒంట్లో వేడి చేయడం సహజమే. పెదాలు ఆరడం, మూత్రం రాకపోవడం, విసర్జన సమయంలో మంట... వంటి సమస్యలు చాలానే కనిపిస్తాయి. ఇలాంటప్పుడు ఓ చెంచా గుల్కంద్ తిని చూడండి. ఇది సహజ కూలెంట్‌లా పనిచేసి పిత్త దోషాన్ని తగ్గిస్తుంది. శరీరాన్ని చల్లబరుస్తుంది. వేడివల్ల వచ్చే లక్షణాలన్నీ త్వరగా తగ్గుముఖం పడతాయి. నెలసరి సమయంలో వచ్చే విపరీతమైన కడుపు నొప్పి, అధిక రక్తస్రావాన్ని తగ్గించడంలో గుల్కంద్ బాగా పనిచేస్తుంది.

చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది. రాత్రి పడుకునే ముందు గ్లాసు గోరువెచ్చని పాలలో చెంచా గుల్కంద్ కలుపుకొని తాగండి. దీనివల్ల గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. హాయిగా నిద్ర పడుతుంది. గుల్కంద్‌ను మజ్జిగలో లేదా లస్సీలో కలిపి కూడా తీసుకోవచ్చు.



ఎండలు.. జాగ్రత్తలు తప్పనిసరి

ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. భారత వాతావరణ శాఖ ఇప్పటికే హీట్‌వేవ్ హెచ్చరికలు జారీ చేయగా, ఉష్ణోగ్రతలు 44 నుంచి 46 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతున్నాయి. ఈ తీవ్రమైన వేడి ప్రజలఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా వృద్ధులు,చిన్నారులు, బయట పనులు చేసే కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రుల్లో కూడా వేడి కారణంగా వచ్చే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతున్నట్లు వైద్య వర్గాలు చెబుతున్నాయి. గత కొన్ని వారాలుగా ఆసుపత్రుల ఔట్ పేషెంట్ విభాగాలు, అత్యవసర విభాగాలకు డీహైడ్రేషన్, హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్ ప్రారంభ లక్షణాలతో బాధపడుతున్న రోగులు అధికంగా వస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఎండ తీవ్రత కొనసాగితే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. మధ్యతరహా నుంచి పెద్ద ఆసుపత్రుల వరకు ప్రతిరోజూ సుమారు 10 నుంచి 15 మంది వరకు వేడి సంబంధిత సమస్యలతో చికిత్స కోసం వస్తున్నారని సమాచారం. ముఖ్యంగా వరుసగా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే రోజులలో కేసులు మరింత పెరుగుతున్నాయని చెబుతున్నారు. వీరిలో కొంతమందిని ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందించాల్సి వస్తోంది. 60 ఏళ్లు దాటిన వృద్ధులు, డయాబెటిస్ లేదా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. అలాగే 20 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన బయటి పనులు చేసే కార్మికులు కూడా హీట్‌వేవ్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నారులు తగినంత నీరు తాగకపోవడం, పూర్తిగా సంరక్షకులపై ఆధారపడటం వల్ల ప్రమాదానికి గురవుతున్నారని నిపుణులు చెబుతున్నారు.



అధిక బరువును త్వరగా తగ్గించుకోవాలని చూస్తున్నారా..

అధిక బరువు కారణంగా తలెత్తే అనారోగ్య సమస్యలపై అవగాహన రావడంతో చాలా మంది బరువు తగ్గే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం బరువు తగ్గడం చాలా మందికి ప్రధాన ఫిట్‌నెస్ లక్ష్యంగా మారింది. అయితే త్వరగా బరువు తగ్గడం ఆరోగ్యానికి మంచిదే అనుకోవడం తప్పని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వేగంగా బరువు తగ్గే ప్రయత్నాలు శరీరానికి అనేక రకాల నష్టాలను కలిగించే అవకాశం ఉందని అంటున్నారు. బరువు తగ్గడం విజయంగా కనిపించినా, లోపల శరీరం బలహీనపడే ప్రమాదం ఉందని సూచిస్తున్నారు. వేగంగా బరువు తగ్గితే కేవలం కొవ్వు మాత్రమే కాదు, కండరాలు, ఎముకల దృఢత్వం, శరీర బలం కూడా తగ్గిపోతాయి. బయటకు శరీరం సన్నగా కనిపించినా, లోపల శక్తి తగ్గిపోవడం ప్రారంభమవుతుంది. దీనివల్ల భవిష్యత్తులో అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం పెరుగుతుంది. త్వరగా బరువు తగ్గడం వల్ల ప్రధానంగా కండరాల నష్టం ఎక్కువగా జరుగుతుంది. ముఖ్యంగా



సరిపడా ప్రోటీన్ తీసుకోకపోవడం, వ్యాయామం చేయకపోవడం వల్ల శరీరంలోని లీన్ మజిల్ మాస్ వేగంగా తగ్గిపోతుంది. దీనిని సార్కోపీనియా అని పిలుస్తారు. ఇది శరీర బలాన్ని దెబ్బతీస్తుంది. అలాగే ఎముకలపై పడే ఒత్తిడి తగ్గిపోవడం, పోషకాహార లోపాలు కలగడం వల్ల ఎముకల దృఢత్వం కూడా తగ్గుతుంది. దీని కారణంగా ఫ్రాక్చర్ ప్రమాదం పెరుగుతుంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధుల్లో ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కండరాలు శరీర మెటబాలిజంలో కీలక పాత్ర పోషిస్తాయి. అవి తగ్గిపోతే మెటబాలిజం మందగిస్తుంది. దీంతో భవిష్యత్తులో బరువు తగ్గడం కష్టమవుతుంది. మరోవైపు తిరిగి బరువు పెరగడం మాత్రం చాలా సులభమవుతుంది. ఇది ఆరోగ్యానికి మరింత ప్రమాదకరంగా మారుతుంది. ఆహారం తగ్గించడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు కూడా తక్కువగా అందుతాయి. ఐరన్, విటమిన్ బి12, విటమిన్ డి, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాల లోపం వల్ల అలసట, బలహీనత, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. వేగంగా బరువు తగ్గిన వారిలో సాధారణంగా బలహీనత, అలసట, రోజువారీ పనులు చేయడంలో ఇబ్బంది, త్వరగా గాయాలు కావడం వంటి సమస్యలు కనిపిస్తాయి. కండరాల బలం తగ్గిపోవడం వల్ల పడిపోవడం, గాయపడే ప్రమాదం కూడా పెరుగుతుంది. అదేవిధంగా శరీరంలో ఇన్సులిన్ స్పందన తగ్గి, భవిష్యత్తులో జీవక్రియ సంబంధిత వ్యాధుల ప్రమాదం కూడా పెరిగే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యంగా బరువు తగ్గాలంటే సరైన విధానాన్ని అనుసరించడం చాలా ముఖ్యం. శరీర బరువు ప్రతి కిలోకు 1.2 నుంచి 1.6 గ్రాముల వరకు ప్రోటీన్ తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. వారానికి మూడు నుంచి నాలుగు సార్లు రెసిస్టెన్స్ ట్రైనింగ్ లేదా బలం పెంచే వ్యాయామాలు చేయడం వల్ల కండరాలు కాపాడుకోవచ్చు. అలాగే శరీరానికి అవసరమైన సూక్ష్మ పోషకాలు అందేలా సమతుల ఆహారం తీసుకోవాలి. అవసరమైతే వైద్యుల సలహాతో సప్లిమెంట్లు వాడవచ్చు. బరువు తగ్గే సమయంలో కండరాల స్థాయి, ఎముకల దృఢత్వం, మెటబాలిజం వంటి అంశాలను క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. త్వరగా బరువు తగ్గడమే లక్ష్యం కాకుండా, ఆరోగ్యంగా, బలంగా మారడమే అసలు లక్ష్యంగా ఉండాలని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. సరైన ఆహారం, క్రమబద్ధమైన వ్యాయామం, వైద్యుల పర్యవేక్షణతో బరువు తగ్గితేనే దీర్ఘకాలికంగా ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని చెబుతున్నారు.

నిమ్మతో నిగనిగలాడే మెరిసే అందం..

సాధారణంగా చుండ్రు, బ్లాక్‌హెడ్స్, నిర్జీవమైన చర్మం వంటి సమస్యలకు ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ వాడుతుంటారు. అయితే, వీటన్నింటికీ మన వంటింట్లో ఉండే నిమ్మకాయతోనే సులభంగా చెక్ పెట్టవచ్చు. నిమ్మకాయలో ఉండే విటమిన్–సి చర్మాన్ని, జుట్టును ఆరో గ్యంగా ఉంచడంలో అద్భుతంగా పని చేస్తుంది. రాత్రి పడుకునే ముందు బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రాంతంలో కొద్దిగా నిమ్మ రసం రాయాలి. ఉదయాన్నే చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. బ్లాక్‌హెడ్స్ పూర్తిగా తగ్గే వరకు ఈ



చిట్కా పాటించవచ్చు. పొడి చర్మం ఉన్నవారు ఆలివ్ ఆయిల్, నిమ్మరసం, తేనె కలిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకోవాలి. పది నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేస్తే చర్మం మృదువుగా మారుతుంది. నిర్జీవంగా మారిన జుట్టుకు మెరుపును తీసుకురావడానికి 3 చెంచాల నిమ్మరసం, అర కప్పు తేనె, ముప్పావు కప్పు ఆలివ్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని తడి జుట్టుకు రాసి, అరగంట తర్వాత తలస్నానం చేయాలి. చుండ్రు ఎక్కువగా ఉన్నప్పుడు 3 చెంచాల నిమ్మరసంలో ఒక గుడ్డు తెల్లసొన కలిపి తలకు పట్టించాలి. గంట తర్వాత తలస్నానం చేయాలి. నెల రోజుల పాటు ఇలా చేస్తే చుండ్రు సమస్య మాయమవుతుంది. కొరియాకు చెందిన జోసెయోన్ రాజవంశంలోని మహిళలు తమ అందాన్ని పెంచుకోవడానికి పులియబెట్టిన బియ్యపు నీటిని చర్మ టానిక్‌గా ఉపయోగించేవారు. అమినో యాసిడ్లు, విటమిన్లు, పిండిపదార్థాలు పుష్కలంగా ఉండే ఈ నీరు చర్మాన్ని సహజంగా మెరిసేలా చేస్తుంది. దీనిని అప్పట్లో మిగ్వామ్ అని పిలిచేవారు. ఈ నీరు మురికిని, మృతకణాలను సున్నితంగా తొలగిస్తుంది. బియ్యపు నీటిని పులియబెట్టడం వల్ల అందులో పిటెరా వంటి యాంటీఆక్సిడెంట్లు పెరుగుతాయి. ఇవి ముడతలను తగ్గించి, చర్మం ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. ఎండ వల్ల దెబ్బతిన్న చర్మానికి మంచి ఉపశమనాన్ని ఇస్తాయి. ప్రముఖ హెయిర్ కేర్ బ్రాండ్ 'చి' సరికొత్త సాంకేతికతతో కూడిన హెయిర్ స్టైలింగ్ సాధనాలను మార్కెట్లోకి విడుదల చేసింది. జుట్టును స్టయిలింగ్ చేయడంతో పాటు రక్షణ ఇచ్చేలాగా 'కెరాటిన్' ప్రొటీన్‌ను ఈ పరికరాలలో పొందుపరచారు. ఈ కెరాటిన్ ఎన్‌హ్యాన్స్‌డ్ ప్రొడక్ట్ లైన్‌లో స్టైలర్, హెయిర్ డ్రైయర్, స్టైయిటెనర్ వంటి మల్టీఫంక్షనల్ గాడ్జెట్స్ ఉన్నాయి. సాధారణంగా హెయిర్ స్టైయిటెనింగ్, డ్రైయింగ్ చేసినప్పుడు వేడి వల్ల జుట్టు దెబ్బతినే అవకాశం ఉంటుంది. కానీ, ఈ సరికొత్త టూల్స్ స్టయిలింగ్ ప్రక్రియలోనే కెరాటిన్‌ను జుట్టుకు అందిస్తాయి. దీనివల్ల జుట్టుకు మెరుపు వస్తుంది. జుట్టులోని తేమ తగ్గిపోకుండా ఉంటుంది.

ముఖ్యంగా పొడి బారిన, కలరింగ్ చేయించుకున్న జుట్టు ఉన్నవారికి ఈ టూల్స్ ఎంతో మేలు చేస్తాయి. ఈ పరికరాలలో ఉపయోగించిన సెరామిక్ హీటింగ్ ఎలిమెంట్స్, అయాన్ జనరేషన్ టెక్నాలజీ కారణంగా జుట్టు కుదుళ్లకు వేడి వల్ల జరిగే నష్టం చాలా వరకు తగ్గుతుంది. ఇది మల్టీ–ఫంక్షనల్ స్టైలర్ కావడంతో ఈ కలెక్షన్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఒకే పరికరంతో జుట్టును ఆరబెట్టుకోవడానికీ, కర్లింగ్‌కు, బ్రషింగ్ చేసుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది. ప్రముఖ హెయిర్ కేర్ బ్రాండ్ 'చి' సరికొత్త సాంకేతికతతో కూడిన హెయిర్ స్టైలింగ్ సాధనాలను మార్కెట్లోకి విడుదల చేసింది.

సైయెంట్ చేతికి టావో డిజిటల్

కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత ఇంజినీరింగ్ సేవల సంస్థ టావో డిజిటల్‌ను సైయెంట్ లిమిటెడ్ కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది. సుమారు రూ.2,070 కోట్ల(218 మిలియన్ డాలర్లు) ఎంటర్‌ప్రైజ్ విలువతో అమెరికా కేంద్రంగా ఉన్న టావో డిజిటల్‌కు చెందిన 100% వాటా సైయెంట్ చేతికి రానుంది. దీనికి సంబంధించి ఇరు సంస్థలూ ఒప్పందం కుదుర్చుకున్నట్లు సైయెంట్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు వెల్లడించింది. సంబంధిత నియంత్రణ అనుమతులు పూర్తి చేసుకున్న తర్వాత, ఈ కొనుగోలు ప్రక్రియ ఈ ఏడాది సెప్టెంబరు నాటికి పూర్తవుతుందని కంపెనీ అంచనా వేస్తోంది.

పసిడి కొనుగోలుదార్లలో మారుతున్న ధోరణి



పసిడి ధర అధిక స్థాయుల్లో కొనసాగుతుండటంతో కొత్త ఆభరణాలు కొనేందుకు పూర్తి మొత్తాన్ని వెచ్చించడానికి బదులు.. పాత వాటినే మార్చేసి, ఆ వచ్చిన డబ్బులకు మరికొంత కలిపి కొత్తవి తీసుకుందామనే ధోరణి ఇటీవల కొనుగోలుదార్లలో పెరుగుతోంది. పాత ఆభరణాలను మార్చి కొత్తవి తీసుకోవాలనే ఆలోచన ఇప్పటిదేమీ కాదు. అయితే ప్రజల్లో నెలకొన్న కొన్ని సందేహాలు, భయాల కారణంగా పసిడి ఆభరణాల మార్పిడి విషయంలో వాళ్లు వెనకడుగు వేస్తుంటారు. పసిడి స్వచ్ఛతను సరిగ్గా నిర్ధారిస్తారా? వేరొక నగల వ్యాపారి వద్ద కొన్న ఆభరణాలకు సరైన ధర ఇస్తారా? ఏవేవో రుసుముల పేరుతో ఛార్జీలు వేసి తుది విలువను తగ్గిస్తారా? అనే విషయాలపై ప్రజలు ఆందోళన చెందుతుంటారు. పాత ఆభరణాలను మార్చుకునే కుటుంబం అది నెక్లెస్ కావచ్చు లేదా ఏళ్ల పాటు దాచిపెట్టిన చిన్న, విరిగిన ముక్క కావచ్చు.. అందులోని ప్రతి గ్రాముకూ సహేతుక విలువను పొందాలనే కోరుకుంటుంది. పసిడి ధర అధిక స్థాయుల్లో కొనసాగుతున్నప్పుడు.. పాత ఆభరణాలను మార్చి కొత్తవి తీసుకోవడం మంచి ఆలోచనేనా? అంటే అవుననే అభిప్రాయం వినిపిస్తోంది. ప్రస్తుత అధిక ధరల వద్ద కొత్త డిజైన్లతో కూడిన ఆభరణాల కొనుగోలు కోసం.. పాత ఆభరణాల విలువను ఉపయోగించుకోవడానికి బంగారం మార్పిడి ప్రజలకు వీలు కల్పిస్తుంది. ఇది కొనుగోలు ఒత్తిడిని తగ్గించడంతో పాటు ఇప్పటికే ఉన్న పుత్తడి ఆస్తులను మరింత ఉపయోగకరంగా మారుస్తుంది. ఇది దేశానికి కూడా విస్తృత ప్రయోజనం చేకూరుస్తుంది. దేశం ప్రతి సంవత్సరం భారీ పరిమాణంలో బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్నందున, పాత ఆభరణాలను రీసైక్లింగ్ చేయడం, మార్పిడి చేసుకోవడం ద్వారా కొత్త దిగుమతులపై ఆధారపడటం తగ్గి, విదేశీ మారక నిల్వల వాడకాన్ని తగ్గిస్తుంది. దీనివల్ల పాత ఆభరణాల మార్పిడి అనేది కొనుగోలుదార్లకు భారాన్ని తగ్గించే ఆర్థికపరమైన నిర్ణయమే కాకుండా.. భారతదేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో పాలుపంచుకోవడానికి మరింత సమర్థమైన, సుస్థిరమైన మార్గంగా కూడా మారుతోంది.

బిజినెస్

ఏఐ, ఎంఎల్‌లో పెరిగిన నియామకాలు



దేశంలో కృత్రిమమేధ(ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్) విభాగాల్లో ఏప్రిల్‌లో 32% మేర నియామకాలు పెరిగినట్లు కేంద్ర ఆర్థిక శాఖ శనివారం విడుదల చేసిన నెలవారీ ఆర్థిక సమీక్ష నివేదిక వెల్లడించింది. దీని ప్రకారం 2025 ఏప్రిల్‌తో పోలిస్తే 2026 ఏప్రిల్‌లో వైట్‌కాలర్ ఉద్యోగాల నియామకాలు 6% మేర పెరిగాయి. ఇందుకు ఐటీయేతర రంగాలు ఊతమిచ్చాయి. ముఖ్యంగా బీమా రంగంలో 21%, బీపీఓ/ఐటీఈఎస్ రంగాల్లో 15%, స్థిరాస్తి రంగంలో 12%, వైద్య-ఆరోగ్య రంగంలో 11% మేర నియామకాలు పెరిగాయి. ఫ్రెషర్ల నియామకం 11% వృద్ధి చెందింది. ఇందుకు ఆతిథ్య, బీమా రంగాలు ఎక్కువ దోహదం చేశాయి. తయారీ రంగంలో ఉద్యోగ నియామకాలు 2025 ఏప్రిల్‌లో నెమ్మదించినా, 2026 ఏప్రిల్‌లో మాత్రం పురోగతి కనిపించింది. 15-29 ఏళ్ల వయసు మధ్య యువతలో నిరుద్యోగ రేటు ఏప్రిల్‌లో 15.3% మేర నమోదైంది. ఇది గ్రామీణ యువతలో 14.1% ఉండగా, పట్టణ యువతలో 18 శాతంగా ఉంది. అందులోనూ పట్టణ ప్రాంత పురుషుల్లో నిరుద్యోగ రేటు 15.9% మేర ఉండగా, మహిళల్లో 24.5% కనిపించింది. మహిళలకున్న ఇంటి బాధ్యతలు, రవాణాపరమైన ఇబ్బందులు ఇందుకు ప్రధాన కారణం. మొత్తంగా భారత్ కార్మిక మార్కెట్ స్థిరంగా సాగుతోంది. ఉద్యోగ కల్పన స్థాయి నుంచి క్రమంగా నాణ్యమైన ఉద్యోగాలవైపు పయనిస్తోంది. దేశీయ ఆర్థిక వ్యవస్థ బలంగానే సాగుతున్నట్లు ఈ ఆర్థిక నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగినా, సరఫరా వ్యవస్థలో ఇబ్బందులు ఎదురైనా, ఆర్థిక పరిస్థితులు సంక్లిష్టంగా మారినా భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం ఏప్రిల్‌లో తన సహజమైన వృద్ధి బాటలోనే నడిచినట్లు పేర్కొంది. 2025 ఏప్రిల్‌తో పోలిస్తే 2026ఏప్రిల్‌లో ఇ-వే బిల్లుల జనరేషన్, పీఎంఐ తయారీ సూచీలో కొంత తరుగుదల కనిపించినా పీఎంఐ సేవలు, విద్యుత్తు వినియోగం, కీలక మౌలిక రంగాల్లో వృద్ధి సానుకూలంగా నమోదైనట్లు తెలిపింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వాహన అమ్మకాలు పెరిగినట్లు వెల్లడించింది. ముఖ్యంగా ద్విచక్ర, త్రిచక్ర, ప్యాసింజర్ వాణిజ్య వాహనాలు, ట్రాక్టర్ల అమ్మకాలు బాగున్నట్లు తెలిపింది. దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య మాత్రం 1.3% తగ్గినట్లు పేర్కొంది. ఈ సారి వర్షాలు సాధారణం కంటే తక్కువగానే ఉండనున్న నేపథ్యంలో ఆర్థిక కార్యకలాపాలు కొంత మందగమనంలో సాగే వీలున్న నేపథ్యంలో రాబోయే నెలల్లో మొత్తం వినియోగ గిరాకీ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే అవకాశం ఉందని ఈ నివేదిక వెల్లడించింది.

బొగ్గు కొరతపై ఆందోళన వద్దు..



వేసవికాలంలో పెరిగిన గిరాకీని తీర్చడానికి 168 మిలియన్ టన్నుల నిల్వలను సిద్ధం చేసుకున్నామని ప్రభుత్వ రంగ సంస్థ కోల్ ఇండియా తెలిపింది. అందువల్ల బొగ్గు కొరతపై ఆందోళన అవసరం లేదని స్పష్టం చేసింది. థర్మల్ విద్యుత్ ప్లాంట్ల వద్ద రోజువారీ బొగ్గు వినియోగం విపరీతంగా పెరిగినప్పటికి, దేశీయ బొగ్గు ఆధారిత ప్లాంట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని తీర్చడానికి తమ వద్ద తగినంత పరిమాణంలో బొగ్గు ఉందని కంపెనీ ప్రకటించింది. మే 23 నాటికి దేశీయ బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్ల వద్ద తమ బొగ్గు నిల్వలు 47.6 మిలియన్ టన్నులుగా ఉన్నాయని పేర్కొంది. మే 24 నాటికి గనుల వద్ద నిల్వలు 113.5 మిలియన్ టన్నులుగా ఉన్నాయని, గతేడాదితో పోలిస్తే ఇది సుమారు 10 శాతం ఎక్కువ తెలిపింది. ఈ స్థాయి నిల్వలు 19 రోజుల వినియోగానికి సరిపోతాయని కూడా పేర్కొంది. దీనికి తోడు గూడ్స్ షెడ్‌లు, ప్రైవేట్ వాషరీలు, ఓడరేవుల వంటి రవాణా కేంద్రాల వద్ద సుమారు మూడు మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని తెలిపింది. రేక్స్ ఆన్ రన్‌లో భాగంగా ఏ సమయంలోనైనా రవాణాలో ఉన్న బొగ్గు సుమారు 4 మిలియన్ టన్నులు ఉంది. దీంతో వ్యవస్థలో మొత్తం 168 మిలియన్ టన్నుల బొగ్గు అందుబాటులో ఉందని కోల్ ఇండియా తెలిపింది. వేసవికాలంలో బొగ్గు ఆధారిత ప్లాంట్లలో బొగ్గు నిల్వలు తగ్గడం అనేది సరఫరా సంక్షోభం కాదని, ఇది ఒక సహజమైన పరిణామమని వెల్లడించింది.

కృత్రిమ మేధతో కలిసి పనిచేయడం నేర్చుకోవాలి



'సాఫ్ట్‌వేర్ అంటే కోడింగ్ బాగా వచ్చి ఉండాలి' అన్నది నిన్నటి మాట. ప్రోగ్రామర్లు కుస్తీలు పడి కోడ్ లైన్ రాసే యుగం ఇక అంతరించినట్లేనని గూగుల్ మాజీ సీఈఓ ఎరిక్ షమిట్ అభిప్రాయపడ్డారు. సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేసే విషయంలో కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత వేగంగా మార్పులు తీసుకొస్తోందని వివరించారు. స్పెషల్ కాంపిటీటివ్ స్టడీస్ ప్రాజెక్ట్ పంచుకున్న ఒక షార్ట్ వీడియోలో ఎరిక్ పలు అంశాలపై ఏమన్నారంటే..

ఐటీ ఇంజినీర్లు ఇంకా పాత పద్ధతుల్లో కోడింగ్ చేయడాన్ని ఆపేయాలి. ఎందుకంటే ఏఐ సిస్టమ్స్ సొంతంగా కోడ్‌ను సృష్టించే సామర్థ్యాన్ని పెంచుకుంటున్నాయి. ప్రోగ్రామర్లు ఇక ఏఐ టూల్స్‌కు మార్గనిర్దేశం ఇస్తూ, పర్యవేక్షించే దిశగా అడుగులు వేయాలి. ప్రతి ఇన్‌స్ట్రక్షన్‌ను సొంతంగా, మాన్యువల్‌గా రాయడం ఆపేయాలి. గతేడాది చివరి నుంచి చాలా మంది అగ్రగామి ఇంజినీర్లు తమ కోడింగ్‌లో చాలా భాగాన్ని సొంతంగా రాయడం ఆపేశారు. ఏం కావాలో ఏఐ టూల్స్‌కు వివరిస్తే, సాఫ్ట్‌వేర్‌లో చాలా భాగాన్ని మనుషుల కంటే వేగంగా సిద్ధం చేస్తున్నాయి. 50 ఏళ్ల పాటు ప్రోగ్రామింగ్‌లోనే గడిపిన నాకు, ఈ వేగవంతమైన మార్పులు కొద్ది పాటి శోకాన్ని కలిగిస్తున్నాయి. మేనేజర్లు ఇక తమ బృందాన్ని 'ఆరు నెలల కిందట చేసినట్లు కోడింగ్ ఇంకా ఎందుకు రాస్తున్నార'ని అడగాల్సిన తరుణం ఆసన్నమైంది. ఇపుడు డెవలపర్లు కేవలం పర్యవేక్షించడం, టెస్టింగ్ చేయడం, ఏఐ అందించిన అవుట్‌పుట్‌ను మరింత రిఫైనింగ్ చేయడం వంటివాటిపై దృష్టి పెట్టాలి. అంతే కానీ మొదటి నుంచీ సాఫ్ట్‌వేర్ మొత్తాన్నీ రాసుకుంటూ పోకూడదు. ఏఐ వ్యవస్థలను అర్థం చేసుకుని, సరైన ప్రశ్నలు అడగడం కూడా నేర్చుకోవాలి. ఇదే భవిష్యత్ ప్రోగ్రామింగ్‌కు కీలక నైపుణ్యంగా మారనుంది. పరిశ్రమలో వేగంగా మార్పులుఏఐ రాకతో సాఫ్ట్‌వేర్ ఉత్పాదకత పెరగనుంది. దీని వల్ల వ్యక్తులు అత్యంత అద్భుతమైన అప్లికేషన్లను సృష్టించే అవకాశం వస్తోంది. అంతక్రితం మొత్తం ఇంజినీర్ల బృందం ఎక్కువ సమయం పాటు కష్టపడితే కానీ అప్లికేషన్ల సృష్టి జరిగేది కాదు. ఏఐ వల్ల ప్రోగ్రామింగ్ ఉద్యోగాలు పూర్తిగా పోవు. ఏఐతో కలిసే సాఫ్ట్‌వేర్ డెవలపర్లు పనిచేయాల్సి ఉంటుంది.

క్రీడలు



ముంబయి పేలవ ప్రదర్శన నేపథ్యంలో.. హార్దిక్ కూడా..

ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ పేలవ ప్రదర్శన నేపథ్యంలో కెప్టెన్ హార్దిక్ పాండ్య ఆ జట్టుతో బంధాన్ని తెంచుకోనున్నాడా? ఔననే అంటున్నాయి ఐపీఎల్ వర్గాలు. హార్దిక్ మానసికంగా ఒత్తిడికి గురవడం, పూర్తిగా అలసిపోవడంతో.. ముంబయి ప్లేఆఫ్స్ అవకాశాలు తేలిపోగానే, జట్టును వీడనున్నట్లు ఫ్రాంచైజీ యాజమాన్యానికి చెప్పినట్లు సమాచారం. హార్దిక్ 2024లో గుజరాత్ నుంచి ముంబయికి వచ్చాడు. రోహిత్ స్థానంలో అతడు కెప్టెన్‌గా ఎంపిక కావడంపై వ్యతిరేకతతో ఉన్న ఎంఐ అభిమానులు అప్పట్లో అతణ్ని హేళన చేశారు. సారథ్య బాధ్యతలు అందుకుని మూడేళ్లు అవుతున్నా జట్టులోని సీనియర్ ఆటగాళ్లతో అతడికి సత్సంబంధాలు లేవని తెలుస్తోంది. దీంతో హార్దిక్ జట్టును వీడాలని నిర్ణయం తీసుకున్నాడట. అయితే వేలంలోకి వెళ్తాడా? ట్రేడింగ్ ద్వారా వేరే జట్టుకు మారుతాడా అన్నది చూడాలి.

ఈ మూడు మార్పులు చేస్తే..: సచిన్

టీ20 క్రికెట్‌లో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలకు సమప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ వ్యాఖ్యానించారు. 200+ స్కోర్లు అలవోకగా వచ్చేస్తున్న వేళ బౌలర్లకు ఏమాత్రం అడ్వాంటేజ్ లేకుండా పోతోంది. ఈ క్రమంలో ఐపీఎల్‌లో ఆటను మరింత రసవత్తరంగా మార్చేందుకు మూడు కీలక మార్పులు చేస్తే బాగుంటుందని సచిన్ సూచించారు. తాజాగా ఓ అవార్డుల కార్యక్రమంలో సచిన్ పాల్గొన్నారు. మరి ఆయన చెప్పిన ఛేంజెస్ ఏంటో మనమూ చూద్దాం.. ''నేను వ్యక్తిగతంగా గమనించిన పలు విషయాలను మీతో పంచుకుంటున్నా. ఐపీఎల్‌లో వినియోగిస్తున్న ఇంపాక్ట్ రూల్‌ను తీసేయాల్సిన అవసరం ఉంది. టీ20 అంటేనే కేవలం 20 ఓవర్ల ఆట. ఇప్పటికే ఉన్న బ్యాటింగ్ లైనప్‌కు అదనంగా మరొకరిని తీసుకుంటున్నారు. ఇప్పటికే బౌలర్లకు పెనుసవాల్‌గా మారింది. ఇప్పుడు మరొక బ్యాటర్ అంటే బౌలర్లకు మరింత కష్టమైపోయింది. నాకు అక్కడ సమతుల్యత లేదనిపించింది'' అని సచిన్ వెల్లడించారు. ''ఇప్పుడు టీ20ల్లో తొలి ఆరు ఓవర్లను పవర్‌ప్లేగా పిలుస్తున్నాం. కేవలం ఇద్దరు ఫీల్డర్లు మాత్రమే రింగ్ బయట ఉండాలి. ఇప్పుడున్న నిబంధనలతోనే తొలి నాలుగు ఓవర్ల గేమ్ నిర్వహించాలి. ఇక మిగిలిన రెండు పవర్‌ప్లే ఓవర్లను బౌలింగ్ టీమ్ సారథి నిర్ణయం మేరకు వదిలేయాలి. అతడు ఎప్పుడు వాడుకోవాలనేది అతడి ఇష్టం. కానీ, ఫీల్డింగ్ నిబంధనల్లో మాత్రం ఎలాంటి మార్పు ఉండక్కర్లేదు. ఇలా చేయడం వల్ల మ్యాచ్ ఇరు జట్లకూ నియంత్రణలోనే ఉన్నట్లు అనిపిస్తుంది'' అని సచిన్ అభిప్రాయపడ్డారు. పైన రెండింటితోపాటు మరో కీలక మార్పు తీసుకొస్తే బాగుంటుందని సచిన్ చెప్పారు. టీ20ల్లో ఒక బౌలర్‌కు ఐదు ఓవర్లు వేసే అవకాశం ఇవ్వాలని సూచించారు. ఇప్పటి వరకు నిబంధనల ప్రకారం.. గరిష్ఠంగా ఒకరు నాలుగు ఓవర్లు మాత్రమే వేయాలి. ''జట్టులోని ఏదొక బౌలర్‌కు మాత్రమే ఐదు ఓవర్లు వేసే అవకాశం ఇవ్వాలి. అత్యుత్తమ బౌలరే ఆ ఓవర్‌ను వేస్తాడు. మరి బెస్ట్ బౌలర్ బౌలింగ్‌ను ఎవరికైనా చూడాలని అనిపిస్తుంది కదా.. టాప్ బ్యాటర్లు 20 ఓవర్లూ ఆడుతున్నప్పుడు బెస్ట్ బౌలర్‌కు ఐదో ఓవర్ ఎందుకు ఇవ్వకూడదు?'' అని సచిన్ వ్యాఖ్యానించారు.



ఆర్సీబీ 'ఫైనల్' గేమ్..



ఈ ఏడాది ఐపీఎల్‌కు సంబంధించిన చివరి మ్యాచ్ జరగనుంది (IPL 2026 final). అహ్మదాబాద్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- గుజరాత్ టైటాన్స్ తలపడనున్నాయి. ఈ క్రమంలో బెంగళూరు పోలీసులు నగరవ్యాప్తంగా కఠిన ఆంక్షలు విధించారు. గతేడాది ఐపీఎల్‌లో ఆర్సీబీ (RCB) ఛాంపియన్‌గా నిలవగా.. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన సంబరాల్లో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. వరుసగా రెండోసారి కప్పు కొట్టేందుకు ఆర్సీబీ ఉత్సాహంతో ఉంది. ఆర్సీబీ మరోసారి టైటిల్ గెలిచినా.. ఒకవేళ ఓడిపోయినా నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. అందులో భాగంగా నగరమంతా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు కూడా విధించారు. అభిమానులకు పలు కఠిన ఆంక్షలు విధించారు. ముందస్తు అనుమతి లేకుండా రహదారులపై ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేయకూడదు. మాల్స్, పబ్స్ వంటి వ్యాపార సంస్థలు సాధారణ ప్రజలకు కన్పించేలా స్క్రీన్‌లు ఏర్పాటు చేయకూడదు. మ్యాచ్ ముగిసిన తర్వాత రోడ్లపై బైక్‌లతో స్టంట్లు చేయడం, అనవసరంగా హారన్లు కొట్టడం, ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించడం, టపాసులు కాల్చడం పూర్తిగా నిషేధం బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, హింసాత్మక ఘటనలకు పాల్పడితే సహించేది లేదు. మ్యాచ్‌కు సంబంధించి రెచ్చగొట్టే సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టడం, పుకార్లు వ్యాప్తి చేయడం వంటివి చేయకూడదు.

ఆసియా క్రీడల ట్రయల్స్‌లో వినేశ్ ఓటమి



స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు తీవ్ర నిరాశ. కోర్టులో పోరాడి ఆసియా క్రీడల సెలక్షన్ ట్రయల్స్‌లో ఆడే అవకాశం దక్కించుకున్న ఆమెకు మ్యాట్‌పై ఓటమి తప్పలేదు. బిడ్డకు జన్మనిచ్చిన పది నెలల్లోనే బరిలో దిగిన వినేశ్.. పునరాగమనంలో సత్తా చాటింది. కానీ విజేతగా మాత్రం నిలవలేదు. సెలక్షన్ ట్రయల్స్‌లో మహిళల 53 కేజీల సెమీఫైనల్లో వినేశ్ 4-6తో మీనాక్షి గొయత్ చేతిలో ఓడింది. తొలి బౌట్లో జ్యోతిపై 7-1తో నెగ్గిన వినేశ్.. ఆపై నిషుపై 7-6తో గెలిచి సెమీస్ చేరింది. ఉత్కంఠభరితంగా సాగిన క్వార్టర్స్‌లో తొలుత వినేశ్ 0-5తో వెనకబడింది. రెండో రౌండ్లో అసాధారణంగా పోరాడిన ఆమె.. స్కోరును 6-6తో సమం చేసింది. చివరికి 7-6తో విజయం సాధించింది. ఆ మ్యాచ్‌తో తీవ్రంగా అలిసిపోయిన వినేశ్ సెమీస్‌లో మీనాక్షి చేతిలో ఓడింది. సరైన ఫిట్‌నెస్, మ్యాచ్ ప్రాక్టీస్ లేకపోవడం ఆమె అవకాశాలను దెబ్బతీసింది. ''విఫలమయ్యానని బాధపడట్లేదు. వ్యవస్థ మొత్తంపైనే పోరాడా. డ్రా కఠినంగా ఉంది. బలమైన ప్లేయర్లు ఎదురయ్యారు. బరిలో దిగి రెండేళ్లు అయింది. తల్లి అయిన తర్వాత ఆడిన తొలి టోర్నీలో ఈ స్థాయిలో ఆడినందుకు గర్వంగా ఉంది. ఇప్పుడు ఓడానని బాధ లేదు. కఠోరంగా శ్రమిస్తే బలంగా తిరిగొస్తానని తెలుసు'' అని వినేశ్ తెలిపింది. 2024 పారిస్ ఒలింపిక్స్ తర్వాత వినేశ్ భారత్‌కు ఆడలేదు. ట్రయల్స్‌కు ముందు కూడా వినేశ్ అధికారులతో పోరాడాల్సి వచ్చింది. గత నాలుగు అంతర్జాతీయ టోర్నీల్లో 50 కేజీల విభాగంలో ఆడడంతో.. ఇదే డివిజన్‌లో ఆమె బరిలోకి దిగాలని రెజ్లింగ్ సమాఖ్య వినేశ్‌కు సమాచారం ఇచ్చింది. తాను 53 కేజీల విభాగంలోనే ఆడేలా అనుమతించాలని ఆమె పట్టుబట్టింది. తూకం తర్వాత వినేశ్ 53.9 కేజీలు ఉండడంతో ఇదే విభాగంలో ఆమెను ఆడనిచ్చారు.

ఆసియా క్రీడల ప్రాబబుల్స్‌లో వైభవ్

జరిగే సమయంలోనే వెస్టిండీస్‌తో సొంతగడ్డపై పరిమిత ఓవర్ల సిరీస్ (3 వన్డేలు, 5 టీ20లు) ఉండడంతో బీసీసీఐ రెండు వేర్వేరు టీ20 జట్లను ఎంపిక చేయబోతోంది. అందుకే 30 మంది ప్రాబబుల్స్ జాబితాను ప్రకటించింది. గత ఆసియా క్రీడల్లో భారత్‌కు స్వర్ణం అందించిన సారథి రుతురాజ్ గైక్వాడ్ కూడా ఈ జట్టులో ఉన్నాడు. పేసర్ హర్షిత్ రాణా ఫిట్‌గా లేకపోయినా.. ఆసియా క్రీడల ఆరంభం నాటికి ఫిట్‌నెస్ సాధిస్తాడన్న ఉద్దేశంతో ఎంపిక చేశారు. టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు ఈ జాబితాలో చోటు దక్కలేదు. వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌కు సారథ్యం వహించనున్న నేపథ్యంలో శుభ్‌మన్ గిల్‌ను కూడా ప్రాబబుల్స్‌కు ఎంపిక చేయలేదు. ఈ క్రీడల్లో ఆడే టీమ్‌ఇండియాకు శ్రేయస్, సంజు, తిలక్‌లలో ఒకరు కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశముంది. సెప్టెంబరు 24-అక్టోబరు 3 మధ్య ఆసియా క్రీడల్లో క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. సెప్టెంబరు 27 నుంచి భారత్-వెస్టిండీస్‌తో సిరీస్ మొదలవుతుంది.



వుదయం సినిమా

మంచి మనసు చాటుకున్న ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్



వుదయం సినిమా ప్రముఖ నిర్మాత, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ మంచి మనసు చాటుకున్నారు. హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ లోగల ఆల్ ఇండియా కాపు, తెలగ, బలిజ సంఘం (AITKB Sangham) కు భారీ విరాళం అందించారు. తన తండ్రి కీ.శే. పద్మశ్రీ డా. అల్లు రామలింగయ్య పేరిట లోయర్ ట్యాంక్‌బండ్‌లోని సంఘ భవనంలో ఒక గది నిర్మాణానికి 30 లక్షల రూపాయల విరాళం అందజేశారు.ఈ విరాళంతో కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల అభ్యున్నతికి, సామాజిక సేవకు అల్లు అరవింద్ ముందుకొచ్చారు. ఈ సంఘ భవనం ద్వారా విద్యార్థులకు, నిరుపేదలకు, సమాజానికి జరిగే సేవల్లో అల్లు అరవింద్ సహకారం ఎప్పటికీ నిలిచిపోనుంది.

'పెద్ది' కోసం రెండేళ్ళు చాలా ఇష్టంతో కష్టపడ్డాం..రామ్ చరణ్



వుదయం: మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా 'పెద్ది' దేశవ్యాప్తంగా హ్యుజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన గ్లింప్స్, రెండు చార్ట్ బస్టర్ పాటలు, పవర్ ఫుల్ థియేట్రికల్ ట్రైలర్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పెద్ది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానుంది. జూన్ 3న ప్రత్యేక ప్రీమియర్‌లు ప్రదర్శించనున్నారు. ఈ నేపథ్యంలో చిత్ర బృందం చెన్నైలో గ్రాండ్ ప్రెస్ మీట్ నిర్వహించింది.చెన్నై ప్రెస్ మీట్ లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ.. చెన్నై మీడియాకు నమస్కారం. 'మగధీర', 'ఆర్ఆర్ఆర్' చిత్రాల ప్రమోషన్స్ కోసం చెన్నైకి వచ్చాను. ఇక్కడికి ఎప్పుడు వచ్చినా నాకు సొంత ఇంటికి వచ్చిన ఫీలింగ్ కలుగుతుంది. 'పెద్ది' కోసం మేమంతా రెండున్నరేళ్లు కష్టపడ్డాం. నేను 285 రోజులు షూటింగ్‌లో పాల్గొన్నాను. డైరెక్టర్ బుచ్చిబాబు ఈ సినిమా కోసం దాదాపు ఐదేళ్లు శ్రమించారు. ఈ సినిమాకు బిగ్గెస్ట్ సెంటర్ పిల్లర్ ఏఆర్ రెహమాన్ గారు. ఆయనలాంటి లెజెండ్‌తో పనిచేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. శివన్న గారిని స్క్రీన్‌పై చూస్తే ఓ ఫైర్‌లా అనిపిస్తుంది. 'జైలర్'లో ఆయన సీన్స్ చూస్తున్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. ఒక ఐకానిక్ పెర్ఫార్మెన్స్. ఆయన కళ్లే ఎన్నో ఎమోషన్స్ మాట్లాడతాయి. రత్నవేలు గారితో నేను నాలుగు సినిమాలు చేశాను. ఆయన ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమాకు ఆయన బిగ్గెస్ట్ అసెట్. దివ్యేందు రియల్ లైఫ్‌లో కూడా గ్యాంగ్‌స్టర్‌లా యాక్ట్ చేస్తుంటారు. దివ్యేందు, నేను ఒకే ఎత్తు ఉన్నా, సినిమాలో మా బాడీ లాంగ్వేజ్, ఆటిట్యూడ్ మాత్రం ఆరున్నర అడుగుల పైనే ఉంటాయి. జాన్వీ గారు ఈ సినిమాకు ఎంతో అందాన్ని తీసుకొచ్చారు. మా నిర్మాత సతీష్ కిలారు గారికి ధన్యవాదాలు. ఇది కష్టంతో చేసిన సినిమా కాదు, ఇష్టంతో చేసిన సినిమా. 'మగధీర', 'రంగస్థలం', 'ఆర్ఆర్ఆర్' చిత్రాలు చేస్తున్నప్పుడే అవి పెద్ద విజయాలు సాధిస్తాయని అనిపించింది.

'శ్రీనివాస మంగపురం' నుంచి యాక్షన్ ప్యాక్డ్ టీజర్ రిలీజ్



వుదయం: ఆర్ఎక్స్ 100, మంగళవారం చిత్రాలతో భారీ బ్లాక్‌బస్టర్స్ ను అందించిన దర్శకుడు అజయ్ భూపతి, జయ కృష్ణ ఘట్టమనేనిని తెలుగు చిత్రసీమకు పరిచయం చేస్తూ 'శ్రీనివాస మంగపురం' తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంతో బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని తెలుగు తెరకు పరి చయం అవుతున్నారు. సీనియర్ నటుడు మోహన్ బాబు పవర్ ఫుల్ విలన్ పాత్రలో నటిస్తున్నారు. పి. కిరణ్ నిర్మించి నిర్మాణంలో అశ్వినీ దత్ సమర్పిస్తున్న ఈ చిత్రం నుంచి సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా యాక్షన్ టీజర్‌ను విడుదల చేశారు. ఇప్పటివరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమా పాత్రలు, ప్రపంచాన్ని పరిచ యం చేయగా, తాజా టీజర్ మాత్రం పూర్తిగా యాక్షన్, ఆటిట్యూడ్ తో ఆకట్టుకుంది. జయకృష్ణ ఘట్టమనేని కాన్ఫిడెంట్ గా విలన్స్ ని సవాల్ చేస్తూ, భారీ యాక్షన్ సన్నివేశాల్లో అలరించారు. టీజర్ చివర్లో సూపర్ స్టార్ కృష్ణకు నివాళిగా రూపొందించిన సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

'పోలీస్ కంప్లైంట్' ట్రైలర్, స్పెషల్ సాంగ్స్ లాంచ్




వుదయం: టాలీవుడ్ సిల్వర్ స్క్రీన్‌పైకి హారర్ థ్రిల్లర్ అంశాలతో కూడిన అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రాబోతోంది. ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలకృష్ణ మహారాణా నిర్మాణంలో, క్రియేటివ్ డైరెక్టర్ సంజీవ్ మేగోటి దర్శకత్వంలో రూపొందిన హారర్–యాక్షన్ థ్రిల్లర్ 'పోలీస్ కంప్లైంట్' మూవీ జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చిత్ర ట్రైలర్‌తో పాటు రెండు ప్రత్యేక గీతాలను విడుదల చేశారు. అలాగే సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.సూపర్ స్టార్ కృష్ణ నటించిన పలు చిత్రాల టైటిళ్లను గుర్తు చేస్తూ రూపొందించిన ఈ సినిమాలోని ప్రత్యేక గీతాన్ని కృష్ణ అభిమానుల చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ పాటలో కృష్ణ వీరాభిమాని, నటుడు కృష్ణసాయి నటించడం విశేషం. కృష్ణసాయి, ప్రీతి సుందర్ ఈ గీతంలో కనిపించగా, రచన–సంగీతాన్ని దర్శకుడు సంజీవ్ మేగోటి అందించారు. అలాగే కృతి వర్మ స్పెషల్ అప్పియరెన్స్‌లో నటించిన "నువ్వట్టా సూత్తా ఉంటే" అనే మరో గీతాన్ని తెలంగాణ డీఐజీ రమణారెడ్డి విడుదల చేశారు.

పూజ కార్యక్రమాలు జరుపుకున్న "సా V3"



వుదయం: సాహ్రూట్, డీమోన్ పవన్, లిఖిత (రాను బొంబాయికి రాను సాంగ్ ఫేమ్) హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సా V3". ఈ చిత్రాన్ని లక్ష్మి కృష్ణ ఫిలింస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.2గా నిర్మాత వి. విజయ నిర్మిస్తున్నారు. నటుడు, దర్శకుడు కృష్ణ మాయ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత అశోక్ కుమార్ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగాఅతిథిగా వచ్చిన నిర్మాత అశోక్ కుమార్ మాట్లాడుతూ – కృష్ణ మాయ సినిమా మీద ప్యాషన్ ఉన్న వ్యక్తి. ఆర్ట్ డైరెక్టర్, నటుడు, రైటర్..ఇలా బహుముఖ ప్రజ్ఞాశాలి. ఇతను నాకు ప్రేమించుకుందాం రా టైమ్ నుంచి తెలుసు. మా ఈశ్వర్ మూవీలో కూడా ఒక క్యారెక్టర్ చేశాడు. ఎప్పు డూ సినిమా గురించే ఆలోచిస్తుంటాడు. సినిమాలు రిస్క్ వద్దని నేను ఎన్నోసార్లు చెప్పాను. అయినా తనకున్న ప్యాషన్ తో మూవీ స్ చేస్తున్నాడు. ఇప్పుడు ఇండస్ట్రీ కొంత స్లంప్ లో ఉంది. మంచి కంటెంట్ ఉంటే ప్రేక్షకులు ఆదరిస్తారు. థియే టర్స్ కు వచ్చేది యూత్ కాబట్టి కృష్ణమాయ మంచి యూత్ ఫుల్ మూవీ చేస్తున్నాడు. ఒక ప్లాన్ ప్రకారం సినిమా చేసుకోవడం నా దగ్గర నుంచే నేర్చుకున్నాని చెబుతుంటాడు. ఈ సినిమాను అలాగే ప్లాన్డ్ గా రూపొందించి కంప్లీట్ చేశాడు. ఈ సినిమా మంచి విజయం సాధించి కృష్ణమాయ మరిన్ని చిత్రాలు చేసే సపోర్ట్ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.దర్శకుడు కృష్ణమాయ మాట్లాడుతూ – మా లక్ష్మి కృష్ణ బ్యానర్ పై గతంలో రైల్వే స్టేషన్ అనే చిత్రాన్ని రూపొందించాం. విడుదల మన చేతుల్లో ఉండదు. ఈ చిత్రానికి సంబంధించిన నిజాల గురించి మాట్లాడేందుకు నాకు ధైర్యంలేదు. ఒకవేళ ధైర్యం చేసి మాట్లాడినా.. దానిని టెలీకాస్ట్ చేసే ధైర్యం మీకు లేదు'' అని అనడం నెట్టింట చర్చనీయాంశమైంది. ఈ సిని మా సంక్రాంతి కానుకగా జనవరిలోనే రావాల్సి ఉంది. కానీ, సెన్సార్ విషయంలో కోర్టుల వరకూ వెళ్లింది. ప్రత్యేకంగా ఏర్పాటైన రివైజింగ్ కమిటీ ఈమూవీని చూసి, రిపోర్టు ఇవ్వాల్సి ఉంది. ఈ ప్రక్రియ ఇప్పటికీ పూర్తి కాలేదని నిర్మాత వెంకట్ కె. నారాయణ ఇటీవల తెలిపారు. విజయ్ సీఎం అయ్యారు కాబట్టి వెంటనే సినిమా రిలీజ్ అవుతుందని అభిమానులు ఆశించారు.

దాసరి నారాయణరావు ఓ ఇన్‌స్టిట్యూషన్..: 'రా కింగ్' మనోజ్ మంచు



వుదయం: దిగ్గజ దర్శకుడు, దర్శక రత్న దాసరి నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఆయన ఘాట్‌ను హీరో రాకింగ్ మనోజ్ మంచు, తన సతీమణి భూమా మౌనికతో కలిసి సందర్శించారు. ఈ క్రమంలో దాసరి ఘాట్ దుస్థితిపై యాంకర్ గౌతమి షేర్ చేసిన వీడియోపై మనోజ్ రియాక్ట్ కావటమే కాకుండా స్వయంగా ఆ ప్రదేశాన్ని సందర్శించి, శుభ్రపరిచే కార్యక్రమాలను ప్రారంభించారు. దాసరి పట్ల తనకున్న గౌరవాన్ని, ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా...'రా కింగ్' మనోజ్ మంచు మాట్లాడుతూ ''ఈరోజు మన గురువు దాసరి నారాయణరావు వర్ధంతి. నిజానికి ఈరోజు ఆయన వర్ధంతి అనే విషయం నాకు గుర్తు లేదు. నాలుగు రోజుల క్రితం చిత్రపురి కాలనీ వైపు వస్తుంటే, గురువుగారి విగ్రహం చూసి ఫ్యామిలీని గుర్తు చేసుకున్నాను. వెంటనే అరుణ్ అన్నకు ఫోన్ చేసి ఆలం అక్క నెంబర్ మారిపోయుంటే తీసుకున్నాను. వారితో మాట్లాడాను. ఎందుకనో దాసరిగారు గుర్తుకు వస్తున్నారని కూడా అన్నాను. ఈలోగా వేరే పనిలో పడి విషయం మరచిపోయాను. అది జరిగి నాలుగు రోజులు కూడా కాకముందే నిన్న సాయంత్రం గురువుఘాట్‌కు సంబంధించిన వీడియో చూడగానే చాలా బాధేసింది. వెంటనే స్పందించాను. నా టీమ్‌కు చెప్పాను. నేను ఆలస్యంగా చెప్పినా కూడా దార్లో వాళ్లు కార్మికసిబ్బందిని మా కార్లలోనే ఎక్కించుకుని వచ్చాం.

'సింగ్ గీతం' నుంచి 'ఏమైంది' సాంగ్



వుదయం: శృతి హాసన్ లాంచ్ చేసిన సింగీతం శ్రీనివాసరావు, నాగ అశ్విన్, వైజయంతి మూవీస్ 'సింగ్ గీతం' నుంచి 'ఏమైంది' సాంగ్ లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాస రావు తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎప్పుడూ కొత్తదనానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రేక్షకులని అలరించారు ఇప్పుడు ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'సింగ్ గీతం' మరోసారి అలాంటి వినూత్నమైన కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. వైజయంతి మూవీస్ బ్యానర్‌పై నాగ అశ్విన్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే టీజర్లతో ఆసక్తిని రేకెత్తించగా, తాజాగా విడుదలైన 'ఏమైంది' పాట ఆ చిత్రంలోని విభిన్న ప్రపంచానికి సరదా పరిచయాన్ని అందించింది. ఈ పాటను స్టార్ హీరోయిన్ శృతి హాసన్ లాంచ్ చేశారు.'ఏమైంది' పాట ఓ మ్యూజికల్ పజిల్‌లా సాగుతుంది. ఒక వింత పరిస్థితిలో చిక్కుకున్న గ్రామాన్ని ఈ పాట పరిచయం చేస్తుంది. ఆ గ్రామంలో సాధారణ సంభాషణలన్నీ పాటలుగా మారిపోతాయి. ఎందుకు ఇలా జరిగిందో ఎవరికీ అర్థం కాకపోయినా, గ్రామస్తులంతా ఆ పరిస్థితికి అలవాటు పడాల్సి వస్తుంది. ప్రశ్నలు, సందేహాలు, ఆశ్చర్యాలన్నీ ట్యూన్స్ గా మారిపోతూ వినోదాన్ని పంచుతాయి.ఈ పాట ప్రత్యేకత ఏమిటంటే, కథను ముందుకు నడిపిస్తూనే వినోదాన్ని అందించడం. గ్రామస్తుల గందరగోళం, ఆసక్తి, ఆ వింత పరిస్థితికి సమాధానం వెతికే ప్రయత్నం ప్రతి లిరిక్‌లో కనిపిస్తుంది.రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ అందించిన ట్యూన్ ఈ పాటకు మరింత ఆకర్షణగా నిలిచాయి. ఉత్సాహభరితమైన ట్యూన్‌తో పాటు కథలోని మిస్టరీని కూడా చక్కగా ఎస్టాబ్లిష్ చేశారు. మరో విశేషం ఏమిటంటే, ఈ పాటను చిత్రంలోని నటీనటులే ఆలపించడం.

'రిస్క్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్



వుదయం: సంపంగి,16 వంటి చిత్రాలకు చార్ట్ బస్టర్ మ్యూజిక్ అందించిన ఘంటాడి కృష్ణ స్వీయ సంగీత దర్శక నిర్మాణంలో రూపొందిన చిత్రం 'రిస్క్'. సందీప్ అశ్వ, సన్యా ఠాకూర్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. జూన్ రెండో వారంలో ఈ సినిమా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఎమ్మెల్సీ మధుసూదనాచారి ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో ఎమ్మెల్సీ మధుసూదనాచారి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. రిస్క్.. టైటిల్ చాలా బాగుంది. ట్రైలర్ చూసిన తర్వాత ఈ సినిమాను థియేటర్‌లో చూడాలని నిర్ణయించుకున్నాను. ఇది యువతకు బాగా నచ్చే సినిమా అనిపిస్తోంది. చిత్ర బృందానికి హృదయపూర్వక అభినందనలు. ట్రైలర్‌లోని విజువల్స్ చాలా బాగున్నాయి. ట్రైలర్ చూస్తున్నంతసేపు ఉత్కంఠగా అనిపించింది. ఇంకా చూడాలనిపించింది. ఇంత ఉత్కంఠభరితంగా సినిమాను తెరకెక్కించిన దర్శకుడికి, నటీనటులకు, నిర్మాతలకు అభినందనలు.

ఆ ధైర్యం లేదు: 'జన నాయగన్' దర్శకుడి కీలక వ్యాఖ్యలు



వుదయం: విజయ్ నటించిన 'జన నాయగన్' వాయిదా పడుతూ వస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా పాల్గొన్న ఓ కార్యక్రమంలో ఈ మూవీ విడుదల వివాదంపై ప్రశ్న ఎదురవగా దర్శకుడు హెచ్.వినోద్ కీలక వ్యాఖ్యలు చేశారు. ''సినిమా

లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్‌లోకి మరో హీరో..



వుదయం: 'లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్' లో భాగంగా కొత్త సినిమా 'బెంజ్' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇందులో మరో హీరో రవి మోహన్ (జయం రవి) జాయిన్ అయినట్టు డైరెక్టర్ లోకేశ్ ప్రకటించారు. షూటింగ్‌కు సంబంధించిన ఫొటోలను పంచుకున్నారు. రాఘవ లారెన్స్ హీరోగా దర్శకుడు బక్కియరాజ్ కన్నన్ తెరకెక్కిస్తున్న చిత్రమే 'బెంజ్' (Benz). ఇందులో ఇప్పటికే మలయాళ నటుడు నివిన్ పౌలీ విలన్‌గా నటిస్తున్నారు. రవి మోహన్ ఎలాంటి పాత్ర పోషిస్తున్నారో తెలియాలంటే కొన్నిరోజులు వేచి చూడాల్సిందే. ఒక సినిమాలోని పాత్రలను మరో సినిమాలోని పాత్రలకు లింక్ చేసి సినిమాటిక్ యూనివర్స్‌తో కొత్త ట్రెండ్ సెట్ చేశారు లోకేశ్ కనగరాజ్.

Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-3-95,Padmashali Street, Karimnagar-505001 Telangana. Editor : Sirikonda Augustin, RNI No. TELTEL/2013/65079, E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.